అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్లపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయినపల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటింక్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



హైదరాబాద్ సంపుటి:05 సంచిక :95 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ గురువారం- 27 - నవంబర్- 2025


## భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలం రాజ్యాంగం

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా 'సంవిధాన్ సదన్' సెంట్రల్ హాల్‌లో ద్రౌపది ముర్ము ప్రసంగం



ఢిల్లి : భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలం రాజ్యాంగమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. బుధవారం దిల్లీ సంవిధాన్ సదన్‌లోని సెంట్రల్ హాల్ వేదికగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేతృత్వంలో 75వ భారత రాజ్యాంగ దినోత్సవ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి సీపీ రాధాక్రిష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ విపక్ష నేత మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి కీలక ప్రసంగం చేశారు. కార్యక్రమానికి హాజరైన వారితో భారత రాజ్యాంగ ప్రవేశికను చదివించారు. తెలుగు, ఒడియా, అస్సామీస్, కశ్మీరీ, బోడో, పంజాబీ, నేపాలీ, మరాఠీ, మళయాలం భాషల్లో ప్రచురించిన భారత రాజ్యాంగ గ్రంధం డిజిటల్ వర్షన్‌లను ఈ సందర్భంగా రాష్ట్రపతి విడుదల చేశారు. భారత్ కే సంవిధాన్ మే కళా ఔర్ కాలిగ్రఫీ శీర్షికతో ఒక స్మారక బుక్‌లెట్‌ను రిలీజ్ చేశారు.

### రాజ్యాంగంలో సామాజిక న్యాయానికి పెద్దపీట

ప్రజల స్వాభిమానాన్ని కాపాడే మిగతా..2లో

## 41 మంది మావోయిస్టులు సరెండర్ అందులో హిడ్మా అనుచరులు!




పోలీసుల ఎదుట లొంగిపోయిన మొత్తం 41 మంది మావోయిస్టులు

ఢిల్లి : ఛత్తీస్‌గఢ్‌లో పెద్దఎత్తున మావోయిస్టుల లొంగుబాట్లు కొనసాగుతున్నాయి. తాజాగా 12 మంది మహిళలు సహా మొత్తం 41 మంది మావోయిస్టులు బీజాపూర్ జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిలో 32 మంది నక్సల్స్‌పై కోటి 19లక్షల రూపాయల రివార్డు ఉంది. వీరిలో కొందరికి ఇటీవల మరణించిన మోస్ట్ వాటెండ్? మావోయిస్టు మాద్వి హిడ్మాతో సంబంధం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం అందిస్తున్న పునరావాస విధానం నచ్చటం వల్లే లొంగిపోయినట్లు మావోయిస్టులు చెప్పారని బీజాపూర్ జిల్లా ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ వెల్లడించారు. మిగతా..2లో

## కర్ణాటక సంక్షోభాన్ని నేను, సోనియా, రాహుల్ గాంధీ పరిష్కరిస్తాం

నేను, సోనియా, రాహుల్ గాంధీ నిర్ణయిస్తాం:

కర్ణాటకలో 'సీఎం' ఎవరనేది




ఢిల్లి : కర్ణాటకలో 'ముఖ్యమంత్రి మార్పు' అంశంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బుధవారం క్లారిటీ ఇచ్చారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డీకే శివకుమార్? మధ్య ఉన్న టగ్?-ఆఫ్?-వార్? త్వరలోనే పరిష్కారమవుతుందని చెప్పారు. 'సోనియా, రాహుల్ గాంధీ, తాను కలిసి ఈ సమస్యను పరిష్కరిస్తాం' అని ఖర్గే స్పష్టం చేశారు. కాగా, రానున్న 48 గంటల్లో రాహుల్-ఖర్గేల సమావేశం జరగనుందని, ఆ తర్వాత, బహుశా శుక్రవారం సిద్ధరామయ్య, డీకేఎస్?లను దిల్లీకి పిలిపించనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

### రంగంలోకి రాహుల్ గాంధీ

కర్ణాటక ముఖ్యమంత్రి సీటు కోసం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ల మధ్య కొన్నాళ్లుగా టగ్?-ఆఫ్?-వార్? కొనసాగుతోంది. ప్రస్తుతం విదేశాల్లో ఉన్న రాహుల్ గాంధీ, ఈ సమస్యను పరిష్కరించేందుకు స్వయంగా రంగంలోకి దిగారు. 'వేచి ఉండండి. నేను మీకు కాల్ చేస్తా' డీకే శివకుమార్?కు ఓ మెసేజ్ పెట్టారు. దీనితో కర్ణాటక రాజకీయాలు మరింత రసవత్తరంగా మారాయి. ఈ నేపథ్యంలోనే డీకే శివకుమార్? మరోసారి దిల్లీకి వెళ్లేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీని కలిసేందుకు

## ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ ప్రమాణ స్వీకారం... మాగంటిపై కేసు వెనక్కి తీసుకున్నానని వెల్లడి



- జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా ప్రమాణం చేసిన నవీన్ యాదవ్
- నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ
- సోషల్ మీడియాలో వ్యక్తిగతంగా టార్గెట్ చేశారని ఆవేదన
- ఉప ఎన్నికలో మద్దతిచ్చిన ఎంఐఎంకు కృతజ్ఞతలు తెలిపిన నవీన్

హైదరాబాద్: జూబ్లీహిల్స్ నియోజకవర్గం నూతన ఎమ్మెల్యేగా కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్ ఈరోజు ప్రమాణ స్వీకారం చేశారు. అసెంబ్లీలోని స్పీకర్ కార్యాలయంలో మిగతా..2లో

## ఎరోస్పేస్, ఏవియేషన్ హబ్‌గా హైదరాబాద్ ఎదుగుతోంది

- యువతను తీర్చిదిద్దడానికి నైపుణ్యశిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేశాం
- సాఫ్రాన్ సంస్థకు అవసరమైన సహకారాన్ని అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- హైదరాబాద్‌లో సాఫ్రాన్ ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఫెసిలిటీ ప్రారంభోత్సవంలో సీఎం




హైదరాబాద్: : హైదరాబాద్‌లో విమానయాన రంగానికి సంబంధించి మరో కీలక ముందడుగు పడింది. శంషాబాద్‌లోని జీఎంఆర్ ఏరో పార్క్‌లో ఫ్రెంచ్ దిగ్గజ సంస్థకు చెందిన సాఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఇండియా ఫెసిలిటీని ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. భారత ఏవియేషన్ రంగంలో ఇదో కీలక మలుపన్న మోదీ, సాఫ్రాన్ సంస్థకు కేంద్రం సహాయ సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు. ఫ్రెంచ్ దిగ్గజ సంస్థ సాఫ్రాన్ వాణిజ్య విమానాలకు శక్తినిచ్చే ఇంజిన్ల నిర్వహణ, మరమ్మత్తు, ఓవర్‌హాల్ సౌకర్యాన్ని కల్పించనుంది. ఏవియేషన్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో పేరెన్నిక మిగతా..2లో

## బీఆర్ఎస్ నేతలపై మంత్రి సీతక్క ఫైర్..

### బుద్ధి మార్చుకోవాలని హితవు.!


- కాంగ్రెస్ ప్రభుత్వం అట్టహాసంగా చేపట్టిన చీరల పంపిణీ కార్యక్రమంపై బీఆర్ఎస్ నేతలు అనవసరంగా బురద జల్లుతున్నారంటూ మంత్రి సీతక్క మండిపడ్డారు.
- తాము ఎంతో నాణ్యమైన చీరలు అందజేస్తున్నా..
- అవి బాగాలేవని ప్రజల్లో దుష్ప్రచారం కల్పించడం తగదన్నారు.




హైదరాబాద్, నవంబర్ 26: రాష్ట్రంలో ఇటీవల కాంగ్రెస్ సర్కార్ చేపట్టిన చీరల పంపిణీ కార్యక్రమంపై బీఆర్ఎస్ నాయకులు దుష్ప్రచారం చేయడం తగదంటూ రాష్ట్ర మంత్రి సీతక్క మండిపడ్డారు. ఆడబిడ్డలు, మహిళా సంఘాలు ఎంపిక చేసుకున్న డిజైన్లలోనే చీరలను ఇస్తున్నామని.. దీనిపై బీఆర్ఎస్ నాయకులు కలర్ బాగాలేదని, డిజైన్ బాగాలేదని విమర్శలు గుప్పించడం

## దక్షిణ కోస్తాపై వాయుగుండం ఎఫెక్ట్... ఏపీఎస్డీఎంఏ అలర్ట్

- బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన తీవ్ర అల్పపీడనం
- రేపటికి వాయుగుండంగా బలపడే అవకాశం
- శని, ఆదివారాల్లో కోస్తా, రాయలసీమలో భారీ వర్షాలు
- నెల్లూరు, తిరుపతి జిల్లాలకు ఈదురుగాలుల హెచ్చరిక
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని సూచన



ఢిల్లి : బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో రానున్న రోజుల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. నైరుతి బంగాళాఖాతం, శ్రీలంక, హిందూ మహాసముద్రం పరిసర ప్రాంతాల్లో మిగతా..2లో

## ఢిల్లీ వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

- మంగళవారం గంటసేపు వాకింగ్‌కు వెళ్లినట్లు చెప్పిన సీజేఐ
- శ్వాస సంబంధిత సమస్యలు ఎదురయ్యాయని వెల్లడి
- వర్చువల్ మోడ్ విచారణకు అనుమతించాలని సీనియర్ న్యాయవాది విజ్ఞప్తి
- బార్ అసోసియేషన్ అంగీకరిస్తే ఆ దిశగా చర్యలు తీసుకుంటామన్న సీజేఐ



ఢిల్లి: దేశ రాజధాని ఢిల్లీలోని వాయు కాలుష్యంపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. మిగతా..2లో

## సంక్రాంతి తర్వాత కోనసీమలో డ్రెయిన్ల సమస్యకు పరిష్కారం




- ★ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటన
- ★ శంకరగుప్తం డ్రెయిన్ కారణంగా దెబ్బతిన్న కొబ్బరి తోటల రైతులతో ముఖాముఖి

అమరావతి : సమస్య మూలాల నుంచి కేంద్రం సహకారం వరకు కృషి చేస్తానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్? స్పష్టం చేశారు.

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ప్రధాని మోదీని ఆహ్వానిస్తున్నాం

### ఆహ్వానితులకు ఎక్కడా లోటు రానీయకూడదన్న ముఖ్యమంత్రి

- ఆహ్వానం పలకాల్సిన వ్యాపారవేత్తలు, ప్రముఖుల జాబితా సిద్ధం చేసుకోవాలని సూచన
- ఒక్కో ఈవెంట్ బాధ్యతను ఒక్కో అధికారికి అప్పగించాలని ఆదేశం



హైదరాబాద్: డిసెంబర్ 8, 9 తేదీల్లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ప్రారంభోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆహ్వానించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ సదస్సు ఏర్పాట్లపై హైదరాబాద్ నగరంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ సదస్సుకు కేంద్ర మంత్రులతో పాటు ఆహ్వానించాల్సిన దేశ, విదేశాలకు చెందిన వ్యాపారవేత్తలు, ప్రముఖుల జాబితాను సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఆహ్వానితులకు ఎక్కడా లోటు రాకుండా చూడాలని ఆయన అన్నారు. పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు చేసుకునే సమయంలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమ్మిట్‌లో సంక్షేమం, వైద్యం, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు తదితర విభాగాల స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్లీనరీలో విభాగాల వారీగా వివిధ అంశాలపై మాట్లాడేందుకు వక్తలకు సంబంధించిన పక్కా ప్రణాళికను సిద్ధం చేయాలని అన్నారు. ప్రతి ఈవెంట్ బాధ్యతను ఒక్కో సీనియర్ ఐఏఎస్ అధికారికి అప్పగించాలని ముఖ్య మంత్రి సూచించారు. తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా డ్రోన్ షో, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అన్నారు. నెలాఖరులోగా గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించిన డిజైన్లన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు 2,600 మందిని సమ్మిట్‌కు ఆహ్వానించినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. స్టాల్స్ ఏర్పాటుకు సంబంధించిన డిజైన్లను ముఖ్యమంత్రికి తెలియజేశారు.

## ఈ ఒక్కసారే కాదు - ప్రతి ఏటా విద్యార్థుల మాక్ అసెంబ్లీ




- ప్రాథమిక హక్కులే కాదు ప్రాథమిక బాధ్యతలనూ తెలుసుకోవాలి
- మాక్ అసెంబ్లీలో విద్యార్థులు చాలా బాగా మాట్లాడారు

అమరావతి : తల్లికి చెప్పుకోగలిగే నిర్ణయమే ప్రజాప్రతినిధులు తీసుకోవాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్? అన్నారు. మహిళలను కించపరిచే చర్యలు లేకుండా విద్యార్థి దశ నుంచే అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి లోకేశ్? శాసనసభలో చర్చలు వాస్తవాలతో సాగాలి గానీ ఫ్రస్టేషన్‌తో కాదని తేల్చిచెప్పారు.

మొదటి పేజి తరువాయి

## దక్షిణ కోస్తాపై వాయుగుండం ఎఫెక్ట్... ఏపీఎస్డీఎంఏ అలర్ట్

కేంద్రీకృతమైన ఈ అల్పపీడనం, ఉత్తర-వాయువ్య దిశగా కదులుతూ గురువారం నాటికి వాయుగుండంగా బలపడనుందని తెలిపింది. ఆ తర్వాత 48 గంటల్లో ఇది మరింత బలపడి ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి తీరాల వైపు పయనించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో గురువారం నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో గంటకు 35 నుంచి 55 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని పేర్కొన్నారు. అలాగే శని, ఆదివారాల్లో కోస్తా, రాయలసీమ జిల్లాల్లో విస్తారంగా వర్షాలు పడతాయని తెలిపారు. ఈ నేపథ్యంలో మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. మరోవైపు, మలక్కా జలసంధి సమీపంలో ఏర్పడిన 'సెన్యార్' అనే తుపాను ఇప్పటికే ఇండోనేషియా వద్ద తీరం దాటినట్లు అధికారులు తెలిపారు.

## ఢిల్లీ వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

ఢిల్లీ కాలుష్యం వల్ల తాను కూడా ఇబ్బందిపడ్డానని తెలిపారు. ఢిల్లీలో వాయు కాలుష్యం ఇటీవల నిత్యం ప్రమాదకర స్థాయికి చేరుకుంటున్న విషయం తెలిసిందే. మంగళవారం ఉదయం తాను గంటసేపు వాకింగ్‌కు వెళ్లానని, ఆ సమయంలో తనకు శ్వాస సంబంధిత సమస్యలు ఎదురయ్యాయని వెల్లడించారు. సుప్రీంకోర్టు విచారణలను వర్చువల్ మోడ్‌కు మార్చడానికి బార్ అసోసియేషన్ అంగీకరిస్తే కోర్టు ఆ దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇటీవల వాయు నాణ్యత సూచీలు దారుణంగా పడిపోయాయని, కాలుష్య తీవ్రత వల్ల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, ఈ నేపథ్యంలో 60 ఏళ్లకు పైబడిన న్యాయవాదులు వ్యక్తిగతంగా కోర్టుకు రావడానికి బదులుగా వర్చువల్ విధానంలో విచారణకు హాజరు కావడానికి అనుమతించాలని సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేది విజ్ఞప్తి చేశారు. మరో సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ ఈ వ్యాఖ్యలతో ఏకీభవించారు. అరవై ఏళ్ల వయస్సులో తాము వాయు కాలుష్యంతో సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. దీంతో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, తాను కూడా ఇబ్బందిపడుతున్నానని అన్నారు. జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ అతుల్ ఎస్ చందూర్కర్‌లతో కూడిన ధర్మాసనం రెండు వారాల క్రితమే ఢిల్లీ కాలుష్యంపై న్యాయవాదులను హెచ్చరించింది. వాయు కాలుష్యం తీవ్రంగా ఉన్నప్పుడు న్యాయవాదులు స్వయంగా కోర్టుకు హాజరు కానవసరం లేదని, వర్చువల్ హియరింగ్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ విషయంపై ప్రధాన న్యాయమూర్తితో చర్చిస్తామని తెలిపింది.

## కర్ణాటక సంక్షోభాన్ని నేను, సోనియా, రాహుల్ గాంధీ పరిష్కరిస్తాం

ఆయన ప్రయత్నాలు చేస్తున్నారని తెలుస్తోంది. ముఖ్యమంత్రి సీటు విషయంగా, డీకే శివకుమార్ మంగళవారం అర్ధరాత్రి పీడబ్ల్యూడీ మంత్రి సతీష్ జార్కిహోళితో సమావేశం అయినట్లు సమాచారం. రహస్య ప్రాంతంలో వీరి భేటీ జరిగినట్లు మీడియాలో వార్తలు వచ్చాయి. ఇరువురి మధ్య ఉన్న విభేదాలను పరిష్కరించుకునే ప్రయత్నాల్లో భాగంగానే ఇది జరిగినట్లు తెలుస్తోంది. నాయకత్వ మార్పుపై ఊహాగానాలు వెలువడుతున్న వేళ, వీరిద్దరి రహస్య సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది.

200 శాతం శివకుమారే సీఎం!

కర్ణాటక రామనగర్? ఎమ్మెల్యే ఇక్బాల్? హుస్సేన్ మంగళవారం? మాట్లాడుతూ, కాంగ్రెస్? చీఫ్? శివకుమార్? పట్ల సానుభూతితో ఉన్నారని, పైగా 100 మంది ఎమ్మెల్యేలు ఆయనకు మద్దతుగా ఇస్తున్నారని పేర్కొన్నారు. కనుక శివకుమార్? 200 శాతం కర్ణాటక ముఖ్యమంత్రి అవుతారని చెప్పారు.

డిసెంబరు 1లోపే సీఎం మార్పు!

కర్ణాటకలో సీఎం మార్పుపై జరుగుతున్న ప్రచారానికి కాంగ్రెస్ అధిష్ఠానం త్వరలోనే చెక్ పెట్టనున్నట్లు తెలుస్తోంది. డిసెంబరు 1న పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యే నాటికి హైకమాండ్ నాయకత్వ మార్పుపై ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని పార్టీ సీనియర్ నాయకులు చెబుతున్నారు. దీనిపై చర్చించేందుకు రాహుల్ గాంధీ, కాంగ్రెస్? అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేలు త్వరలోనే భేటీ అయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు మార్చి నెల వరకు యథాస్థితిని కొనసాగించాలని, మంత్రివర్గ విస్తరణ కోసం సిద్ధరామయ్య వర్గం పట్టుపడుతోంది. అయితే, డీకే శివకుమార్?కు సీఎం పదవి కట్టబెట్టాల్సిందనని ఆయన మద్దతుదారులు ఒత్తిడి చేస్తున్నారు. మరి దీనిపై కాంగ్రెస్ అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

## 41 మంది మావోయిస్టులు సరెండర్ అందులో హిడ్మా అనుచరులు!

లొంగిపోయిన 41 మంది మావోయిస్టుల్లో 39 మంది దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ, తెలంగాణ స్టేట్ కమిటీ, ధంతారీ-గరియాబంద్-నౌపాడ డివిజన్లకు చెందినవారు అని ఎస్పీ వివరించారు. లొంగిపోయిన మావోయిస్టులకు తక్షణ సాయంగా 50 వేల రూపాయల చొప్పున అందించినట్లు చెప్పిన ఎస్పీ మిగతా మావోయిస్టులు కూడా జనజీవన స్రవంతిలో కలవాలని కోరారు. "మావోయిస్టులు వారి హింసాత్మక సిద్ధాంతాలను వదిలిపెట్టి జనజీవన స్రవంతిలో కలవాలి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పుణ మార్గెమ్? విధానం వల్ల భద్రతో పాటు గౌరవం పెరుగుతుంది. డీఆర్?జీ, నక్సల్ సెల్?, ఎస్?టీఎఫ్? సహా పలు కోబ్రా, సీఆర్?పీఎఫ్? బెటాలియన్ల మావోయిస్టుల లొంగుబాటులో కీలక పాత్ర పోషించాయి. లొంగిపోయిన 41 మంది మావోయిస్టుల్లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ, తెలంగాణ స్టేట్ కమిటీ, ధంతారీ-గరియాబంద్-నౌపాడ డివిజన్లకు చెందిన వారు ఉన్నారు. ఐదుగురు పీఎల్?జీఏ మొదటి బెటాలియన్ కమిటి సభ్యులు, ముగ్గురు ఏరియా కమిటీ సభ్యులు, నలుగురు మిలిటరీ ప్లాటూన్? కమాండర్లు, ఒకరు డిప్యూటీ కమాండర్, ?ఆరుగురు మిలిటరీ ప్లాటూన్ సభ్యులు, జనతా సర్కార్? అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులు ఉన్నారు."

### జితేంద్ర కుమార్ యాదవ్, బీజాపూర్ జిల్లా ఎస్పీ

కాగా, మావోయిస్టులతో చర్చలు ఉండవని కేంద్ర హోంమంత్రి అమిత్?షా ఇప్పటికే స్పష్టం చేశారు. మావోయిస్టులు లొంగిపోవాలని, లేకుంటే 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని ఘాటుగా హెచ్చరించారు. దీనితో పోలీసులు మావోయిస్టుల ఏరివేత కొనసాగించారు. 2025లో ఇప్పటివరకు 233 మంది మావోయిస్టులు హతమైనట్లు చెప్పారు. వీరిలో ఉన్నత స్థాయి కేంద్ర కమిటీ సభ్యులు, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ లీడర్లు ఉన్నారని సుందర్ రాజ్ పేర్కొన్నారు. కాగా 2013 నాటికి మన దేశంలోని వివిధ రాష్ట్రాల్లో మావోయిస్టు ప్రభావిత జిల్లాలు 126 ఉండేవి. కానీ 2025 మార్చి నాటికి ఈ సంఖ్య 18 జిల్లాలకు తగ్గిపోయింది. తాజాగా ఈ మావోయిస్టు ప్రభావిత జిల్లాల సంఖ్య 3కి పడిపోయిందని కేంద్ర హోంమంత్రిత్వశాఖ తెలిపింది.

## బీఆర్ఎస్ నేతలపై మంత్రి సీతక్క ఫైర్.. బుద్ధి మార్చుకోవాలని హితవు.!

### కేటీఆర్, హరీశ్ రావులే టార్గెట్‌గా..

ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే హరీశ్ రావులపై తీవ్రంగా ధ్వజమెత్తారు సీతక్క. సహజంగానే ఆడవాళ్లు ఎదుగుతుంటే.. వాళ్లిద్దరూ ఓర్వలేకపోతున్నారన్నారు. ఆడబిడ్డలు చీరలు తీసుకుని ఎంతగానో సంబరపడుతుంటే అవి వాళ్ల కళ్లకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మహిళలు సంతోషంగా ఉండటంతో వారు కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ గతంలో ఇచ్చినట్టుగా.. తామేమీ సూరత్ నుంచి కిలోల లెక్కన తీసుకురాలేదని, సిరిసిల్ల నేతన్నలు తమ చేతులతో స్వయంగా నేసిన చీరలనే పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. కావాలంటే కేటీఆర్, హరీశ్ రావు, కవితలు.. సిరిసిల్ల వెళ్లి అక్కడి చేనేత కార్మికులను అడిగి వివరాలు తెలుసుకోవచ్చని స్పష్టం చేశారామె. కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎంతో నాణ్యతతో కూడిన చీరలను పంచుతుంటే బీఆర్ఎస్ కార్యకర్తలు కావాలనే అవి బాగాలేవని మాట్లాడటం సిరిసిల్ల నేతన్నలను అవమానించినట్లు అవుతుందన్నారు. చీరల్ని కొందరికే ఇస్తున్నామన్న బీఆర్ఎస్ నేతల ఆరోపణల్ని ఖండించిన మంత్రి.. మహిళా సంఘాల సభ్యులతో పాటు సభ్యత్వంలేని మహిళలనూ సంఘంలోకి ఆహ్వానిస్తూ చీరలు అందజేస్తున్నామని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ఏం చేసినా.. ప్రతిపక్ష నేతలు ఓర్చుకోవడం లేదని ఆమె మండిపడ్డారు. అలాగే ఫ్రీ బస్సు పెడితే బ్రేక్ డాన్స్ చేసుకోవాలని, మహిళలు కొట్టుకుంటున్నారని దుష్ప్రచారం చేశారని ఆమె గుర్తుచేశారు. బీఆర్ఎస్ నేతలు ఇప్పటికైనా బుద్ధి మార్చుకుంటే బావుంటుందని సూచించారామె. మహిళలకు మంచి జరుగుతుంటే స్వాగతించడం, సంతోషించడం నేర్చుకోవాలని హితవు పలికారు.

## ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ ప్రమాణ స్వీకారం... మాగంటిపై కేసు వెనక్కి తీసుకున్నానని వెల్లడి

స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆయనతో ప్రమాణం చేయించారు. అనంతరం నవీన్ యాదవ్ మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగ దినోత్సవం రోజున ఎమ్మెల్యేగా ప్రమాణం చేయడం తన అదృష్టమని నవీన్ యాదవ్ అన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, నియోజకవర్గ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను తప్పకుండా నెరవేరుస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సమయంలో సోషల్ మీడియాలో తనతో పాటు తన కుటుంబ సభ్యులను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుని దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌పై తాను వేసిన కేసును వెనక్కి తీసుకున్నట్లు తెలిపారు. గోపీనాథ్ జీవించి ఉన్నా, లేకపోయినా నియోజకవర్గంలో ఉప ఎన్నిక జరిగి ఉండేదని, కేసు కోర్టులో విచారణ దశలో ఉండగానే ఆయన మరణించారని పేర్కొన్నారు. ఉప ఎన్నికలో తమకు మద్దతుగా నిలిచిన ఎంఐఎం పార్టీకి నవీన్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జూబ్లీహిల్స్ గెలుపు కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో నమ్మకాన్ని మరింత పెంచిందని ఆయన అభిప్రాయపడ్డారు.

## సంక్రాంతి తర్వాత కోనసీమలో డ్రెయిన్ల సమస్యకు పరిష్కారం

మొదటి పేజి తరువాయి

తాను కోనసీమ కొబ్బరి రైతుల గొంతుకనవుతానని అన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్యటించిన పవన్ కల్యాణ్ శంకరగుప్తం డ్రెయిన్ కారణంగా దెబ్బతిన్న కొబ్బరి తోటల రైతులతో ముఖాముఖి నిర్వహించారు. కేశనపల్లిలో కొబ్బరి రైతులతో మాట్లాడుతూ పవన్ కీలక వ్యాఖ్యలు చేశారు. రూ.22 కోట్ల నిధులు ఇచ్చి హడావుడి చేసి వెళ్లిపోయేందుకు తాను రాలేదని, సంక్రాంతి తర్వాత కోనసీమ అంతా డ్రెయిన్ల సమస్య పరిష్కారానికి కార్యాచరణ రూపొందిస్తామని హామీ ఇచ్చారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం చేసిన తప్పులను కరెక్ట్ చేస్తున్నామని రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వాస్తవాలు తెలియజేస్తున్నామని పవన్ కల్యాణ్ అన్నారు. అబద్ధపు మాటలు చెబితే యువత నమ్మరని అన్నారు. ఈ సందర్భంగా అధికారులను పవన్ సున్నితంగా హెచ్చరించారు. శంకరగుప్తం డ్రెయిన్ సమస్యపై అధికారులకు నివేదిక చదివి వినిపించారు. కోనసీమ కొబ్బరి రైతుల సమస్యపై పూర్తి అవగాహన ఉండాలని ఇంకా శంకరగుప్తం డ్రెయిన్‌కు ఉన్న ఆక్రమణలపై అధికారులు ఎందుకు దృష్టి పెట్టలేదని అన్నారు. గతంలో ఇరిగేషన్ నిపుణుడు రోశయ్య కమిటీ ఇచ్చిన నివేదికను పక్కన పెట్టేశారని పవన్ కల్యాణ్ చెప్పారు.

సంక్రాంతి తర్వాత కోనసీమలో డ్రెయిన్ల సమస్యకు పరిష్కారం:



పవన్? కల్యాణ్?

"రూ.22 కోట్ల నిధులు ఇచ్చి హడావిడి చేసి వెళ్లిపోయేందుకు నేను రాలేదు. సంక్రాంతి తర్వాత కోనసీమ అంతా డ్రెయిన్ల సమస్య పరిష్కారానికి కార్యాచరణ రూపొందిస్తాం. వరాలు ఇవ్వడానికి నేను ముఖ్యమంత్రి స్థానంలో లేను. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సీఎం చంద్రబాబుకు కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. గత ప్రభుత్వం చేసిన తప్పులను కరెక్ట్ చేస్తున్నాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వాస్తవాలు తెలియజేస్తున్నా."- పవన్ కల్యాణ్, డిప్యూటీ సీఎం రూ.375 కోట్లతో 25 వేల మినీ గోకులాలు: అనంతరం రాజోలు మండలం శివకోడులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. పల్లె పండుగ 2.0 పైలాన్ ఆవిష్కరించారు అనంతరం సభలో ప్రసంగించారు. ఎన్నికల్లో ఓడిపోయిన వైఎస్సార్సీపీ నాయకుల బూతులు, బుద్ధులు మారలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేరాలు చేసి తప్పించుకునే వారి పట్ల తాను గట్టిగా ఉంటానని హెచ్చరించారు. తన పార్టీ వారైనా నేరస్థులను బయటికి పంపించేందుకు ఎలాంటి దయ చూపనని పవన్ చెప్పారు. పల్లె పండుగ 2.0 ద్వారా రూ.6787 కోట్లతో 13,327 గ్రామపంచాయతీల్లో 52,382 అభివృద్ధి పనులు చేపడుతామని చెప్పారు. 15 ఏళ్లు అండగా నిలవండి: నేటి యువత దేశం కోసం పాటుపడాల్సిన అవసరం ఉందన్న పవన్, కోనసీమ కొబ్బరి చెట్టును పెద్దకొడుగ్గా భావించినట్టే కూటమి ప్రభుత్వానికి 15 ఏళ్లపాటు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో పెడుతున్న విమర్శలు పోస్టులు తాను పరిశీలిస్తున్నానని అన్నారు. వైఎస్సార్సీపీ హయాంలో సమస్యను ప్రస్తావించాలంటేనే భయపడే పరిస్థితి ఉండేదని కానీ కూటమి ప్రభుత్వంలో సమస్యలు స్వేచ్ఛగా చెప్పుకునే అవకాశం వచ్చిందని అన్నారు. కొబ్బరి తోటల రైతుల సమస్యలు విని వారి బాధ అర్థం చేసుకున్నానని తెలిపారు. గత ప్రభుత్వం మనకు అప్పులు మిగిల్చిందని వివరించారు. ఆవును గోమాతగా పూజిస్తాం. ఇన్నేళ్లలో గోకులాలు లేని పరిస్థితి ఉందని కానీ ఇప్పుడు రూ.375 కోట్లతో 25 వేల కొత్త మినీ గోకులాలు ఏర్పాటు చేస్తున్నామని పవన్ కల్యాణ్ తెలిపారు. సభ అనంతరం హెలికాప్టర్?లో పవన్ అమరావతికి బయలుదేరి వెళ్లారు.

## ఆడపిల్లల్లా ఏడవవద్దు, గాజులు తొడుక్కున్నావా అనడం మానుకోవాలి

బుధవారం అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్ పాఠశాల శాసనసభ' (మాక్ అసెంబ్లీ) కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం మొదటి నుంచి కట్టుబడి ఉందని గుర్తుచేశారు. స్వర్గీయ ఎన్టీఆర్ ఆస్తిలో మహిళలకు సమాన హక్కు కల్పించి చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని, మహిళా యూనివర్సిటీని ఏర్పాటు చేశారని అన్నారు. తాను ముఖ్యమంత్రి అయ్యాక డ్వాక్రా సంఘాలను స్థాపించి మహిళల ఆర్థిక స్వావలంబనకు బాటలు వేశానని, విద్య, ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసి వారి ప్రగతికి తోడ్పడ్డానని వివరించారు.

### రాజ్యాంగ స్ఫూర్తితోనే సర్వతోముఖాభివృద్ధి

భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్దదని, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మన పౌరులకు అందించిన గొప్ప ఆయుధమని చంద్రబాబు కొనియాడారు. రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఎన్నో అద్భుతాలు సాధ్యమయ్యాయన్నారు. "ఒకప్పుడు ఛాయ్ అమ్ముకున్న వ్యక్తి (నరేంద్ర మోదీ) ఈ దేశానికి ప్రధాని అయి దేశ దశ, దిశను మారుస్తున్నారంటే అది మన రాజ్యాంగం గొప్పతనమే. సాధారణ కుటుంబంలో పుట్టిన అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా, భారతరత్నగా ఎదిగారు. గిరిజన మహిళ ద్రౌపదీ ముర్ము రాష్ట్రపతి అయ్యారు. అలాగే, ఒక సామాన్య కుటుంబంలో పుట్టిన నేను నాలుగోసారి ముఖ్యమంత్రి అయ్యానంటే అది కూడా రాజ్యాంగం ఇచ్చిన అవకాశమే" అని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగం పౌరులకు ప్రాథమిక హక్కులతో పాటు ప్రాథమిక విధులను కూడా ఇచ్చిందని, కొందరు హక్కుల కోసం పోరాడతారు కానీ బాధ్యతలను విస్మరిస్తారని అన్నారు. శాసనసభ, కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలు రాజ్యాంగానికి లోబడే పనిచేయాలని, చట్టసభలకు వ్యక్తిగత కక్షల కోసం కాకుండా ప్రజాహితం కోసం రావాలని సూచించారు.

### విద్యార్థులే దేశ భవిష్యత్తు

మంచి, చెడులను విశ్లేషించుకునే శక్తి విద్యార్థులకు రావాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. సంక్షోభాలను చూసి భయపడకుండా వాటిని అవకాశాలుగా మార్చుకున్నప్పుడే విజయం సాధ్యమవుతుందని అన్నారు. తాను చిన్నప్పుడు లాంతరు వెలుగులో చదువుకుని, 1999లోనే విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చానని, ఇప్పుడు సొంతంగా ఇంటిపైనే కరెంటు ఉత్పత్తి చేసుకునే స్థాయికి చేరుకున్నామని గుర్తుచేశారు. విద్యార్థుల్లో విలువలు పెంపొందించాలనే లక్ష్యంతోనే చాగంటి కోటేశ్వరరావు వంటి వారిని నియమించామని తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచంలో నాలుగో ఆర్థిక



వ్యవస్థగా ఎదిగిందని, త్వరలోనే అగ్రగామిగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 'వికసిత్ భారత్', 'స్వర్ణాంధ్ర' లక్ష్యాలను కలిసికట్టుగా సాధిద్దామని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులతో కలిసి రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులతో కలిసి 'కాన్సిటిట్యూషన్ ఆఫ్ ఇండియా ఫర్ చిల్డ్రన్' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలం రాజ్యాంగం

మొదటి పేజి తరువాయి

ఎన్నో హక్కులను దేశ ప్రజలకు రాజ్యాంగం ఇచ్చిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. రాజ్యాంగం మనకు గొప్ప కర్తవ్య బోధ చేస్తోందని పేర్కొన్నారు. దేశాన్ని ముందుకు తీసుకెళ్లడంలో రాజ్యాంగమే మార్గదర్శి అని ఆమె స్పష్టం చేశారు. శాసనాల్లో ఎన్ని మార్పులు చేసినా రాజ్యాంగానికి లోబడి ఉన్నామన్నారు. రాజ్యాంగంలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేశారని, అందులో భాగంగానే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను తీసుకొచ్చినట్లు రాష్ట్రపతి చెప్పారు. భారత్ త్వరలోనే మూడో అతిపెద్ద ప్రపంచ ఆర్థిక వ్యవస్థగా ఎదగనుందని, ఆర్థిక ఏకీకరణలో భాగంగా జీఎస్టీ వ్యవస్థను తీసుకొచ్చామన్నారు.

### జాతీయతావాదం దిశగా పౌరులను నడిపే గొప్ప గ్రంథం

వలసవాద మనస్తత్వాన్ని త్యజించి, జాతీయతావాద ఆలోచనా వైఖరి దిశగా పౌరులను నడిపే గొప్ప గ్రంథం రాజ్యాంగం అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. మహిళలు, యువత, ఎస్సీలు, ఎస్టీలు, రైతులు, మధ్యతరగతి, కొత్తగా మధ్యతరగతిలో చేరుతున్న వారు భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేస్తున్నారని రాష్ట్రపతి తెలిపారు. ఇటీవలి కాలంలో 25 కోట్ల మంది భారతీయులను దారిద్ర్య రేఖ నుంచి బయటికి తీసుకురావడం అనేది భారతదేశ గొప్ప విజయమని ఆమె కొనియాడారు.

ఇదే రోజున, ఇదే భవనంలో రాజ్యాంగాన్ని ఆమోదించారు

"1949 సంవత్సరంలో సరిగ్గా ఇదే రోజున (నవంబరు 26), ఇదే భవనం(రాజ్యాంగ సభ సెంట్రల్ హాల్) వేదికగా భారత ప్రజలు రాజ్యాంగాన్ని ఆమోదించారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక, కొంతకాలం పాటు తాత్కాలిక పార్లమెంటుగానూ రాజ్యాంగ సభ సేవలు అందించింది. భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఛైర్మన్‌గా బాబా సాహెబ్ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ వ్యవహరించారు. ఆయనే మన రాజ్యాంగ ప్రధాన రూపకర్త. ఈ గొప్ప చారిత్రక సందర్భం వేళ మీ అందరి నడుమ ఉన్నందుకు నేను సంతోషిస్తున్నాను. దేశ ప్రజల వ్యక్తిగత, ప్రజాస్వామిక హక్కులకు సదా రక్షణ లభించాలని భారత రాజ్యాంగ రూపకర్తలు కోరుకున్నారు" అని రాష్ట్రపతి ముర్ము చెప్పారు.

భారత్ ఎప్పటికీ ఒక్కటే అని రాజ్యాంగం నిరూపించింది : ఉప రాష్ట్రపతి సీపీ రాధాక్రిష్ణన్

"ప్రవేశిక భారత రాజ్యాంగానికి ఆత్మ లాంటిది. భారత్ ఒక్కటే, సదా అది ఒక్కటిగానే ఉంటుందని రాజ్యాంగ ప్రవేశిక నిరూపించింది. వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించే దిశగా భారత పౌరులంతా కలిసి పనిచేయాలి. ప్రజా ప్రతినిధులంతా ప్రజల సముచిత కోరికలు, డిమాండ్లను సాధించేందుకు కృషి చేయాలి. ఆ దిశగానే వారు అసెంబ్లీలు, పార్లమెంటులలో చర్చలు జరపాలి. ప్రజల భాగస్వామ్యం లేనిదే ఏ దేశమూ గొప్పదిగా ఎదగలేదు. మనమంతా మన పాత్రలను, బాధ్యతలను సరిగ్గా నిర్వర్తించాల్సి ఉంటుంది. ఈ ప్రత్యేకమైన రోజున నేను మన రాజ్యాంగానికి ప్రణామాన్ని సమర్పిస్తున్నాను. రాజ్యాంగం బోధించిన విలువలకు కట్టుబడి నడుచుకుంటామని మనమంతా ప్రతిన బూనుదాం. సులభతరమైన జీఎస్టీ వ్యవస్థ వల్ల వన్ నేషన్ వన్ ట్యాక్స్ విధానం అందుబాటులోకి వచ్చింది. దీనివల్ల వ్యాపారాలు చేయడం ఈజీగా మారింది. ప్రజల అభ్యున్నతికి మార్గం సుగమం అయింది. సామాజిక న్యాయం, బలహీనవర్గాల ఆర్థిక సాధికారతకు రాజ్యాంగం ప్రాధాన్యత ఇచ్చిందు" అని సంవిధాన్ సదన్‌లోని సెంట్రల్ హాల్‌లో ఉప రాష్ట్రపతి సీపీ రాధాక్రిష్ణన్ ప్రసంగించారు.

రాజ్యాంగాన్ని అనుసరిస్తే 2047కల్లా వికసిత్ భారత్ : లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా

"రాజ్యాంగాన్ని, దాని సందేశాన్ని దేశ ప్రజలంతా అనుసరిస్తే 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారుతుంది. ఇందుకోసం వికసిత భారత్ అనేది మనందరి ఏకైక లక్ష్యంగా మారాలి. రాజ్యాంగ లక్ష్యాలు, విలువలను మనం పాటిస్తేనే, వాటికి అనుగుణంగా నడుచుకుంటేనే వికసిత భారత్‌ను సాధించగలం. అభివృద్ధి, న్యాయం, ఐక్యత, స్నేహభావం, మానవత్వం అనే అంశాల సమాహారంగా ఉండే వికసిత భారత్‌ను సాకారం చేద్దాం. ఈ పవిత్రమైన సంవిధాన్ సదన్‌లోనే భారత రాజ్యాంగ రచన జరిగింది. ఇందులోనే మన రాజ్యాంగానికి 1949 నవంబరు 26న ఆమోదముద్ర లభించింది. దేశ ప్రజల ఆశయాలు ప్రతిబింబించేలా రాజ్యాంగాన్ని రచించారు" అని సంవిధాన్ సదన్‌లోని సెంట్రల్ హాల్‌లో లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ప్రసంగించారు.

## ఎరోస్పేస్, ఏవియేషన్ హబ్‌గా హైదరాబాద్ ఎదుగుతోంది

మొదటి పేజి తరువాయి

గన్న సఫ్రాన్ సంస్థ డస్సాల్ట్ ఏవియేషన్‌కు చెందిన రఫెల్ ఫైటర్ జెట్‌లో వినియోగించే88 ఇంజిన్ల కోసం మరో ప్రత్యేక మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ ఫెసిలిటీని త్వరలో ఏర్పాటు చేయనుంది. ఇవాళ్టి నుంచి భారతదేశ విమానయాన రంగం కొత్త ఊపును సంతరించుకుంటుందన్న ప్రధాని సాఫ్రాన్ ఏర్పాటు చేసిన ఎమ్ఆర్ఓ కేంద్రం వల్ల భారతదేశాన్ని గ్లోబల్ మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ హబ్‌గా తీర్చిదిద్దడంలో తోడ్పడుతుందని పేర్కొన్నారు.

ఎరోస్పేస్, ఏవియేషన్ హబ్‌గా హైదరాబాద్ ఎదుగుతోంది : సీఎం రేవంత్ రెడ్డి

"భారత్ విమానయాన రంగం వేగంగా విస్తరిస్తున్నందున మెయింటనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ రంగం-ఎమ్ఆర్ఓ అవసరం కూడా పెరుగుతోంది. మన దేశం 85 శాతం ఎమ్ఆర్ఓ పని దేశం వెలుపలే జరుగుతోంది. దీని వల్ల ఖర్చు పెరుగుతోంది. ఎక్కువ సమయం పడుతోంది. విమానం చాలా రోజులు నేలపైనే ఉంటోంది. భారత్ వంటి విశాలమైన ఏవియేషన్ రంగానికి ఈ పరిస్థితి సరికాదు. అందుకే భారత ప్రభుత్వం దేశంలో ప్రపంచంలోనే అతిపెద్ద ఎమ్ఆర్ఓ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. సాఫ్రాన్ సంస్థ అంతర్జాతీయ శిక్షణ, భారతీయ సంస్థలతో కలిసి దేశంలో తయారు చేసే శ్రామిక శక్తి రాబోవు సంవత్సరాల్లో ఎమ్ఆర్ఓ ఎకోసిస్టమ్‌కు కొత్త దిశను నిర్దేశిస్తుంది" -నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి సాఫ్రాన్ సంస్థకు




ధన్యవాదాలు : సాఫ్రాన్ సంస్థ ఏర్పాటు హైదరాబాద్ అభివృద్ధిలో కీలక మైలురాయిగా ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఫ్రెంచ్ సంస్థకు అవసరమైన సహకారాన్ని అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. హైదరాబాద్‌ను ఎంచుకున్న సాఫ్రాన్ సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. సాఫ్రాన్ సంస్థ ఏర్పాటు హైదరాబాద్ అభివృద్ధికి మరింత దోహదం చేస్తుందని, ఎరోస్పేస్, ఏవియేషన్ హబ్‌గా హైదరాబాద్ ఎదుగుతోందన్నారు. ఏవియేషన్‌కు చెందిన ఎన్నో సంస్థలు ఇప్పటికే హైదరాబాద్‌లో నెలకొన్నాయని, ఏవియేషన్, ఎరోస్పేస్‌కు చెందిన ఉన్నత నిపుణులు కూడా హైదరాబాద్ ఉన్నారని పేర్కొన్నారు. హైదరాబాద్, బెంగళూర్ మధ్య వైమానిక, రక్షణ రంగ కారిడార్ ఏర్పాటు చేయాలని ప్రధానిని సీఎం కోరారు. "ఏరోస్పేస్, రక్షణ రంగంలో ఈ కొత్త ఫెసిలిటీ తెలంగాణ అభివృద్ధిలో కీలకమైన మైలురాయి. ఏరోస్పేస్, రక్షణ రంగంలో హైదరాబాద్ భారత్‌కు మేజర్ హబ్‌గా ఉంది. మా వద్ద 25 అతిపెద్ద అంతర్జాతీయ సంస్థలు, 1500 ఎంఎస్ఎంఈలు ఉన్నాయి. మా ప్రగతిశీల పారిశ్రామిక విధానం, ఎంఎస్ఎంఈ విధానం దేశంలోనే అత్యుత్తమంగా నిలిచాయి. అత్యంత సంక్లిష్టమైన, కచ్చితమైన ఇంజనీరింగ్ ప్రాజెక్టులకు తెలంగాణ ప్రథమ ఎంపికగా ఉంది. సాఫ్రాన్ వంటి భాగస్వామ్యులకు తెలంగాణ మద్దతు కొనసాగిస్తుంది. ప్రపంచస్థాయి సౌకర్యాలు కల్పిస్తుంది. డిఫెన్స్, ఏరోస్పేస్ రంగాన్ని ప్రోత్సహిస్తుంది" -రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి ఏవియేషన్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో పేరెన్నిక గన్న సఫ్రాన్ సంస్థ డస్సాల్ట్ ఏవియేషన్‌కు చెందిన రఫెల్ ఫైటర్ జెట్‌లో వినియోగించే 88 ఇంజిన్ల కోసం ప్రత్యేక మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ ఫెసిలిటీని ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం జీఎంఆర్ ఏరోపార్క్‌లోనే ఏర్పాటు చేసే ప్రత్యేక ఫెసిలిటీ కేంద్రానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు, విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు భూమిపూజ చేశారు. సాఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఇండియా ఫెసిలిటీ 2026లో అందుబాటులోకి రానుంది. ఏటా 300 లీప్ ఇంజిన్లకు సేవలందించే ఈ ఫెసిలిటీ 2035 నాటికి పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుంది. ఈ ఫెసిలిటీ ద్వారా వెయ్యి మందికి పైగా అత్యంత నైపుణ్యం కలిగిన భారతీయ సాంకేతిక నిపుణులు, ఇంజినీర్లకు ఉపాధి లభించనుంది. ఈ కొత్త ఫెసిలిటీలో స్వదేశీ సామర్థ్యాలను అభివృద్ధి చేయడం వల్ల విదేశీ మారక ద్రవ్య నిల్వల వినియోగం తగ్గటం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి. ఈ ఫెసిలిటీ ద్వారా భారతదేశం ప్రపంచ విమానయానానికి హబ్‌గా మారనుంది.

## ఈ ఒక్కసారే కాదు - ప్రతి ఏటా విద్యార్థుల మాక్ అసెంబ్లీ

మొదటి పేజి తరువాయి

ఆవేశాలు, ఎమోషన్లు నియంత్రించుకుంటేనే ప్రజాస్వామ్యాన్ని కాపాడగలమన్నారు. మాక్ అసెంబ్లీని ఈ ఒక్కసారికే పరిమితం చేయకుండా ఏటా కొనసాగిస్తామన్నారు. మాక్ అసెంబ్లీకి 7 లక్షల మంది విద్యార్థులు పోటీ పడి ఇక్కడి వరకూ రావటం ఆనందంగా ఉందని మంత్రి లోకేశ్? హర్షం వ్యక్తం చేశారు. వివిధ పోటీల్లో ఉత్తమ ప్రతిక్ష కనబరిచిన 175 నియోజకవర్గాల విద్యార్థులు ఇక్కడ పాల్గొన్నారని వెల్లడించారు. కార్యక్రమం నిర్వహణకు తెరవెనుక ఎంతో కష్టపడ్డామని తెలిపారు. తాను స్కూల్?కి వెళ్లేటప్పుడు మాక్ అసెంబ్లీ ఉండి ఉంటే అప్పుడే అసెంబ్లీ విధానాలు తెలుసుకునే అవకాశం కలిగేదన్నారు. తనకు దక్కని అవకాశం నేటి విద్యార్థులకు దక్కటం శుభపరిణామమని చెప్పారు. విద్యాశాఖ రూపొందించిన 'బాలల రాజ్యాంగం' పుస్తకాన్ని ప్రతీ విద్యార్థి చదవాలని కోరారు.

ఏటా విద్యార్థులతో ఇలాంటి మాక్ అసెంబ్లీలు నిర్వహిస్తాం: మంత్రి నారా లోకేశ్

విద్యార్థుల ప్రతీ విజయంలో తల్లిదండ్రుల కష్టం-కృషి ఎంతో ఉందన్నారు. అందరం కలసికట్టుగా వికసిత్ భారత్ నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ఎంతమంది రాజకీయ నాయుకులవుతారు అని లోకేశ్? అడిగిన ప్రశ్నకు కేవలం ఆరుగురు విద్యార్థులు మాత్రమే చేతులెత్తారు. రాజకీయం ద్వారానే సమాజంలో మార్పు తీసుకురాగలమని లోకేశ్? విద్యార్థులకు సూచించారు. మాక్ అసెంబ్లీలో పాల్గొన్న విద్యార్థులు భవిష్యత్తులో చట్టసభల్లోకి రావాలని ఆకాంక్షించారు.

అమరావతిలో మాక్? అసెంబ్లీ - నాయకుల్లా అదరగొట్టిన విద్యార్థులు

'ప్రాథమిక హక్కులే కాదు, ప్రాథమిక బాధ్యతలనూ తెలుసుకోవాలి. మాక్ అసెంబ్లీలో విద్యార్థులు చాలా బాగా మాట్లాడారు. ఏటా విద్యార్థులతో ఇలాంటి మాక్ అసెంబ్లీలు నిర్వహిస్తాం. చాగంటికి కేబినెట్ ర్యాంకు ఇచ్చి సలహాదారుగా నియమించాం. నైతిక విలువలపై ఇటీవల చాగంటితో సమావేశం నిర్వహించాం. ఒక నిర్ణయం తీసుకునేటప్పుడు బాగా ఆలోచించి తీసుకోవాలి. పెట్రోల్, ఫోన్, రవాణా ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందంటే చాగంటి వద్దన్నారు. మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం నిర్వహించాం. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అనుసంధానం కావాలి. మహిళలను కించపరిచేలా మాట్లాడితే వెంటనే అడ్డుకోవాలి. మహిళలను గౌరవించడం పిల్లలకు చిన్నప్పటి నుంచే నేర్పాలి. పాఠ్యపుస్తకాల్లోనే కాదు అమలు చేయడం ముఖ్యం.' - మంత్రి నారా లోకేశ్? 45 వేల పాఠశాలల్లో ప్రత్యక్ష ప్రసారం: ఈ రోజు నిర్వహించిన మాక్ అసెంబ్లీలో సీఎంగా మన్యం జిల్లాకు చెందిన ఎం. లీలా గౌతమ్, ప్రతిపక్ష నేతగా మన్యం జిల్లాకు చెందిన సౌమ్య, డిప్యూటీ సీఎంగా విశాఖ జిల్లాకు చెందిన కోడి యోగి, విద్యాశాఖ మంత్రిగా తిరుపతి జిల్లాకు చెందిన చిన్మయి, స్పీకర్‌గా కాకినాడ జిల్లాకు చెందిన స్వాతి వ్యవహరించారు. మాక్ అసెంబ్లీలో సామాజిక మాధ్యమాల నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ బిల్లులపై స్వల్పకాలిక చర్చ నిర్వహించారు.

# ప్రియుడి మోసం చేశాడని ప్రియురాలి ధర్నా



**అక్షర విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి మండలం సోమగూడెం భరత్ కాలనీలో బుధవారం ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలు ధర్నా చేపట్టింది. తనను పెళ్లి చేసుకునే వరకు ఇంటి ముందు నుంచి కదలనని ఆందోళన చేపట్టింది. ఆందోళన చేస్తున్న యువతికి మహిళా సంఘాల నాయకురాలు మద్దతుగా నిలిచారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి యువతిని సీఐ కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా బాధిత యువతి అనూష మాట్లాడుతూ.. సోమగూడెంకు చెందిన సింగరేణి కార్మికుడు షేక్ సలీం ఇద్దరం 8 ఏళ్లుగా ప్రేమించుకున్నామని, అన్ని రకాలుగా వాడుకొని, నన్ను అందరి మధ్య తప్పుగా చిత్రీకరించి పెళ్లికి నిరాకరిస్తున్నాడని ఆరోపించారు. ఈ విషయంపై కేసు కూడా పెట్టగా 45 రోజుల జైలు శిక్ష పడినప్పటికీ ఆయనలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. 29న మరో అమ్మాయితో పెళ్లి ఖాయం చేసుకోవడంతో ఆందోళన చేపట్టినట్లు తెలిపారు. తనకు సలీంతో పెళ్లి చేసి న్యాయం చేసే వరకు ఆందోళన విరమించనని స్పష్టం చేశారు. సదురు యువకుడి కుటుంబ సభ్యులు కూడా గొడవ చేశారు. కావాలనే ఇబ్బంది పెడుతున్నారని, మా కుటుంబాన్ని మొత్తం నాసినం చేశారని, మా కుటుంబం చస్తామని వాగ్వివాదం చేశారు. దింతో యువకుడి కుటుంబ సభ్యులను పోలీసులు మందమర్రి సీఐ కార్యాలయానికి తరలించారు. అనంతరం కాసిపేట ఇంచార్జ్ ఎస్ఐ బూర రవీందర్ ఆధ్వర్యంలో పోలీసులు యువతికి నచ్చ చెప్పి యువతిని కూడా మందమర్రి సీఐ కార్యాలయానికి తరలించారు. ఆందోళన చేస్తున్న యువతికి అంబేద్కర్ సంఘం మహిళా నాయకురాలు మద్దెల భవాని, కామెర అనూష, తదితరులు మద్దతుగా నిలిచారు.

# అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన సాకేత్ నగర్

## ఘనంగా నిర్వహించిన 18వ మాలధారణ కార్యక్రమం







**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ పట్టణంలోని సాకేత్ నగర్ కాలనీ అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. బుధవారం అయ్యప్ప మాలధారణలో భాగంగా గౌరీశంకర్ వరుసగా 18వ సంవత్సరాన్ని పూర్తి చేసుకోవడంతో ప్రత్యేక పూజలు, ఆచారాలు, అభిషేకాలతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నప్పటి నుంచి అయ్యప్ప భక్తిరంగంలో నిబద్ధతతో కొనసాగుతున్న గౌరీశంకర్, 18 ఏళ్ల భక్తి ప్రయాణాన్ని గుర్తుగా ఈ ఏడాది కొబ్బరి చెట్టు మంత్రముద్రకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.పరంపరగా జరుగే 18 మెట్ల దీక్ష ప్రక్రియలో భాగంగా, 18 మెట్లపై జ్యోతులు వెలిగించి స్వామివారికి అభిషేకాలు చేశారు. అఘమర్షణం, దహన నైవేద్యం, హారతి వంటి శాస్త్రోక్త పూజలు నిర్వహించగా, ఆ ప్రాంతమంతా 'స్వామి శరణం అయ్యప్ప' నినాదాలతో మారుమోగింది. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ప్రజలు తమ కుటుంబాలతో కలిసి హాజరై స్వామి దర్శనం పొందారు. అయ్యప్ప దీక్షదారులు నల్ల వస్త్రాలతో, మాలధారులు స్వామి నామస్మరణతో ప్రాంతాన్ని భక్తిమయంగా మార్చారు. పెద్దలు, యువకులు, పిల్లలు అందరూ స్వామి భజనలు, అయ్యప్ప స్వామి నామస్మరణలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య కాలే హాజరై గౌరీశంకర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అయ్యప్ప భక్తిలో 18 ఏళ్ల సేవ అనేది గొప్ప విషయం అని ప్రశంసించారు. వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే, టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్, జిల్లా నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, చైర్మన్లు కూడ ఈ వేడుకలో పాల్గొన్నారు. భక్తులందరికీ ప్రసాదం, అన్నదానం ఏర్పాటు చేయగా, వందలాది మంది పాల్గొని స్వామి కృప పొందారు. కాలనీలో సంపూర్ణ భక్తి శ్రద్ధ వాతావరణం నెలకొంది. అయ్యప్ప భక్తులు ప్రతి ఏడాది ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వికారాబాద్ పట్టణంలో భక్తి పరంపరగా కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

# 28న జిల్లాస్థాయి ఆటల పోటీల నిర్వహణ

## జిల్లా సంక్షేమ శాఖ అధికారిని బి కృష్ణవేణి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వికారాబాద్ జిల్లాలో ఈనెల 28న జిల్లా స్థాయి ఆటల పోటీలను నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి బి. కృష్ణవేణి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. క్రీడల్లో భాగంగా అందులకు రన్నింగ్, షాట్ ఫుట్, చెస్, బదిరులకు రన్నింగ్, షాట్పుట్, జావెలిన్ తో, శారీరక దివ్యాంగు లకు పాట్పుట్, క్యారం, జావలిన్ తో, బుద్ధి మాంద్యం వారికి రన్నింగ్, షాట్పుట్ వంటి క్రీడలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వికారాబాద్ లోని బ్లాక్ గ్రౌండ్ స్టేడియంలో క్రీడలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన దివ్యాంగులు వారి సదరం, ఆధార్ కార్డ్ తీసుకుని ఉదయం 9 గంటలకు హాజరు కావాలని సూచించారు. వివరాలకు జిల్లా సంక్షేమ శాఖ 8179432874, 9000778300 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

# పేదోడి సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ లక్ష్యం





**అక్షర విజేత: హన్మకొండ/ పరకాల :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం పేదోడి కల సహకరమే చేసే రీతిలో ఇండ్లు మంజూరు చేసి, ఇవ్వడమే ధ్యేయంగా పనిచేసే నాయకుడు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మున్సిపాలిటీ రెండో వార్డులో మడికొండ మంజుల ప్రభాకర్ గార్ల ఇల్లు నిర్మాణం కోసం ముగ్గ పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపాలిటీ ఆర్ . ఓ రమేష్, ఇన్స్పెక్టర్ రవి, వార్డ్ ఆఫీసర్, కృష్ణంరాజు, పరకాల ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, పరకాల పట్టణ కాంగ్రెస్ నాయకులు బొచ్చు జెమిని, ఒంటెరు సుధాకర్, మడికొండ శ్రావణ్, మరికొండ బొగ్గుల బాబు, మడికొండ జయరాజు,అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

## పి ఆనంద్ మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా బుధవారం స్థానిక వికారాబాద్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద బాబాసాహెబ్ కి పూల మాల వేసి నివాళులర్పించి రాజ్యాంగం గొప్పతనాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఆనంద్ మాదిగ మాట్లాడుతూ, భారత దేశంలో భారత రాజ్యాంగం అమలు కంటే ముందు చట్టపరమైన సంస్కరణలు ఉండేవి కావనీ,1770 ఈస్ట్ ఇండియా కంపెనీ పేరుపై బ్రిటిష్ చార్టెడ్ చట్టాల రూపొందించిన బ్రిటిష్ చట్టాల ద్వారా వారి వైస్రాయి( గవర్నర్ జనరల్) ద్వారా పాలన కొనసాగించేవారు. తర్వాత కొంతకాలానికి బ్రిటీష్ రాణి పేరు పైన భారత దేశంలో పాలన కొనసాగించేవారు. తదనంతరం అనేక ఉద్యమాలతో సాధన తో భారతదేశానికి స్వతంత్రం వస్తున్న సందర్భంగా రాజ్యాంగ ఆవశ్యకత ఏర్పడితే రాజ్యాంగ పరిషత్ ను ఏర్పాటు చేసుకొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన భారత రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల 11 నెల 18 రోజులలో ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా నిర్మించి 1949 నవంబర్ 26న రాజ్యాంగ మహాసభ ఆమోదంతో రాజ్యాంగం అవతరించింది. తదనంతరం 1950 జనవరి 26న అమలులోకి రావడం జరిగింది. భారత రాజ్యాంగం సారాంశం, ముఖ్య లక్షణం ఏమనగా ఈ దేశంలోని సఖండవర్గాలకు ఆర్థిక, సామాజిక, రాజకీయ, రంగాలలో సమాన అవకాశాలు దక్కేల, పౌరులకు ప్రాథమిక హక్కులు ఆదేశిక సూత్రాలను అందేలా చూడడమే రాజ్యాంగం పని అని అన్నారు. ఈ దేశంలోని అన్ని వ్యవస్థలు రాజ్యాంగం కు లోబడే పని చేయాల్సిన అవసరం ఉందని రాజ్యాంగం తెలియజేస్తుందనీ అన్నారు.ఈ మధ్యకాలం 2015లో భారత ప్రభుత్వం నవంబర్ 26 ను రాజ్యాంగ దినోత్సవంగా అమలులోకి తీసుకురావడం జరిగిందనీ,కానీ రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ దినోత్సవాన్ని అధికారికంగా జరపడంలో విఫలమైతూనే వస్తున్నాయి అని అవి రాజ్యాంగ విలువలను కాలరాయడమే అవుతుందని విమర్శించారు. రాజ్యాంగమే లేకుంటే చీకటి బతుకులు గా, సమ సమాజ స్థాపన జరగడం అసాధ్యం అవుతుంది కావున రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి పైన ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ధరూర్ మండల పిఎసిఎస్ చైర్పర్సన్ సత్యనారాయణ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు భూముల కృష్ణయ్య, బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు షఫీ, రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

## స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** జిల్లాలో జరిగే స్థానిక సంస్థల గ్రామ పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు బాధ్యత తో పని చేయాలనీ, వారికీ సంబంధించిన అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. బుధవారము ఐ డి ఓ సి వీడియో కాన్ఫరెన్సు హాలు నందు నోడల్ అధికారులు ,మండల ఎం పి డి ఓ లు , తహసిల్దార్ల తో జూమ్ సమావేశం నిర్వహించి ఎన్నికల విదు లపై దిశా నిర్దేశం చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ఈ నెల 25 న విడుదల అయినందున, అప్పటి నుండి డిసెంబర్ 17 వరకు ఎన్నికల కోడ్ ,నిబంధనలు అమల్లోకి వచ్చినందున ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిందన్నారు. జిల్లా లో మూడు విడతలలో ఎన్నికలు జరుగనున్నాయని, మొదటి విడత లో 8 మండలాలలో 262 గ్రామ పంచాయతీలు,2198 వార్డులు ,2198 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, రేపటి నుండి నామినేషన్లు మొదలు పెట్టాలని , స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధనను తొలగిస్తూ గెజిట్ జారి అయినదని తెలిపారు. అధికారులకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనలు, ఫ్లయింగ్ స్క్వాడ్, సర్విలేయన్స్ టీంల ఏర్పాటు చెయడం జరిగిందని తెలియజేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతి ఒక్కరికి సమానంగా వర్తిస్తుందని సూచించారు.నామినేషన్లు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు తీసుకోవాలని, ఎక్కడ ఎలాంటి సమస్యలు ఏర్పడకుండా స్తానిక పోలీస్ సిబ్బంది తో సమన్వయ పరుచుకొని సజావుగా జరిగేలా చూడాలన్నారు. పౌరులు ఎవరైనా ఎన్నికలపై తమ సందేహాలను నివృత్తి చేసుకోవడానికి 8416235291 హెల్ప్ లైన్ 24/7 అందు బాటులో ఉంటుందని అన్నారు. కల్లెక్టేట్ కార్యాలయం లో 08416235291 కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండలం వారిగా సంబంధిత అధికారులతో ఎన్ని క్లస్టర్ లు ఉన్నాయి, నామినేషన్ల ఏర్పాట్ల పై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎస్ పి .స్నేహ మెహ్రా మాట్లాడుతూ ఎన్నికల నియమావళి పై పూర్తి అవగాహనా కలిగి ఉండాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టిక్ సర్వేలెన్సులు లోకల్ అధికారులతో సమన్వయ పరుచుకొని ఎన్నికలు సజావుగా జరిగేల చూడాలన్నారు. అక్రమంగా డబ్బు, మద్యం సరఫరా, ప్రలోభాలు, బహుమతులు ఇవ్వడం వంటి వాటిని పకడ్బందీగా నియంత్రించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

# పంచాయతీ ఎన్నికల్లో ఎస్సి, ఎస్టీ, బీసీ లకు మద్దతు

## జనరల్ స్థానాల్లో పోటీ బీసీలకు సహకారం

## కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలి.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు విశ్వనాథ్ గౌడ్.




**అక్షర విజేత ఖమ్మం:-** పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే ఎస్సి, ఎస్టీ, బీసీ , మైనార్టీ అభ్యర్థులకు తాము మద్దతు ఇస్తున్నట్లు తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు విశ్వనాథ గౌడ్ తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయకుండా బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గతంలో 22 శాతం రిజర్వేషన్ ఉండేదని.ఇప్పుడు 17 శాతానికి పరిమితం చేశారన్నారు. దీనిని42శాతానికి పెంచాలన్నారు. ప్రభుత్వం 42 జీవో ద్వారా బీసీ లకు 22 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఉత్తర్వులు జారీ చేసిందని, వాస్తవానికి 11.7 శాతం అమలైందని అన్నారు. ఖమ్మం జిల్లాలో రఘునాధపాలెం, తిరుమలాయపాలెం మండలాల్లో ఒక్క పంచాయతీ నీ బీసీ లకు కేటాయించకుండా అన్యాయం చేశారన్నారు. ఈడబ్ల్యు ఎస్ రిజర్వేషన్ ఎవ్వరూ అడగలేదని, దీనిపై ఎవ్వరూ కోర్టుకు వెళ్లలేదని అయినా అమలు చేస్తున్నారని అన్నారు. తమ పోరాటం రాజకీయ పార్టీలపై కాదని, కమ్మ, రెడ్లు, వెలమ సామాజిక వర్గాలపై ఉంటుందని అన్నారు. యువతకు, ఆశావహులకు స్వాగతం పలుకుతున్నామని, తమ పార్టీలో చేరాలని కోరుతున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్ ప్రజాపతి, ఉమ్మడి జిలా సోషల్ మీడియా కన్వీనర్ సాయి చరణ్ పటేల్, టౌన్ నాయకులు కుసుమ శ్రీనివాస్ నేత తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కులకు భరోసా ఇచ్చిన భారత రాజ్యాంగం









## తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రిన్సిపల్ డాక్టర్ టి రాములు.

## గురుకులంలో ఘనంగా 76వ రాజ్యాంగ దినోత్సవం.

**అక్షర విజేత ఖమ్మం :** ఆర్టికల్ 32 ద్వారా ప్రతి భారతీయుని పౌర హక్కులకు భరోసా భారత రాజ్యాంగం ఇచ్చిందని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల ముదిగొండ ప్రిన్సిపల్ డాక్టర్ టి రాములు అన్నారు. కొన్ని వందల సంవత్సరాల చరిత్ర కలిగిన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు,సంక్షేమ రాజ్య తత్వం, సమానత్వాన్ని మరింత పటిష్టం చేసేలా భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో నిష్ఠతో రూపొందించారన్నారు. గురువారం మధిర కిష్టాపురం లో గల కళాశాల ఆవరణలో సోషల్ డిపార్ట్మెంట్ ఘనంగా నిర్వహించిన 76వ రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ముందుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి ఉపాధ్యాయులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానవీయతను పరిపూర్ణంగా నలుదిక్కుల ప్రసరించేలా ఉన్నతమైన ఆశయంతో భారత రాజ్యాంగం రూపొందించిన అంబేద్కర్ దూరదృష్టిని తెలుసుకోవాలన్నారు. 75 సంవత్సరాలుగా చెక్కుచెదరని సౌభాతృత్వం,సమానత్వం,సంక్షేమ రాజ్యతత్వం అంతర్లీనంగా ప్రబోదించే రాజ్యాంగాన్ని ఈ దేశ పౌరులకు అందించిన అత్యంత పవిత్రమైన, ఉత్కృష్టమైన దిక్సూచి అన్నారు.అందుకే ప్రతి విద్యార్థి పాఠ్యపుస్తకాలతో పాటు భారత రాజ్యాంగాన్ని అధ్యయనం చేయాలన్నారు. గ్రంథాలయంలో రాజ్యాంగ ప్రతులను లోతుగా అర్థం చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.అంతేకాదు భారత రాజ్యాంగం న్యాయ సూత్రాలను, కార్యనిర్వాహక పటిష్టతను మరింత ముందుకు తీసుకుపోయే గొప్ప ఆలోచనలను ప్రేరేపిస్తుందన్నారు. అనంతరం వైస్ ప్రిన్సిపల్ ఐనాల సైదులు '75 ఏళ్ల భారత రాజ్యాంగం-భారతీయ స్ఫూర్తి' అనే అంశంపై మాట్లాడారు. అత్యుత్తమ క్రమశిక్షణ న్యాయం ధర్మం ప్రబోధిస్తూ భారత పౌరులను స్వేచ్ఛ సమానత్వం వైపుకు నడిపించే శోధక శక్తి భారత రాజ్యాంగం అని తెలిపారు. ప్రతి ఒక్కరు అత్యంత పవిత్రమైన మనసుతో పఠించి దాని సారాన్ని అర్థం చేసుకొని దానికి అనుగుణంగా నడుచుకోవడమే నిజమైన భారతీయత అని ఈ సందర్భంగా ఉద్బోధించారు. రాజ్యాంగానికి ఆత్మలాంటి 'ప్రవేశిక' (ప్రియాంబుల్) ను విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేయించారు .ఈ కార్యక్రమంలో సోషల్ డిపార్ట్మెంట్ బుచ్చయ్య, అనిల్, సీనియర్ అధ్యాపక ఉపాధ్యాయులు సత్యం,సుధాకర్, రామయ్య, లింగాల నరేష్,బొక్క నాగేశ్వరరావు, పి వి. అంజయ్య, సాంసన్, కృష్ణమూర్తి, లాల్ సైదులు, శరత్ , తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాలను నిస్సారం చేయొద్దు

## పత్తి, వరి కొయ్యలను కాల్చకుండా పంట పొలాల్లోని భూసారాన్ని, వాతావరణాన్ని పరిరక్షించుకుందాం.

## జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య.







**అక్షర విజేత ఖమ్మం:-** పంటపొలాల్లో పత్తి, వరి కొయ్యలను తగులబెట్టి సారవంతమైన భూమిని నిస్సారం చేయొవద్దని జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య రైతులకు సూచించారు. ఖమ్మం జిల్లా, రఘునాథపాలెం మండలం, చింతగుర్తి, పరికలబోడుతండాలో బుధవారం జిల్లా వ్యవసాయాధికారి సందర్శించారు. ఈ సందర్భంగా అయన రైతులతో మాట్లాడారు. సాగుచేసిన పొలంలో వ్యర్థాలను తగులబెడుతున్న రైతులకు అవగాహన కల్పించారు. ఇలా చేయడం వలన భూమిలో పంటలకు మేలు చేసే బాక్టీరియా నశించిపోతుందని, తద్వారా పంట దిగుబడి తగ్గుతుందని వివరించారు. అనంతరం పత్తి, మిర్చి పంటలను పరిశీలించారు. వర్షాలకు పత్తి దెబ్బతిని పోయిందంటూ రైతులు ఆయనకు ఎకరువు పెట్టారు. మిర్చిపై తక్కువ ఫెస్టిసైడ్స్ వాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమమంలో ఆయన వెంట ఏఈఓ బాలబత్తుల శిరిణ్మయి తదితరులు పాల్గొన్నారు.

# 3 విడతల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు




## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పంచాయతీ ఎన్నికల నిర్వహణపై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్.

**అక్షర విజేత ఖమ్మం:-** జిల్లాలో మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లా పరిధిలో 566 గ్రామ పంచాయతీ సర్పంచ్, 566 ఉప సర్పంచ్, 5168 వార్డు సభ్యుల ఎన్నిక 3 విడతల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడత డిసెంబర్ 11న 7 మండలాల్లోని 192 గ్రామాలు, 1740 వార్డులకు, రెండవ విడత డిసెంబర్ 14న 6 మండలాల్లోని 183 గ్రామాలు, 1686 వార్డులకు, మూడవ విడత డిసెంబర్ 17న 7 మండలాల్లోని 191 గ్రామాలు, 1742 వార్డులకు ఎన్నికలు జరుగుతాయని అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పోలింగ్, కౌంటింగ్ ఒకే రోజు జరుగుతాయని, ఉదయం 7.00 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం రెండు గంటల తర్వాత అక్కడే కౌంటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. మొదటి విడత పంచాయతీలకు నవంబర్ 27న, రెండవ విడత పంచాయతీలకు నవంబర్ 30న, మూడవ విడత పంచాయతీలకు డిసెంబర్ 3న నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. నోటిఫికేషన్ విడుదల చేసిన రోజు నుంచి 3 రోజుల పాటు నామినేషన్లకు, తర్వాతి రోజు నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటైన నామినేషన్ల ప్రకటన ఉంటుందని, మరుసటి రోజు అప్పీళ్లను స్వీకరించి వాటిని పరిష్కరిస్తామని అన్నారు. నామినేషన్ల ఉపసంహరణ మొదటి విడత పంచాయతీలకు డిసెంబర్ 3, రెండవ విడత పంచాయతీలకు డిసెంబర్ 6, మూడవ విడత పంచాయతీలకు డిసెంబర్ 9 మధ్యాహ్నం మూడు గంటల వరకు సమయం ఉంటుందని, అదే రోజున పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం జిల్లాలోని గ్రామ పంచాయతీలు, వార్డుల రిజర్వేషన్ ఖరారు చేసామని అన్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్ పదవి కోసం 166 ఎస్టి (మహిళలు 75, జనరల్ 91), 110 ఎస్సీ (మహిళలు 48, జనరల్ 62), 54 బీసి (మహిళలు 24, జనరల్ 30), 236 అన్ రిజర్వ్ క్యాటగిరి (మహిళలు 112, జనరల్ 124) లుగా రిజర్వేషన్ కేటాయించడం జరిగిందని అన్నారు. ఖమ్మం జిల్లాలో పంచాయతీ ఎన్నికల్లో మొత్తం 7 లక్షల 95 వేల 138 మంది ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకుంటా రని, 708 పోలింగ్ లొకేషన్ లలో 5168 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, సర్పంచ్ ఎన్నికలకు 9 లక్షల 51 వేలు, వార్డు సభ్యుల ఎన్నికలకు 9 లక్షల 51 వేల బ్యాలెట్ పత్రాలు సిద్ధం చేశామని, 4894 జంబో, 852 మీడియం బ్యాలెట్ బాక్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు జిల్లాలో 566 రిటర్నింగ్ అధికారులు, 3442 పోలింగ్ అధికారులు, 4217 ఇతర పోలింగ్ అధికారులు, 15 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు,15 స్టాటిక్ సర్వేలైన్స్ బృందాలు, 76 జోనల్ అధికారులు, 25 టిఓటీ, 241 రూట్ అధికారులు నియమించామని, 20 డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లు, 191 రిసెప్షన్ కేంద్రాలను, 566 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాలలో గుర్తించిన 1858 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ కు ఏర్పాట్లు చేశామని, 648 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదు నమోదు చేయాలనుకునే వారు 1077 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, పంచాయతీ ఎన్నికలు ముగిసే వరకు ఎంసిసి కోడ్ అమలులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రచార ఖర్చులను నమోదు చేసేందుకు ధరల లిస్టు సిద్ధం చేశామని అన్నారు. ఎన్నికల ప్రచారంలో వీడియోలు వినియోగించాలంటే ముందుగా ఎం.సి.ఎం.సి. అనుమతి తీసుకోవాలని అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు, జర్నలిస్టులు, వివిధ వర్గాల ప్రజలు తమ సంపూర్ణ సహకారం అందించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిద్దాం







టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు.

**అక్షర విజేత ఖమ్మం:-** భారత రాజ్యాంగం ఆవిష్కృతమైన రోజునీ పురస్కరించుకొని, ఈ రోజు రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జడ్పీ మీటింగ్ హాల్లో జరిగిన కార్యక్రమంలో టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో అలంకరించి, ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మన భారత రాజ్యాంగం చూపించిన విలువలు, సూత్రాలు, హక్కులు%-%బాధ్యతలు, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి గొప్ప భావాలను మనం ఎప్పటికప్పుడు కాపాడుతూ, వాటిని పాటిస్తూ ముందుకు సాగుదాం అని, భారత రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలని చెప్పారు. టిఎన్జీవోస్ రాష్ట్ర కార్యదర్శి జెడ్ ఎస్ జైపాల్ మాట్లాడుతూ, రాజ్యాంగం కేవలం పుస్తకం కాదు, ప్రతి భారతీయుడి గౌరవాన్ని కాపాడే శక్తి. ప్రజాస్వామ్యం బలపడాలంటే ప్రతి పౌరుడు తన హక్కులతో పాటు బాధ్యతలను కూడా నిర్వర్తించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి స్కూల్లో రాజ్యాంగ దినోత్సవం



రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్యానికి బలమైన స్థిరస్థంభం

రెహానా సంస్కృతి స్కూల్ ప్రిన్సిపాల్

**అక్షర విజేత చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపల్ పామెన వార్డులోని సంస్కృతి స్కూల్లో బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రెహనా పాఠశాల విద్యార్థులకు రాజ్యాంగ నిర్మాణ చరిత్రను వివరించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలో దాదాపు మూడు సంవత్సరాలపాటు సాగిన రాజ్యాంగ రూపకల్పన ప్రక్రియ చివరకు 1949 నవంబర్ 26న పూర్తై, 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిన విషయాన్ని విద్యార్థులకు తెలియజేశారు. అంబేద్కర్ దూరదృష్టితో రూపొందించిన భారత రాజ్యాంగం సమాన హక్కులు, సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సోదరభావానికి పునాది వేసిందని ఆమె తెలిపారు. పౌర హక్కులతో పాటు కర్తవ్యాలను కూడా పాటించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని రెహానా విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల్లో పౌర జాగృతి పెంపొందించే లక్ష్యంతో చట్టపాలన, సమాజంలో బాధ్యతాయుత ప్రవర్తన, దేశ ఆస్తుల సంరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం పిల్లలను ప్రసంగాలకు ఆహ్వానించి, రాజ్యాంగ దినోత్సవం నేపథ్యంపై తమ అభిప్రాయాలు వ్యక్తం చేసేలా అవకాశం కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# దేశానికి అన్నం పెట్టే రైతు ఆకలితో ఉండొద్దనే అన్నపూర్ణ రూ 5 పథకం









సూర్యాపేట జిల్లాలో ఎస్సారెస్పీ జలాల ఘనత మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో రైతుల శ్రేయస్సుకు మార్కెట్ అభివృద్ధికి కృషి

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్లో రైతుల కోసం అన్నపూర్ణ రూ 5 భోజన పథకం

ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** దేశానికి అన్నం పెట్టే రైతన్న ఆకలితో ఉండొద్దని ఉద్దేశంతో జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో రైతుల ఆకలి తీర్చేందుకు ఐదు రూపాయల అన్నపూర్ణ భోజన పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణా రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో రైతుల ఆకలి తీర్చేందుకు ఐదు రూపాయల మధ్యాహ్న భోజన పథకాన్ని మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఎండి ఫసియోద్దీన్ తో కలసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. మార్కెట్కు అధికంగా ధాన్యం వచ్చినప్పుడు తాము మార్కెట్లో పర్యటించగా రైతులు ఆకలితో ఉన్నట్టు గుర్తించామని వెంటనే తాను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి విషయాన్ని చెప్పగా హరే రామ హరే కృష్ణ సంస్థతో మాట్లాడి ఈ మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ ని 33 ఎకరాల విశాలమైన ప్రాంగణంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఏర్పాటు చేయగా నాటి నుంచి రైతులకు విశేషమైన సేవలు అందిస్తుందని అన్నారు. పట్టణానికి దూరంగా మార్కెట్ ఉండడంతో రైతులు ధాన్యం వద్ద నుంచి వెళ్లలేక ఆకలితో ఉంటున్నారని తెలిపారు. వ్యవసాయ మార్కెట్లో ప్రతి సోమవారం నుంచి శనివారం వరకు ఈ మధ్యాహ్నం భోజనం ఐదు రూపాయలకు అందించడం జరుగుతుందన్నారు. నా 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో అందరికీ అందుబాటులో ఉంటూ ప్రతి ఒక్కరి సమస్యలు తీర్చానని అది దృష్టిలో ఉంచుకొని రైతులకు తాను న్యాయం చేయగలనని ఉద్దేశంతో మాజీ మంత్రి దివంగత రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి లు తనకు మార్కెట్ చైర్మన్గా అవకాశం కల్పించారని అన్నారు. పదేండ్లు అధికారంలో లేకున్న రైతుల కోసం ఎంతో పనిచేశానని తెలిపారు. రైతుల ధాన్యం కొనుగోలు చేసేందుకు 138 ఐకెపి సెంటర్లను ఏర్పాటు చేసి 17% తేమ కలిగిన ధాన్యానికి ప్రభుత్వం 2380 మద్దతు ధర ఇస్తుందన్నారు. సూర్యాపేట వ్యవసాయ మార్కెట్లో ధాన్యం విక్రయించే రైతులకు 3000 వరకు క్వింటాల్ ధర పడుతుందన్నారు. ఐకెపి సెంటర్లలో పోసిన దాన్యాన్ని సైతం తీసుకువచ్చి సూర్యాపేట మార్కెట్లో రైతులు విక్రయించే పరిస్థితి నెలకొంది అన్నారు. నాడు మంత్రిగా ఉన్న రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ముఖ్యమంత్రి వైయస్సార్ ను ఒప్పించి శ్రీరామ్ సాగర్ కాల్వలను సూర్యాపేటకు తీసుకువచ్చాడని వాటిల్లో వచ్చిన నీటికి పదేళ్ల టిఆర్ఎస్ నాయకులు పూజలు చేసి తామే తెచ్చామని జబ్బలు చరుచుకుంటున్నారని ఎస్సారెస్పీ జలాలు తెచ్చిన ఘనత దివంగత మాజీ మంత్రి రారెడ్డి దామోదర్ రెడ్డిదే అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో రైతులకు సన్నబియ్యానికి రూ 500 బోనస్ ఇవ్వడంతో పాటు సంపన్నులు తినే సన్నబియ్యాన్ని పేదలందరూ తినేలా చేసిన ఘనుడని అన్నారు. సూర్యాపేట వ్యవసాయ మార్కెట్లో ఇప్పటికే మూడు కోట్ల 75 లక్షలతో సీసీ కెమెరాలు, గాల్వాన్ షెడ్ తో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. త్వరలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో 37 లక్షల వ్యయంతో సోలార్ విద్యుత్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మార్కెట్ లో రైతుల శ్రేయస్సు కోసం నిత్యం పనిచేస్తున్న ట్రేడర్స్, కమిషన్ దారులు, వ్యాపారులు, అధికారులు, మార్కెట్ సిబ్బంది, హమాలీలు స్వీపర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి నరసయ్య, మార్కెట్ సహాయ కార్యదర్శి మేకల వెంకట్ రెడ్డి, యూ డి సి ఖాసిం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అంజాద్ అలీ, ఉప్పల సత్యనారాయణ, మాదుగుల నవీన్, పచ్చిపాల వెంకన్న, కరీం, ముప్పారపు నాగేశ్వర్ రావు, సంధ్య, లింగయ్య, మార్కెట్ అధికారులు, ట్రేడర్స్, కమిషన్ దారులు, హమాలీలు స్వీపర్లు, రైతులు పాల్గొన్నారు.

# “సోషల్ వీక్ “వేడుక లను ఘనంగా నిర్వహించిన ఆర్ జె సి ప్రైమరీ స్కూల్ యాజమాన్యం







**అక్షర విజేత ఖమ్మం:-** స్థానిక ఖమ్మం విద్యాలయం శ్రీ చైతన్య కరికులం ఆర్ జె సి ప్రైమరీ విభాగంలో భాగంగా సోషల్ వీక్ వేడుకలను స్కూల్ యాజమాన్యం ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా మూడవరోజు భారత రాజ్యాంగం పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది నాలుగు ఐదవ తరగతి విద్యార్థులు భారత రాజ్యాంగంలో లిఖించబడిన ప్రకారణలు పోస్టర్లు తయారు చేసి వాటిని పట్టుకొని ర్యాలీని నిర్వహించారు సమాజంలో భారత రాజ్యాంగం యొక్క ప్రాధాన్యతను నినాదాలు చేస్తూ ర్యాలీని కొనసాగించారు ఈ కార్యక్రమం ద్వారా ప్రజలలో చైతన్యం తీసుకురావడం జరిగింది . ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం రవి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రాధాన్యతను చాటిప్రిన్సిపాల్ ఎం రవి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రాధాన్యతను చాటి చెప్పారు రాబోవు తరానికి పిల్లలుగా మీరు ఆదర్శంగా నిలబడాలి అని సూచనలు ఇచ్చారు ఇన్చార్జ్ మణి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనిన విద్యార్థులను ప్రశంసించారు కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు శ్రీధర్ మరియు శ్రీవిద్య, ఏటీఎం చేతన్ జోనల్ కోఆర్డినేటర్ పార్వతీ ప్రిన్సిపల్ ఎం రవి ఇన్చార్జియస్ మణి తో పాటు ప్రైమరీ విభాగం ఉపాధ్యాయులు పాల్గొని చిన్నారులను అభినందించారు.

# నూతన వధూవరులను ఆశీర్వధించిన భూక్యా సురేష్ నాయక్





**అక్షర విజేత ఖమ్మం :** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల 28 వ వార్డు కి చెందిన దాచేపల్లి రామారావు %డ% సైదమ్మా దంపతుల కుమారుడు వినోద్ & వరలక్ష్మి ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వధించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ కార్యక్రమం లో వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్. పి. చారీ, ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకన్న, సురేష్ రెడ్డి, భద్ర చారీ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు

మహిళా సంఘాల సభ్యులకు చీరలు పంపిణీ

కొటాలగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ నాయక్, వేమారెడ్డి







**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ఆడబిడ్డలకు సారె చీర పెట్టడం తెలంగాణ సాంప్రదాయం అని రమేష్ నాయక్, వేమారెడ్డి అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు మాత్రమే ఇందిరమ్మ చీరలు ప్రస్తుతం అందుతున్నాయని వారు స్పష్టం చేశారు. మంగళవారం వికారాబాద్ మండల పరిధిలోని కొటాలగూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ నాయక్, వేమారెడ్డి, విఓఏ వెంకటేశం, గ్రామ పంచాయతీ కార్యదర్శి తబస్సుమ్ లు చీరలు పంపిణీ చేశారు.ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ వచ్చినందున మిగిలిన వారికి ఎన్నికల అనంతరం చీరలు అందజేయనున్నారని వారు చెప్పారు. చీరలు రాలేదని ఎవరు కూడా నిరుత్సాహం చెందరాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని స్పష్టం చేశారు. మహిళలు స్వయంగా ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం తోడ్పాటు అందజేస్తుందనీ న్నారు.

# అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా భారత రాజ్యాంగం ఏమోద దినం





**అక్షర విజేత నారాయణపేట జిల్లా/ఊట్కూర్ :** భారత రాజ్యాంగం అమోధించి నేటికీ 69 సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ అందులో పొందుపరిచిన రాజ్యాంగ సవరణ హక్కులను గుర్తుచేసుకుని రాజ్యాంగ పిటికను చదివిన అనంతరం కొక్కు శంకర్ మాట్లాడుతూ ఈ దేశంలో పుట్టిన కుల,మత బేధాలు లేకుండా అన్ని వర్గాలకు సమంతర హక్కులను కల్పించిన వ్యక్తి DR BR. అంబేద్కర్ గారు నేడు %యా౩,న్,దీ౩% మైనారిటీ మరియు అగ్రవర్ణ పేదలందరికి ఆణువణువూనా భారత రాజ్యాంగం రక్షనగా ఉంది ప్రస్తుత ప్రభుత్వలు నేడు రాజ్యాంగన్ని ప్రమాదంలో ఉంచారు కాబట్టి మనమంత ఏకాదటిగా అన్నివర్గాల ప్రజలందరూ రాజ్యాగన్ని రక్షించుకునే అవసరం మనందరి బాధ్యత అని అన్నారు ఈ కార్యక్రమం లో అంబేద్కర్ సంఘం ప్రధానకార్యదర్శి కొండన్ భరత్,జోగిని వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షురాలు హాజమ్మ మాజీ సర్పంచ్ సూర్యప్రకాష్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గోపాల్, సామజిక కార్యకర్తలు నర్సిములు,వర్ష,భారతి, బహుజన సమాజ్ పార్టీ మండల ఇంచార్జి కొక్కు గౌతమ్,వివిధ గ్రామాలకు చెందిన ఆశవర్కరులు మరియు తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం





**అక్షరవిజేత,టేక్మాల్ :** భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని ఆదర్శ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రోళ్ల శేషు అన్నారు.మండల కేంద్రమైన టేక్మాల్ బస్టాండ్ ఆవరణలో ఘనంగా 76 వ భారత రాజ్యాంగా దినోత్సవాన్ని జరుపుకున్నారు.ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేశారు.అనంతరం ఆదర్శ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రోళ్ల శేషు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేశారని అన్నారు.భారత రాజ్యాంగానికి ప్రాణం పోసిన ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దళిత బహుజనుల వర్గాల ఆశాజ్యోతి సమానత్వం, సామరస్యం,సామాజిక న్యాయం కోసం సాటిలేని కృషి చేసిన ఘనత బాబాసాహెబ్ అంబేద్కర్ కి దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రవి ,భాస్కర్, మజహార్, గోవింద చారి, కిషోర్, సాగర్,సభ్యులు నరేందర్, శ్రావణ్ ,రాజేష్,పవన్ ,దుర్గేష్,దుర్గ ప్రసాద్

# భారత రాజ్యాంగం ప్రజలకు ఓటు హక్కును ఆయుధంగా ఇచ్చింది



**అక్షర విజేత ఆదిలాబాద్ టౌన్:** సాత్నల(జైనథ్), మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల, జామినిలో ఘనంగా 76 వ భారత రాజ్యాంగా దినోత్సవాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు గ్రామస్తులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్ యాదవ్ మాట్లాడుతు ప్రజలకు కత్తి చేతికివ్వలేదు. ఓటు హక్కును ఆయుధంగా ఇచ్చాను. పోరాడి రాజులవుతారో, అమ్ముకొని ఓడిపోయి బానిసలవుతావో నిర్ణయం మీ చేతుల్లోనే ఉంది అని భారత రాజ్యాంగ నిర్మత డాక్టర్ బాబ సాహెబ్ అంబేద్కర్ అన్నారు అని తెలియజేశారు. దేశ ప్రజలందరికి న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను తెలియజేస్తూ రూపొందించిన భారత రాజ్యాంగ అమోదించిన రోజు సందర్భంగా అందరికి శుభాకాంక్షలు అని అన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమైన రాజ్యాంగం భారత రాజ్యాంగం అని అన్నారు. భారత రాజ్యాంగ పీఠిక "మేము, భారత ప్రజలు, భారతాన్ని సార్వభౌమ సమసమాజ నిరపేక్ష ప్రజాస్వామ్య గణతంత్రంగా ఏర్పాటు చేయవలెనని ఘనంగా నిర్ణయించి, ప్రతి పౌరునికి న్యాయం సామాజిక, ఆర్థిక, రాజకీయబీ స్వేచ్ఛ ఆలోచన, అభివ్యక్తి, విశ్వాసం, ధర్మాచరణకుబీ సమానత్వం హెూదా, అవకాశాలలోబీ మరియు దేశ సమైక్యత, సమగ్రతను, ప్రతి వ్యక్తి గౌరవాన్ని నిర్ధారించే సౌభ్రాతృత్వం ప్రోత్సహింపబడును గాక అని సంకల్పించి, మన రాజ్యాంగ సభలో 1949 నవంబర్ 26 వ తేదీన ఈ రాజ్యాంగాన్ని అంగీకరించి, నిర్మించి, మాకు మేమే అనుగ్రహించుకొనుచున్నాము."అని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేహించాము అని అన్నారులి ప్రధానోపాధ్యాయులు శరత్ యాదవ్ పుట్టినరోజు సందర్బంగా విద్యార్థులకు స్వీట్స్, చాక్లెట్స్ అందజేశారు. అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ దేవుబాయి, ఉపాధ్యాయురాళ్లు సముద్రల జ్యోతి, జయశ్రీ ఉపాధ్యాయులు లక్ష్మణ్, గంగన్న, పెంటపర్తి ఊశన్న, మూనహిద్, పోచ్చిరాం మరియు విద్యార్థులు గ్రామస్తులు మారుతీ, ఇందు, యశోద,హిరబాయి తదితరులు పాల్గొన్నారు.

# వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి లక్ష్మీతులసి దంపతుల కుమార్తె రమ్యకృష్ణారెడ్డి పెళ్లి వేడుకలకు హాజరైన మధిర ప్రెస్ క్లబ్



**అక్షరవిజేత మధిర :** మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామ వాస్తవ్యులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాజీ ఏఎంసీ చైర్మన్ లక్ష్మీ తులసి దంపతుల కుమార్తె రమ్యకృష్ణారెడ్డి వరుడు నాగార్జున రెడ్డి కి మధిర రెడ్డి గార్డెన్లో జరిగిన వివాహ మహెూత్సవ కార్యక్రమానికి హాజరైన మధిర ప్రెస్ క్లబ్ సభ్యులు. అనంతరం వారు దంపతులు ఇరువురిని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు నాళ్ళ శ్రీనివాసరావు, గౌరవ సలహాదారు తమ్మవరపు బ్రహ్మం, అధ్యక్షులు జీవి, ప్రధాన కార్యదర్శి అరుణ్, కోశాధికారి కాకరపర్తి శ్రీనివాసరావు,శ్రీధర్, అర్జున్, గోపి, చారుగుండ్ల నరసింహమూర్తి,వాసు, పవన్,సుధీర్,జయ, విజయ్,మోహన్,గౌతమ్, కోటి,విజయ్ రాజు,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పటేల్ రోడ్డు సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన్న ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్



**అక్షర విజేత షాద్నగర్ :** రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండల్ షాద్ నగర్ మున్సిపాలిటీ పటేల్ రోడ్డు నుంచి చటాన్ పల్లి గేట్ వరకు నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను మున్సిపల్ అధికారులు స్థానిక నాయకులతో కలిసి రోడ్డు పనులను పరిశీలించిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, కాంట్రాక్టర్ అఫ్జల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్ గిరిజన ఆదివాసి రాష్ట్ర కోఆర్డినేటర్ రఘునాయక్ సీనియర్ నాయకులు అగ్గనూర్ బస్వం చెంది తిరుపతిరెడ్డి, మహమ్మద్ ఇబ్రహీం పటేల్ రోడ్డు వాసులు నీరటి వాసు,షఫీద్దిన్, రాజమౌని జగదీష్, మన్నే రవి ముదిరాజ్,కొప్పునూరి ప్రవీణ్, బచ్చలి నరేష్ ,తదితరులు పాల్గొన్నారు..

# ప్రముఖ వ్యాపారవేత్త గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో దైవ సేవకులకు నూతన వస్త్రాల బహూకరణ

రెవ. డా. యం. ప్రభుదాసు (బాప్టిస్ట్) కు ఘన సన్మానం







**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** పట్టణంలోని మన్నా చర్చ్ లో బిఆర్ఎస్ జిల్లా నాయకులు ప్రముఖ వ్యాపారవేత్త గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో సూర్యాపేట నియోజకవర్గంలో పలు చర్చిలలో సేవ చేస్తున్న దైవ సేవకులకు క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని నూతన వస్త్రాలను బహుకరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గండూరి కుటుంబ సభ్యులము మా కుటుంబం రాజకీయాల్లో రాణిస్తూ వస్త్ర వ్యాపార రంగంలో ఉంటూ సామాజిక కార్యక్రమాలు చేస్తూ నిత్యం ప్రజల మధ్యలోనే ఉంటామని మంగళవారం నాడు మన్నా చర్చిలోని బిషప్ సాల్మన్ రాజ్ సమక్షంలో నియోజకవర్గ దైవ సేవకులకు వస్త్రాలు బహుకరించడం ఆనందంగా ఉందని అన్నారు ఈ సందర్బంగా సేవకులను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెవ. డాక్టర్ యం. ప్రభుదాసు (బాప్టిస్ట్) సంఘ కాపరికి ఇటీవలే లైఫ్ టైం అచ్చివ్మెంట్ అవార్డు అందుకున్న సందర్బంగా బిషప్ సాల్మన్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెవ. డా. జాన్ మార్క్, బిషప్ దుర్గం ప్రభాకర్,పాస్టర్స్ పెలోషిఫ్ పట్టణ అధ్యక్షులు పాస్టర్ ఇంజమూరి గాబ్రియల్, సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు జలగం జేమ్స్, జాటోత్ డేవిడ్ రాజ్, గుగులోత్ బాలాజీ నాయక్, ధరవత్ లాకు నాయక్,బొక్క ఏలీయా రాజు, యల్క ప్రభాకర్, గుంటూరు బాబురావు,గండమళ్ళ ప్రేమ్ కుమార్,పంది మార్క్,ఏర్పుల క్రిస్టఫర్, రెవ. డి. జాన్ ప్రకాష్,పాస్టర్ రాజు ఉటుకూరి తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి

ఎస్ కే యం ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో మోటార్ సైకిల్ ర్యాలీ....

వాణిజ్య భవన్ సెంటర్ లో నిరసన వ్యక్తం చేసిన వామపక్ష రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక సంఘాల నేతలు...

ఎస్ కే యం జిల్లా కన్వీనర్ లు మల్లు నాగార్జున రెడ్డి





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని ఎస్ కే యం జిల్లా కన్వీనర్ లు మల్లు నాగార్జున రెడ్డి, కంబాలపల్లి శ్రీనివాస్, వరికుప్పల వెంకన్న అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం ) కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ భాగ్యలక్ష్మి రైస్ మిల్ నుండి ప్రధాన రహదారులో మోటార్ సైకిల్ ర్యాలీ వాణిజ్య భవన్ సెంటర్ లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రైతులు, వ్యవసాయ కార్మికులకు సమగ్ర రుణమాఫీ పథకాన్ని ప్రకటించాలని కోరారు. విద్యుత్, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని కోరారు. స్మార్ట్ మీటర్లు పెట్టవద్దన్నారు. విద్యుత్ బిల్లును రద్దు చేయాలన్నారు. గృహానికి 300 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందించాలన్నారు. అమెరికా 50 శాతం సుంకాన్ని విధించడానికిఉపసంహరించుకోవాలన్నారు. పత్తి, పాడి పరిశ్రమల లో స్వేచ్ఛ వాణిజ్యం వద్దన్నారు. ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించి ప్రతి కుటుంబానికి 200 రోజులు పని కల్పించి, రోజు కూలి 700 రూపాయలు ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తామని ప్రకటించిన లేబర్ కోడ్ ల ను వెంటనేఉపసంహరించుకోవాలన్నారు. ఎస్ కే యం జిల్లా కన్వీనర్ బొడ్డు శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ కే యం జిల్లా కన్వీనర్ లు నల్లెడ మాధవరెడ్డి, నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టి పెల్లి సైదులు, మేకల శ్రీనివాస్, ఆవుల నాగరాజు, నారా బోయిన వెంకట్ యాదవ్, పోటు లక్ష్మయ్య, కందాల శంకర్ రెడ్డి వివిధ సంఘాల నాయకులు కునుకుంట్ల సైదులు, చెరుకు ఏకలక్ష్మి, కో లిశెట్టి యాదగిరిరావు, కోట గోపి,గుగులోతు రాజారాం, కొప్పుల రజిత, దండ వెంకటరెడ్డి, మందడి రామ్ రెడ్డి, పులుసు సత్యం, నల్ల మేకల అంజయ్య, పోషణ బోయిన హుస్సేన్, పల్లె వెంకటరెడ్డి,ఖమ్మంపాటి రాము,ఎండి పాషా, నాగిరెడ్డి శేఖర్ రెడ్డి,దికొండ శ్రీనివాస్, కుసు సైదులు,రెడ్డి మల్ల శ్రీనివాస్, నర్సక్క, ఉదయగిరి, అలుగుబెల్లి వెంకటరెడ్డి, జిల్లా పల్లి నరసింహారావు, వేల్పుల వెంకన్న, ధనియాకుల శ్రీకాంత్, మేకన బోయిన శేఖర్, షేక్ నజీర్, ఏపూరి సోమన్న, ఎర్ర ఉమేష్, బొల్లె వెంకన్న, నల్గొండ నాగయ్య, పోరెల్ల దశరథ, కంచర్ల నర్సక్క, కనకయ్య, వీరా నాయక్, రామాచారి, వెంకన్న, శ్రీను , మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# 75వ వసంతంలోకి భరత రాజ్యాంగం



**అక్షర విజేత, చేవెళ్ల :** ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాన్ని ముందుకు నడిపిస్తున్న పవిత్ర గ్రంథం భారత రాజ్యాంగం అని బీజేపీ చేవెళ్ల మునిసిపల్ అధ్యక్షుడు అతేలి అనంతరెడ్డి. బిజెపి జిల్లా సీనియర్ నాయకులు కుంచం శ్రీనివాస్ గుప్తా, జిల్లా యువ నాయకుడు మల్కారి డాక్టర్ వైభవ్ రెడ్డి తెలిపారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాన్ని ముందుకు నడిపిస్తున్న పవిత్ర గ్రంథంగా భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 సంవత్సరాల సందర్భంగాచేవెళ్ల పట్టణ కేంద్రంలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహంనికి పూలమాలలు నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థకి ప్రాణం పోసిన రాజ్యాంగ ముసాయిదా చేపట్టిన చారిత్రాత్మక దినం, జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ నిర్మాత శ్రీ అంబెద్కర్ ని స్మరించుకుంటూ వారికి ఘన నివాళి అర్పిస్తూన్నాం అన్నారు.డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో మనం రూపొందించుకున్న భారత రాజ్యాంగం, ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలకే దిక్సూచి అవడంలో సందేహం లేదని స్పష్టం చేశారు. భారతదేశంలో ఎన్నో మతాలు, కులాలు, జాతులు కలిసి మనుగడ సాగిస్తున్నాయంటే అది మన రాజ్యాంగం గొప్పతనమే అని తెలిపారు.అంతటి మహత్తరమైన రాజ్యాంగాన్ని మనకు అందించిన డాక్టర్ అంబేద్కర్ గొప్ప మేధావి అని అన్నారు రాజ్యాంగం అమలులోకి వచ్చి 75వ వసంతంలోకి అడుగు పెడుతున్న శు భసందర్భంలో రాజ్యాంగ నిర్మాతలైన బిఆర్ అంబేద్కర్, న్యాయ కోవిదులు, రాజ్యాంగ నిపుణులు, స్వాతంత్ర సమరయోధుల సేవలను స్మరించుకోవడం మన కర్తవ్యం చెప్పారు.ఈ దేశంలో భారత రాజ్యాంగం ఆమోదించబడి 75 సంవత్సరాల భారత రాజ్యాంగం పూర్తి స్థాయిలో అమలు చెడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. భారత రాజ్యాంగం ఎంతో గొప్పదని 140 కోట్ల జనాభాకు ప్రజాస్వామ్యం అందించింది అని భిన్నత్వంలో ఏకత్వం మన రాజ్యాంగం. ప్రాథమిక హక్కులు, లౌకిక వాదం మనకు రాజ్యాంగం నుంచి కల్పించబడ్డాయి. మన రాజ్యాంగం ఎన్నో దేశాలకు ఆదర్శమన్నారు. పౌరుల కోసం ఎన్నో హక్కులు కల్పించింది. అన్ని మతాలను ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యం ఉన్న మనదేశంలో భిన్నత్వంలో ఏకత్వం, ప్రజల హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్యస్ఫూర్తిని కాపాడడంలో భారత రాజ్యాంగందే కీలక పాత్ర పోషస్తుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీనివాస్, అశోక్ , తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 28న సూర్యాపేటలో జరిగే గీతన్నల రణభేరి బహిరంగ సభనుజయప్రదం చేయండి

కల్లుగీత కార్మికులు వేలాదిగా తరలిరావాలి.

కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు

ఎల్గూరి గోవిందు, మడ్డి అంజిబాబు పిలుపు



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా నవంబర్ 28న సూర్యాపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వేలాదిమంది కల్లుగీత కార్మికులతో గీతన్నల రణభేరి బహిరంగ సభను నిర్వహిస్తున్నామని, ఈ సభకు గీత కార్మికులందరూ వేలాదిగా తరలిరావాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎలుగురి గోవిందు,మడ్డి అంజిబాబు పిలుపునిచ్చారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నవంబర్ 28వ తేదీన కొత్త బస్టాండ్ భాగ్యలక్ష్మి రైస్ మిల్ నుండి మహా ప్రదర్శన నిర్వహించి అనంతరం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్ లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం.వి.రమణ, ప్రధాన వక్తగా బెల్లంకొండ వెంకటేశ్వర్లు మరియు రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. నవంబర్ 29,30 తేదీలలో అంతటి విజయ్ ఫంక్షన్ హాల్ లో ప్రతినిధుల సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహాసభకు రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేయబడిన 1000 మంది కల్లుగీత కార్మిక సంఘం ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు హాజరవుతారని చెప్పారు. ఈ రెండు రోజులపాటు జరిగే రాష్ట్ర మహాసభలను రాష్ట్రంలోని గీత కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తాం అన్నారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు ఉయ్యాల నగేష్, బత్తుల జనార్ధన్, గునగంటి కృష్ణ , జెర్రిపోతుల కృష్ణ, నోముల వెంకన్న, పులుసు సత్యం తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ విద్యాసాధనకై విద్యార్థులు పోరాడాలి

ఆహ్వాన సంఘం అధ్యక్షుడు డాక్టర్ కే.రంగారెడ్డి





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం( పి.డి.ఎస్.యు) సూర్యాపేట జిల్లా 23వ మహాసభ సందర్భంగా జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్డు నుండి చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రం వరకు భారీ విద్యార్థి ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అనంతరం బిగిపిడికి జెండాను జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి జెండాను ఎగరవేసి అనంతరం ప్రతినిధుల సభలో అమరవీరుల సంతాప తీర్మానాన్ని పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపోయిన కిరణ్ కుమార్ ప్రవేశపెట్టాడు. చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో పి.డి.ఎస్.యు సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి అధ్యక్షత వహించగా ఈ సభలో ఆహ్వాన సంఘం అధ్యక్షుడు డాక్టర్ కే రంగారెడ్డి,పి.డి.ఎస్.యూ జాతీయ నాయకుడు పి.మహేష్,తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు, పి.డి.ఎస్.యూ పూర్వ అధ్యక్షులు గంట నాగయ్య మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాల దిక్సూచి పి.డి.ఎస్.యూ విద్యార్థి సంఘం అని కొనియాడారు ప్రగతిశీల భావజాలం వ్యాప్తి జరగాలంటే పి.డి.ఎస్.యూ లాంటి విప్లవ విద్యార్థి సంఘం చురుకైన పాత్ర పోషించాలని తెలిపారు గత 50 సంవత్సరాలుగా దేశంలోని పీడత,తడిత ప్రజల విద్యార్థుల భవిష్యతే ప్రధాన ధ్యేయంగా వారి అభివృద్ధి కోసం ప్రభుత్వ విద్యా బలోపేతం కావాలని,శాస్త్రీయ విద్యా సాధనకై, అందరికీ సమానమైన విద్యాను అంధించాలని అలుపెరుగని పోరు నిర్వహించిందని. ఈ క్రమంలో పోలీసు నిర్బంధాలను తప్పుడు కేసులను,మత ఉన్మాదుల దాడులను ఎదిరించి తెలుగు నేలపై సువర్ణ అక్షరాలతో చరిత్రను సృష్టించిందని అన్నారు. ఎన్నో ఉద్యమాలు నిర్వహించి పేద విద్యార్థుల గొంతుగా నిలిచింది ఈ క్రమంలో ప్రభుత్వ నిర్బంధంలో అనేకమంది విద్యార్థి నాయకులు తమ ప్రాణాలను ఈ సమాజం కోసం అర్పించారు వారిలో జార్జిరెడ్డి జంపాల చంద్రశేఖర్ ప్రసాద్,శ్రీపాద శ్రీహరి, కోలాశంకర్, చేరాలు, రంగవల్లి,వీరన్న,యానాల మల్లారెడ్డి వీరందరూ శాస్త్రీయ విద్యాసాధనకై, సమాజంలో అందరికీ సమానమైన విద్య,అసమానతలు లేనటువంటి సమ సమాజ స్థాపన కోసం తమ జీవితాలను త్యాగం చేశారు వారి ఆశయ సాధనలో విద్యార్థులు ప్రగతిశీల ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు. అనంతరం జిల్లా నూతన జాతీయ విద్యా విధానం 2020 రద్దు చేయాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని,పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని,ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించాలని, సంక్షేమ హాస్టళ్లకు గురుకులాలకు సొంత భవనాలు నిర్మించి మౌలిక వసతులు మెరుగుపరచాలని, ప్రైవేటు యూనివర్సిటీలను రద్దు చేయాలని, ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకువచ్చి పకడ్బందీగా అమలు చేయాలని, విద్యా రంగంలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఏడో గ్యారెంటీ ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలని పలు తీర్మానాలను సభ ఆమోదించింది. ఉద్యమాన్ని సమీక్షించుకొని భవిష్యత్ కార్యాచరణ తీసుకొని విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం బలమైన విద్యార్థి ఉద్యమం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పిడమర్తి భరత్, జిల్లా నాయకులు రాకేష్,సాయి,వినయ్,నవీన్,పవన్, శ్రీధర్ అఖిల్, రాము, లెనిన్ , విక్రమ్ వివిధ మండలాల విద్యార్థి ప్రతినిధులు హాజరయ్యారు.

# ప్రజల సమస్యల పరిష్కారం కోసం రాజ్యాధికార పార్టీ అండగా ఉంటుంది

టిఆర్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ అండగా ఉంటుంది అని టిఆర్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ తెలిపారు.బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో అధ్వానంగా ఉన్న రోడ్ల దుస్థితిని నిరసిస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తా నుండి కుడకుడ రోడ్డు వరకు పెద్ద ఎత్తున పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అస్తవ్యస్తంగా మారిన రహదారులకు మరమ్మతులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడు ప్రజల గురించి పట్టించుకోలేదని దుయ్యబట్టారు. రెండుసార్లు మంత్రి గా ఇప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న జగదీశ్వర్ రెడ్డి ఎప్పుడు కూడా రోడ్ల గురించి పట్టించుకున్న పాపాన పోలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న సూర్యాపేట రోడ్ల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడిలాగే అద్వానంగా తయారైందని తెలిపారు. ప్రభుత్వాలు మారినా ప్రజల్ని పట్టించుకునే ప్రభుత్వం ఇంతవరకు రాలేదని తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. నేను పాదయాత్ర చేసుకుంటూ వస్తున్న సందర్భంలో పలు వ్యాపారులు నాకు సూర్యాపేటలో రోడ్ల సమస్యల పై సంఘీభావం తెలిపారని అన్నారు. ఈ దుమ్ము దూళి వలన శ్వాస కోస వ్యాధులతో ప్రజలు బాధపడుతున్నారని,అండర్ డ్రైనేజీ పనుల కోసం రోడ్డు మధ్యలో గుంతలు తీసిన కాంట్రాక్టర్లు మట్టి పోయకుండా వదిలి వేయడం వల్ల ప్రజలు అందులో పడి కాళ్లు, చేతులు విరిగి ఇంటికే పరిమితమైన సందర్భాలు ఉన్నాయని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ స్పందించి రోడ్ల సమస్యను పరిష్కరించాలని అన్నారు. లేనీచో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో టి ఆర్ పి జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య, ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, చాంద్ పాషా, మాజీ కౌన్సిలర్ అన్నెపర్తి రాజేష్, కుంభం నాగరాజు, ఉప్పల మల్లయ్య, బొల్లె సైదులు, ఆవుల అంజయ్య, మధు, పల్స నగేష్, రమేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురుకులంలో భారత రాజ్యాంగ దినోత్సవం

### (భారత రాజ్యాంగం ప్రజలకు అమూల్యమైన ఓటు హక్కును ఆయుధంగా ఇచ్చింది)





**అక్షర విజేత ఆదిలాబాద్ టౌన్:** అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ గిరిజనసంక్షేమ గురుకుల కళాశాల లో ఘనంగా 76 వ భారత రాజ్యాంగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. స్టార్ ఫిఫ్టీ కోఆర్డినేటర్ మారుతి శర్మ, వైస్ ప్రిన్సిపల్ గిరి, వార్డెన్ ప్రకాష్, ఉపాధ్యాయులు ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు అర్పించి అనంతరం మాట్లాడుతూ ..ప్రజలకు కత్తి చేతికివ్వలేదు. ఓటు హక్కును ఆయుధంగా ఇచ్చాను. పోరాడి రాజులవుతారో, అమ్ముకొని ఓడిపోయి బానిసలవుతావో నిర్ణయం మీ చేతుల్లోనే ఉంది అని భారత రాజ్యాంగ నిర్మత డాక్టర్ బాబ సాహెబ్ అంబేద్కర్ అన్నారు అని తెలియజేశారు. దేశ ప్రజలందరికి న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను తెలియజేస్తూ రూపొందించిన భారత రాజ్యాంగ అమోదించిన రోజు సందర్భంగా అందరికి శుభాకాంక్షలు అని అన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమైన రాజ్యాంగం భారత రాజ్యాంగం అని అన్నారు. 60 వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి రెండు వందల సంవత్సరాల వరకు ప్రజలకు మంచి పరిపాలన అందించే దిశగా రాజ్యాంగాన్ని పూర్తిగా మార్పులు చేయకుండా శాసన కార్య నిర్వాహక శాఖ శాసనమండలి న్యాయశాఖను సమన్వయం తో జోడిస్తూ మంచి పరిపాలన జరగాలని దృఢమైన రాజ్యాంగాన్ని మనకు అందించారు. చిన్నచిన్న సవరణలు చేయడానికి ప్రజలే అంతిమ నిర్ణయం అని అని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రతి ఒక్కరూ విద్యార్థి రాజ్యాంగాన్ని చదువుతూ అవలంబిస్తూ మీ భవిష్యత్తుకు నిర్మించుకోవాలని తెలియజేశారు. భారత రాజ్యాంగ పీఠిక "మేము, భారత ప్రజలు, భారతాన్ని సార్వభౌమ సమసమాజ నిరపేక్ష ప్రజాస్వామ్య గణతంత్రంగా ఏర్పాటు చేయవలెనని ఘనంగా నిర్ణయించి, ప్రతి పౌరునికి న్యాయం, సామాజిక, ఆర్థిక, రాజకీయబీ స్వేచ్ఛ ం ఆలోచన, అభివ్యక్తి, విశ్వాసం, ధర్మాచరణకుబీ సమానత్వం ం హెూదా, అవకాశాలలోబీ మరియు దేశ సమైక్యత, సమగ్రతను, ప్రతి వ్యక్తి గౌరవాన్ని నిర్ధారించే సౌభ్రాతృత్వం ప్రోత్సహింపబడును గాక అని సంకల్పించి, మన రాజ్యాంగ సభలో 1949 నవంబర్ 26 వ తేదీన ఈ రాజ్యాంగాన్ని అంగీకరించి, నిర్మించి,ఆమోదిపంబడింది. తదితరులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో మారుతి శర్మ, ఇన్చార్జి ప్రిన్సిపాల్ గిరి ప్రకాష్ ఉపాధ్యాయులు సంతోష్, శ్రీనివాస్, అనిల్, శ్రీలత, విజయలక్ష్మి, దీప,స్వరూప, సృజన, ప్రేమల, నిషత్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# విద్య కార్పొరేటికరణ కోసమే నూతన జాతీయ విద్యావిధానం







### జార్జిరెడ్డి పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ సుమంత్ లు అన్నారు.

**అక్షర విజేత ఖమ్మం :** జార్జిరెడ్డి పిడిఎస్యు మొదటి వార్షికోత్సవం సందర్భంగా నూతన విద్యా విధానం 2020 పర్యవసనాలు అనే అంశంపై జిల్లా అధ్యక్షుడు సురేష్ (ఎం ఎస్)అధ్యక్షతన స్థానిక ఖమ్మం కేంద్రం గా యూనివర్సిటీ పీజీ కాలేజ్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) కాకతీయ యూనివర్సిటీ సబ్ క్యాంపస్ లో జిల్లా సదస్సు నిర్వహించారు.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ**

విదేశీ, కార్పొరేట్ అనుకూల విద్యా విధానాలను దేశ విద్యారంగంలో ప్రవేశపెట్టడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆతృత పడుతున్నదని అన్నారు. మల్టిపుల్ ఎంట్రీ మల్టిపుల్ ఎగ్జిట్ అనే అంశం తోని కార్పొరేట్ అనుకూల విధానాలని ప్రవేశపెట్టారని అన్నారు. యూనివర్సిటీలు అఫిలీఏషన్ ఇచ్చే పద్ధతిని రద్దు చేయడం అంటే ప్రైవేట్ విద్యా సంస్థను బలోపేతం చేయడానికి సంకేతం అని తెలిపారు. విద్యాసంస్థలలో విద్యా బోధనలో మాతృ భాష ముసుగులో సంస్కృతం, హిందీ లాంటి భాషలను దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టి విద్యా కాషాయకరణకు మార్గాలు వేస్తున్నారని మండిపడ్డారు. పాఠశాల దశలోనే వృత్తివిద్యా కోర్సుల విధానాన్ని తీసుకొచ్చి విద్యార్థుల యొక్క సమ్మిళిత విద్యాభివృద్ధిని విచ్ఛిన్నం చేస్తున్నారని మండిపడ్డారు. సాంస్కృతి ఆధిపత్యం కోసం విద్యారంగంపై ఆధిపత్యం చలాయించే చర్యలకు మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని అన్నారు. సంస్కరణల పేరుతో దేశంలో,రాష్ట్రంలో పేద గ్రామీణ వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేయడానికి కుట్రలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగేళ్ల నుంచి రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ నిధులు విడుదల కాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఆవేదన చెందుతున్నారని అన్నారు. నూతన విద్యా విధానం పేరుతోనే కార్పొరేట్ అనుకూల సంస్కరణలను ప్రవేశపెట్టడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం ముందుకు రావడం దౌర్భాగ్యం అని అన్నారు. ఈ విద్యా విధానంలో ప్రభుత్వ యూనివర్సిటీ వ్యవస్థను నీరు గార్చి ప్రైవేట్ కార్పొరేట్ యూనివర్సిటీల ను బలోపేతం చేసే విధానాలు దాగి ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా కేంద్రంగా ప్రభుత్వ యూనివర్సిటీ ఏర్పాటు కోసం జిల్లావాసులు దశాబ్దాలుగా పోరాటం చేస్తా ఉన్నాగాని జిల్లా మంత్రులకి కనీసం ఆ అంశం మీద సోయి లేదని విమర్శించారు. తక్షణమే ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జనరల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని జిల్లా మంత్రులను డిమాండ్ చేశారు. నూతన విద్యా విధానం పేరుతో లేత మనసులపై సాంస్కృతిక ఆధిపత్య ద్వారణాలను ప్రదర్శించే విధానాలను ప్రవేశపెట్టాలని చూస్తే విద్యార్ది లోకం తిరగబడుతుందని హెచ్చరించారు. తక్షణమే నూతన జాతీయ విద్యా విధానం పేరుతో తీసుకొచ్చిన ఎన్ ఈ పి (నేషనల్ ఎడ్యుకేషనల్ పాలసీ)రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగంపై కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న 1966 లో ప్రొఫెసర్ కొఠారి కమిషన్ సూచించిన విధంగా జిడిపిలో 06% నిధులను , కేంద్ర బడ్జెట్లో 10% విద్యారంగానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యా బలోపేతం కోసం జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ అవిరామంగా పోరాడుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విద్యా వ్యతిరేక కార్పొరేటు విదేశీ యూనివర్సిటీల అనుకూల విద్యా విధానాలని ప్రతిఘటించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి పిడిఎసు యు ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డు రాము, జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ జిల్లా గర్ల్స్ కన్వీనర్ పైండ్ల శ్యామల, కో కన్వీనర్ మహంకాళి రాణి, నాయకులు రాహుల్, జంపన్న, శిరీష, అమూల్య, వెన్నెల, చరణ్, సాయి, వేలాద్రి, రోహిత్, సోహెల్, తదితరులు నాయకత్వం వహించారు.

# అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు



### జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** జిల్లాలో ఇసుక, ఎర్రమట్టి ఎర్ర రాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా కఠిన చర్యలకు ఆదేశించారు. ఎస్పీ ఆదేశాల మేరకు, జిల్లా టాస్క్ ఫోర్స్ నేతృత్వంలోని ప్రత్యేక బృందాలు జిల్లావ్యాప్తంగా అక్రమ రవాణాదారులపై ఉక్కుపాదం మోపాయి. ప్రభుత్వ అనుమతులు లేకుండా సహజ వనరులను తరలిస్తున్న వారిపై నిఘా పెంచి, వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏకకాలంలో మెరుపు దాడులు నిర్వహించారు. గత నాలుగు రోజులలో జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు 6 ఇసుక ట్రాక్టర్లను, 2ఎర్రమట్టి టిప్పర్ లను, ఒకటి ఎర్రరాయి లారీ ని, ఒక జేసిబి తో కలిపి మొత్తం 10 వాహనాలను సీజ్ చేసి నిందితులపైనా కేసులు నమోదు చేశారు.అట్టి వివరాలలోకి వెళ్ళగా, ఈ విస్తృత తనిఖీలలో భాగంగా బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను, వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గిరిగేట్పల్లి గ్రామంలో అనుమతి లేకుండా ఎర్రమట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్ లారీలను,ఒక జేసీబీ వాహనాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తాండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ఇసుక ట్రాక్టర్ను, యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎర్రరాయిని తరలిస్తున్న లారీని టాస్క్ ఫోర్స్ అధికారులు అదుపులోకి తీసుకొని, సంబంధిత పోలీస్ స్టేషన్లలో బాధ్యులైన డ్రైవరుల,యజమానులపైనా చట్టపరమైన కేసులు నమోదు చేశామని అన్నారు.ఈ అక్రమ రవాణా వలన ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లడమే కాక, పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని ఎస్పీ తెలిపారు. జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ దాడులు నిరంతరం కొనసాగుతాయని తెలియజేశారు. జిల్లా ప్రజలు ఎవరైనా ఎక్కడైనా అక్రమ తరలింపులు జరిగిన, అసాంఘిక కార్యక్రమాలు జరిగిన వెంటనే జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులకు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ తెలిపినారు.

# 76వ భారత రాజ్యాంగ దినోత్సవవేడుకలు

### అంబేద్కర్ యువజన సంఘం దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు ఎర్ర ఆంజనేయులు



**అక్షరవిజేత, దేవరకొండత :** తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు ఎర్ర ఆంజనేయులు ఆధ్వర్యంలో దేవరకొండ స్థానిక బస్టాండ్ సెంటర్లో ఉన్న ప్రపంచ మేధావి విశ్వ మానవుడు భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 76వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎర్ర ఆంజనేయులు మాట్లాడుతూ సర్వభౌమ సర్వసత్తాక సౌమ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా నవంబర్ 26 1949 నా భారత రాజ్యాంగం ఆమోదించబడ్డ రోజు 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలైన రోజు అని ఆయన తెలిపినారు భారత రాజ్యాంగం రాయడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు రాశారని రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు ఆదేశిక సూత్రాలు భారత ప్రజలకు రక్షణ కవచాలుగా ఉన్నాయని భారత రాజ్యాంగం ద్వారా స్వేచ్ఛ స్వాతంత్రం మహిళల హక్కులు సమానత్వం సకల జనులు సకల జీవరాసులు జీవిస్తున్నారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ప్రతి పల్లెలో ప్రతి గూడెంలో భారత రాజ్యాంగాన్ని ప్రజలందరికీ రాజ్యాంగ హక్కులను తెలియపరచాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం దేవరకొండ సెక్రటరీ సుక్క ముత్తయ్య పీఏ పల్లి మండల అధ్యక్షులు దున్న ముత్యాలు గుడిపల్లి మండల అధ్యక్షులు బోడ నాగరాజు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్



**అక్షర విజేత/పరకాల ప్రతినిధి :** సంగెం మండలం పల్లార్ గూడ గ్రామానికి చెందిన బిజెపి మండల మాజీ అధ్యక్షులు కీశే సింగారపు కుమారస్వామి శ్రీలత దంపతుల ఏకైక పుత్రిక నవ్య మనోజ్ వివాహ మహెూత్సవ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ ల అమలు గెజిట్స్ ను రద్దు చేయాలి

### ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆధ్వర్యంలో ఖమ్మం లో నిరసన బ్యాడ్జీలు.



**అక్షర విజేత ఖమ్మం:-** ఆర్టీసీ కార్మికుల శ్రమను దోచుకునే పని గంటల పెంపుదల కోసం కార్మికులకు అనుకూలంగా ఉన్న చట్టాలను మార్పులు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా రూపొందించి వాటి అమలు కోసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గెజిట్ ను వెంటనే రద్దు చేయాలని ఆర్టీసీ ఉద్యోగులు ఖమ్మం డిపో వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిధులకు హాజరయ్యారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను అమలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గెజిట్లు రద్దు చేయాలి.విద్యుత్ బస్సుల విధానంలో మార్పులు చేసి ఆర్టీసీలకే ఇవ్వాలి.కేంద్ర ప్రభుత్వ లేబర్ పాలసీ శ్రమశక్తి నీతి 2025 ని రద్దు చేయాలి.టీ జి ఎస్ ఆర్ టి సి లో కార్మిక సంఘాల పై ఉన్న ఆంక్షలు ఎత్తివేసి గుర్తింపు ఎన్నికలు సిసిఎస్ కు ఎన్నికలు జరపాలి. రిటైర్ అయిన కార్మికులకు రావలసిన అన్నిరకాలబకాయిలను వెంటనే చెల్లించాలి.2021, 2025 వేతన ఒప్పందాలను చేయాలి, 2017 అలవెన్సులు సవరించాలి. కార్మిక కర్షక ఐక్యత వర్ధిల్లాలి అని డిమాండ్ చేస్తూ డిమాండ్ డే బ్యాడ్జీలు పెట్టుకొని డ్యూటీలకు హాజరవుతున్న ఖమ్మం డిపో కార్మికులు.స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్-ఖమ్మం డిపో

# మిల్లెట్ ఆహార పదార్థాలు వినియోగం ఆరోగ్యానికి ఎంతో మేలు

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





**అక్షర విజేత, గణపురం:** మిల్లెట్ ఉత్పత్తుల వినియోగం వల్ల ఆరోగ్యంతో పాటు మహిళ సంఘాలకు ఆర్థికంగా బలోపేతం అవుతాయనిఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతెలిపారు.చెల్పూర్ మిల్లెట్ యూనిట్ నిర్వహిస్తున్న మహిళలకు మిల్లెట్ ఆహార పదార్థాల విక్రయాల కోసం మంగళవారం ఐడిఓసి కార్యాలయం ప్రాంగణంలో ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేసిన స్టాల్ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మిల్లెట్ ఆహార పదార్థాలు వినియోగం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు.మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మిల్లెట్ ఉత్పత్తుల విక్రయాలను విస్తృతం చేసి ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని సూచించారు. ప్రజల్లో మిల్లెట్ ఆహారాల వినియోగం పెరిగేలా అవగాహన కల్పించాలని అన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ మిల్లెట్ ఆహార ఉత్పత్తులకు ప్రస్తుతం మంచి డిమాండ్ ఉందని, ఈ అవకాశాన్ని మహిళా సంఘ సభ్యులు సద్వినియోగం చేసుకొని తమ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వం మహిళల ఆర్థిక స్వావలంబనకు నిరంతరం తోడ్పాటు అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డిఓ బాల కృష్ణ, చెల్పూర్ మిల్లెట్ యూనిట్ నిర్వహణ సంగ సభ్యులు రజిత తదితరులు పాల్గొన్నారు.

# అందరూ ఎన్నికల నియమావళిని తూచా తప్పకుండా పాటించాలి

### ఎస్సై చైతన్య కిరణ్




**అక్షరవిజేత,రాయికోడ్ :** తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు 3 విడతలుగా జరగనున్న ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినందున ప్రజలందరూ కూడా 50 వేల రూపాయలు కన్నా ఎక్కువ డబ్బును వెంట తీసుకెళ్లొద్దు అని అంతకు మించి డబ్బులు,నగలు వంటి విలువైన వస్తువులు ఉంటే వాటికి సంబంధించిన పత్రాలు తమ దగ్గర పెట్టుకోవాలని, పత్రాలు లేని యెడల పోలీసుల తనిఖీలలో పట్టుబడితే వాటిని జప్తు చేయడం జరుగుతుందని,జప్తు చేసిన వాటిని సరైన ధ్రువపత్రాలు చూపించిన తర్వాత మాత్రమే వాటిని తీసుకోవడానికి వీలు ఉంటుందని బుధవారం రాయికోడ్ మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చైతన్య కిరణ్ తెలిపారు అలాగే ఎవరైనా కూడా ఎన్నికలు ముగిసే వరకు రాష్ట్ర ఎన్నికల సంఘం విధించిన నియమనిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ వాటికి అనుగుణంగా నడుచుకోవాలని, అభ్యర్థుల ప్రచారంలో భాగంగా ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యాఖ్యలు చేయడం, ఉపన్యాసాలు ఇవ్వడం,శాంతి భద్రతలకు భంగం కలిగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, అలాగే అందరూ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేల సహాయసహకారాలు అందించాలని కోరారు.

# ఏటా నవంబర్ 26న 'జాతీయ రాజ్యాంగ దినోత్సవం'

### పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం.





**అక్షర విజేత ఖమ్మం:-** భారత రాజ్యాంగం ఔన్నత్యాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అడిషనల్ డీసీపీ ఏఆర్ కుమారస్వామి అన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనల మేరకు బుధవారం ఖమ్మం పోలీస్ హెడ్ క్వాటర్స్ పరేడ్ గ్రౌండ్స్ లో ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ ప్రవేశిక సామూహిక పఠనాన్ని చేపట్టారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన తేదీకి గుర్తుగా ఏటా నవంబరు 26న 'జాతీయ రాజ్యాంగ దినోత్సవం'గా నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ఐ కామరాజు, శ్రీశైలం, సురేష్, సాంబశివరావు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కంటి పరీక్షలు, ఉచిత ఆపరేషన్లు

## సేవలో అగ్రగామి శ్రీ గణేష్ ఫౌండేషన్




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** సేవే పరమావదిగా శ్రీ గణేష్ ఫౌండేషన్ సాగుతోంది. గత దశబ్ద కాలంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి పేదలకు అండగా నిలిచారు. శ్రీ గణేష్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ సేవా కార్యక్రమాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయి. గడిచిన కొన్ని రోజులుగా నియోజక వర్గంలోని పలు వార్డుల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేదలకు వైద్యం అందించారు. అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. తాజాగా వార్డు 4 లో కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా ఆపరేషన్ కూడా చేయించారు. కాగా కాకగూడలోని కమ్యూనిటీ హాల్ లో ఈ నెల 27 న కళ్ళ అద్దాలు పంపిణీ చేస్టున్నట్లు శ్రీ గణేష్ ఫౌండేషన్ నిర్వాహకులు ముకుల్ ఒక ప్రకటన లో తెలిపారు.

# గంజాయి అక్రమ రవాణా కేసులో ఐదుగురు నిందితులకు 10 సంవత్సరాలు జైలు శిక్ష

**అక్షర విజేత ,గణపురం :** గంజాయి అక్రమ రవాణా కేసులో నేరం రుజువు కావడంతోనిందితులు ఐదుగురికి ఒక్కరికి 10 సంవత్సరాలు జైలు శిక్ష తో పాటు 100,000 లక్ష రూపాయలు జరిమానా విదిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ రమేష్ తీర్పు ఇచ్చారని ఎస్సై రేఖ అశోక్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఎస్ఐ తెలియజేస్తూ 20.12.2021 రోజున చెలుపూర్ నుండి హైదరాబాద్ కు కొంతమంది రెండు కార్లలో గంజాయి అక్రమంగా తరలిస్తున్నరనే సమాచారంతో అప్పటి ఎస్సై విధులు నిర్వహిస్తున్న గణపురం ఉదయ్ కిరణ్ తన సిబ్బందితో వెళ్లి గాందినగర్ క్రాస్ రోడ్ దగ్గర సాయంత్రం 6.30 గంటల సమయంలో వాహనాలు తనికీ చేస్తుండగా రెండు కార్లను తనికీ చేయగా రెండు కార్లలో నిషేదిత ఎండు గంజాయి ప్యాకెట్లు ఉండగా 405 కేజీల 43 గ్రాములు గంజాయి దొరకగా స్వాదీనం చేసుకొని, అక్రమంగా రవాణా చేస్తున్నా ఐదుగురు వ్యక్తులు 1) బానోత్ బాబుకుమార్ 2) దారావత్ మల్సూర్ 3) గోపు శ్రీధర్ రెడ్డి, 4) కొంరెడ్డి రవిందర్ రెడ్డి 5) అంగోత్ రాజేందర్ లను అప్పటి ఎస్సైఉదయ్ కిరణ్అదుపులోకి తీసుకొని పి.యస్ కు తరలించి రిపోర్టు ఇవ్వగా ఎస్హెచ్ఓ గా ఉన్న హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వర్ రావు కేసు నమోదు చేయగా అప్పటి చిట్యాల సీఐ పులి వెంకటి నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో చార్జ్షీట్ ఫైల్ చేసినారు. ప్రస్తుత ఘనపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సిహెచ్ కర్ణాకర్ రావు సూచనల మేరకు ప్రస్తుత ఎస్ఐ ఆర్ అశోక్ లైజన్ ఆఫీసర్ వెంకన్న ఆధ్వర్యంలో కోర్టు హెడ్ కానిస్టేబుల్ జె నర్సింహారెడ్డి డబ్ల్యూ పిసి . స్వేత పి ఎస్ ఘణపురం సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టగాపబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎదులాపురం శ్రీనివాస్ వాదనలు వినిపించగా నిందితులపై నేరం రుజువు అయినందున న్యాయమూర్తి పై శిక్షలను ఖరారు చేశారని ఎస్ఐ తెలిపారు.

# వివాహా మహొత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జాలే నరసింహారెడ్డి



**అక్షరవిజేత, దేవరకొండ :** నేరేడుగొమ్ము మండలంలోని పేర్వాల గ్రామానికీ చెందిన గంగాపురం జ్యోతి అంజయ్య కుమార్తె దీక్షిత గణేష్ ల పోలేపల్లి క్రాస్ రోడ్డు లోని ధనలక్ష్మి గార్డెన్ లో జరిగిన వివాహా మహొత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన మన ప్రియతమ నాయకులు జాలే నరసింహారెడ్డి పీసీసీ సభ్యుల చైర్మన్ ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పార్వతీ చందు నాయక్, మాజీ సర్పంచ్ అంజయ్య, ఇప్ప తిరుపతి రెడ్డి, కోరుట్ల వెంకన్న, మాజీ ఉప సర్పంచ్ యాదయ్య, బందేల తిరుపతయ్య, డీలర్ శంకర్, చాట్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిన్న పిల్లల ఆసుపత్రి ప్రారంభం



**అక్షర విజేత ఇల్లంతకుంట: :** మండల కేంద్రంలో అత్యాధునిక వైద్య పరికరాలతో చిన్న పిల్లలకు వైద్య సేవలు అందిస్తామని పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వీరేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో డాక్టర్ జగన్ మోహన్ రావు హాస్పిటల్ లో చిన్న పిల్లల ఆసుపత్రిని నూతనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎ. వీరేష్ మాట్లాడుతూ తమ ఆసుపత్రిలో అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 18 సంవత్సరాల వయస్సు వరకు అత్యాధునిక వైద్య పరికరాలతో వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిట్టీ కిషన్ రెడ్డి,మాజి ఎంపిపి అయిలయ్య యాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,సీనియర్ నాయకులు ఆనందరెడ్డి, గొడుగు నర్సయ్య, ఒగ్గు రమేష్,గజ్జెల రాజశేఖర్ గౌడ్,చల్ల నారాయణ, కమాటం రాములు, అంతగిరి వినయ్ కుమార్,బాల్ రాజ్, సాధుల్,కార్తీక్, బాబు సింగ్, కీసరి సుజాత, సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ కం సెలెక్షన్స్



**అక్షర విజేత ఇల్లంతకుంట :** జిల్లా కబడ్డీ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా వారి ఆధ్వర్యంలో సీనియర్ జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ కం సెలెక్షన్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెక్కపల్లి లో బుధవారం జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో ఉమెన్స్ విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గాలిపల్లి బాలికల జట్టు ప్రథమ స్థానంలో నిలిచారు. విజయం సాధించిన బాలికల జట్టు ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేకల పావని, అమ్మ ఆదర్శ కమిటి చైర్పసన్ బట్టు పద్మ శ్రీనివాస్, వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు సాన బాబు, ఈ తరం యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు గోవికారి నరేష్ ఎంద్ర సాయి గణేష్, సీనియర్ క్రీడాకారుడు కేశవేని శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, గ్రామస్థులు అభినందించారు.

# నత్తనడకగా సాగుతున్న కొనుగోలు కేంద్రాలు



**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియ నత్తనడకగా సాగుతుందంటూ రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిల్లులు అలాట్మెంట్ను సకాలంలో చేసి లారీలను అర్పించకపోవడం వల్ల సెంటర్లలో ధాన్యం పేరుకుపోతుందన్నారు. అకాల వర్షాలు పడే అవకాశం ఉండటంతో, ధాన్యం నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వెంటనే కొనుగోలు వేగవంతం చేసి, సెంటర్లలో ఉన్న ధాన్యాన్ని మిల్లులకు తరలించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. కొన్ని కొనుగోలు కేంద్రాల్లో గన్ని సంచుల కొరత ఉందని రైతులు తెలిపారు. గన్ని సంచుల కొరత లేకుండా చేసి దాన్యం కొనుగోలు సజావుగా సాగేందుకు అధికారులు చర్యలు చేసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# ప్రత్యేకతనిఖీ డాగ్ స్క్వాడ్ తో కలప దొంగలను పట్టుకున్నాం ు- ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ భూమేష్







## అక్రమంగా అడవులను నరికే కలప దొంగలను వదిలిపెట్టం

**అక్షరవిజేత,రాయికల్:** రాయికల్ మండలంబోర్నపెల్లి గ్రామ అటవీ ప్రాంతంలో కలప దొంగలు అక్రమంగా టేకు చెట్లను నరికి వేస్తున్నారని విషయం తెలుసుకొని ప్రత్యేక నిఘాతో దర్యాప్తులో భాగంగా డాగ్ స్క్వాడ్ ను తెప్పించి కలప దొంగలను పట్టుకున్నామని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ టి. భూమేష్ తెలిపారు. రాయికల్ రేంజ్అటవీ అధికారులు పత్రికా సమావేశంలో మాట్లాడుతూ రాయికల్ మండలం బోర్నపల్లి అటవీ ప్రాంతం లో దక్షిణ విభాగం కంపార్ట్మెంట్ నం: 517 చింతలూరు సెక్షన్ పరిధిలో గత మూడు రోజుల క్రితం కలప దొంగలు అక్రమంగా 6 టేకు చెట్లను నరికి వేయడం జరిగిందని, అదేవిధంగా 3 నెలల కిందట టేకు చెట్లను నరికి వేశారు ఒకే తరహాలో రెండు సంఘటనలు జరగడంపై స్పెషల్ కేసుగానమోదు చేసి అటవీశాఖ ప్రత్యేక నిఘా పెట్టి దర్యాప్తులో (స్పెషల్ ఇన్వెస్టిగేషన్) భాగంగా జన్నారం డివిజన్ రేంజ్ నుండి డాగ్ స్క్వాడ్ బృందం ను తెప్పించి టేకు చెట్లను నరికిన అటవీ ప్రాంతంలో ప్రత్యేక తనిఖీ నిర్వహిస్తుండగా డాగ్ స్క్వాడ్ బోర్నపల్లి గ్రామంలో ఇద్దరి వ్యక్తులను గుర్తించిందని వారిని అదుపులోకి తీసుకొని ప్రాథమికంగా విచారించగా ఆ వ్యక్తులను నిందితులుగా గుర్తించి వారిపై చట్టప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. అక్రమంగా అడవులను నరికిన టేకుకలపను దొంగలించిన డాగ్ స్క్వాడ్ సహాయంతో తనిఖీ చేసి కలప దొంగలను పట్టుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ టి. భూమేష్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ పద్మ, సెక్షన్ ఆఫీసర్ మల్లన్న, విజయ్ కుమార్, బీట్ ఆఫీసర్ రత్నాకర్ బేస్ క్యాంపు వాచర్ బాపూరావు పాల్గొన్నారు

# బషీరాబాద్ పోలీస్ స్టేషన్ సందర్శించిన డి.ఎస్.పి నర్సింగ్ యాదయ్య






**అక్షర విజేత, తాండూరు :** బషీరాబాద్ పోలీస్ స్టేషన్ ను బుధవారం తాండూరు డి.ఎస్.పి నర్సింగ్ యాదయ్య , తాండూరు రూరల్ సిఐ ప్రవీణ్ రెడ్డి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంలో ఎస్ఐ నుమాన్ అలీ డీఎస్పీకి సీఐ కి పూల బోకే అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల నియమావళి లో విధుల పట్ల శాంతి భద్రతలపై నిఘా ఎప్పటికప్పుడు పోలీస్ శాఖకు అందించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో ఎస్ఐ నుమాన్ అలీ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ లోక్య నాయక్, నర్సమ్మ, పిసి నాగేంద్ర, రమేష్, ఇతరులు పాల్గొన్నారు

# వైభవంగా కొర్విచెడ్ మల్లన్న బ్రహ్మోత్సవాలు

## భారీగా తరలి వచ్చిన భక్తజనం





**అక్షర విజేత, తాండూరు :** తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండలం కొర్విచెడ్ గ్రామ శివారిలో కొలువుదిరిన కొ మల్లన్న జాతర ఉత్సవాలు పల్లకి సేవ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కర్ణాటక రాష్ట్రం నుంచి తెలంగాణ ప్రాంతంలో వివిధ గ్రామాల నుండి మల్లన్న భక్తులు భారీగా చేరుకొని మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో కొర్విచెడ్ గ్రామం నుండి పల్లకి సేవ డోలు డప్పులు వాయిద్యంతో కేరింతలు కొట్టుకుంటూ మల్లన్న దేవాలయానికి చేరుకుని గుడి చుట్టూ ప్రదక్షిణాలు చేసి పూజారిచే నైవేద్యం చేయించారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, భీమయ్య, శ్రీనివాస్, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 75వ రాజ్యాంగ దినోత్సవం





**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాసి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి రాజ్యాంగం వర్ధిల్లాలి జ్ఞానం వర్ధిల్లాలి నినాదాలతో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. అంబేద్కర్ రాజ్యాంగం రాసి ఓటు హక్కు తో పాటు మహిళా హక్కులు విద్య కార్మిక ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్లు స్వేచ్ఛ సమాన హక్కులు ప్రపంచ దేశాలు ఆదర్శంగా తీసుకునే విధంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్ జడ్.పి.హెచ్.ఎస్ ప్రిన్సిపాల్ దేసు సతీష్ డీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు కండీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు కండె రవి ఓరుగంటి కృష్ణ బీఎస్పీ నియోజకవర్గ కన్వీనర్ మేకల ఓంకార డిటిఎఫ్ మండల అధ్యక్షులు చేరాల రాంబాబు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ డీలర్ ఇమ్మడి వెంకటేశ్వర్లు మామిళ్ళ మల్లికార్జున్ బొల్లం అరుణ చిలువేరు ఉదయాకర్ గంధం ఓదాకర్ ఆలూరి మొగిలి మార్క కొమురయ్య ఉపాధ్యాయులు పోతుగంటి శ్రీనివాస్ పరికి రమేష్ కందిమల్ల భరత్ పీడీ కొసరి సరిత నాయకులు యువత విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ సమానత్వం సామాజిక న్యాయం రాజ్యాంగ స్ఫూర్తి నవ భారతావని నిర్మాణం



**అక్షరవిజేత, రాయికల్ :** జగిత్యాల జిల్లా రాయికల్ పురపాలక సంఘ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డా:బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి, నివాళు లర్పిస్తూ రాజ్యాంగ దినోత్సవం ప్రతిజ్ఞ చేశారు . ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ టి. మనోహర్ గౌడ్ మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయానికి మూలాధారమైన భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని తెలిపారు. రాజ్యాంగ వారసత్వం, స్ఫూర్తిని కొనసాగిస్తూ, విలువలను కాపాడుతూ సమ్మిళిత, సుసంపన్నమైన ప్రగతిశీల భారతావని నిర్మాణం కోసం, భిన్నత్వంలో ఏకత్వాన్ని మరింత బలోపేతం చేస్తూ ప్రజాస్వామిక స్ఫూర్తితో మనమంతా ముందుకు నడుద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ మేనేజర్ బి. వెంకటి, కార్యాలయ సిబ్బంది మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# ఉప్పల్ కాలనీలో విస్తృతంగా పర్యటించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

## న్యూ భరత్ నగర్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడతా కార్పొరేటర్..







**అక్షర విజేత, ఉప్పల్ :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ మండలం ఉప్పల్ మున్సిపల్ న్యూ భరత్ నగర్ కాలనీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడతానని స్థానిక రజిత పరమేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం ఉప్పల్ డివిజన్ లోని న్యూ భరత్ నగర్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి అన్నారు. కాలనీలో వెంటనే రూ.19 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి కాలనీ వాసులతో కలిసి విస్తృతంగా పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ లో త్వరలోనే సీసీ రోడ్లను సైతం నిర్మాణం చేపడతామని అన్నారు. అభివృద్ధి పనులను చేపట్టి ఇతర అన్ని రకాలలో నెలకొన్న సమస్యలకు పరిష్కార మార్గం చూపిస్తాను అని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఈ వెనీల్ గౌడ్, ఏ ఈ రాజ్ కుమార్, శానిటేషన్ డి ఈ సాయి తరుణ్, న్యూ భరత్ నగర్ కాలనీ అధ్యక్షులు జాజుల నాగేశ్వర్ గౌడ్, కడిగా శేఖర్, ఉపాధ్యక్షులు మెట్టు కనకా రెడ్డి, సల్లా ప్రభాకర్ రెడ్డి, వేముల దుర్గారెడ్డి, జాయింట్ సెక్రెటరీ దోమకొండ నరసింహులు, ఆర్గనైజర్ సెక్రెటరీ కూశంగళ రవి ముదిరాజ్, హరి శంకర్, సుందర్ రావు, సోమాచారి, కల్చరల్ కార్యదర్శి విగ్రహాల శ్రీకాంత్ చారి, ఆలయ కమిటీ అధ్యక్షులు పగడాల వెంకటేష్ యాదవ్, పంగ నరసింహారెడ్డి, అన్నపురెడ్డి వెంకటరెడ్డి , వెంకటయ్య ,సురేష్ గౌడ్, నరసింహచారి, సుందర్ రావు, గౌరిశెట్టి చంద్రశేఖర్, మిశ్రీలాల్ గోండు, కైలా కృష్ణారెడ్డి, సల్ల ప్రతాప్ రెడ్డి, పూస నరసింహులు, న్యూ భరత్ నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డా. బి.ఆర్. అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే శ్రీగణేష్





**అక్షర్ విజేత, హైదరాబాద్ బ్యూరో:** రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ బుధవారం పికెట్ చౌరస్తాలోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు తెలిపారు. 1949 నవంబర్ 26వ తేదీన భారత పార్లమెంట్‌లో రాజ్యాంగం ఆమోదించబడిన చారిత్రక రోజు నేపథ్యంగా ప్రతి సంవత్సరం జరుపుకునే రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ దేశంలోని ప్రతి మతం, ప్రతి కులానికి సమాన హక్కులు కల్పించిన మహనీయ దార్శనికుడు డా.అంబేద్కర్ చూపిన మార్గం మనందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన ఆదర్శాలను అనుసరిస్తూ భావి భారత నిర్మాణంలో ప్రతి పౌరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముప్పిడి మధుకర్, సంకి రవీందర్, మారుతి గౌడ్, శేఖర్ ముదిరాజ్, సత్యనారాయణ, ఉత్తరయ్య, జమీల్, భాస్కర్, నరసింహ, గోవిందరాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీ గణేష్



**అక్షర్ విజేత, హైదరాబాద్ బ్యూరో :** తిరుమలగిరి మండలానికి చెందిన 27 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే శ్రీ గణేష్ బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తిరుమలగిరి తహసీల్దార్ బిక్షపతితో కలిసి అందజేశారు. చెక్కుల పంపిణీ అనంతరం ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ పేద కుటుంబాలు ఆడపిల్లల పెళ్లిళ్ల కోసం అప్పుల పాలవకుండా చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. వివాహం చేసే ప్రతి అర్హ కుటుంబానికి రూ.1,00,116 మంజూరు చేస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల మంజూరులో వేగం పెరిగిందని, ప్రజలు ఈ మార్పును గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆశీర్వాదం అందించాలని అన్నారు. ప్రతి పేద కుటుంబానికి సన్న బియ్యం అందజేసి వారి ఇళ్లలో ప్రతిరోజూ పండుగ వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే అన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ అందరూ పాటించాలి రాయికల్ ఎస్సై సి.హెచ్.సుధీర్ రావు

## విస్డం పాఠశాల విద్యార్థుల చే ట్రాఫిక్ నియమాలు, ప్రమాదాల పై అవగాహన ర్యాలీ

## అవగాహన ర్యాలీని ప్రారంభించిన ఎస్సై సుధీర్ రావు





**అక్షరవిజేత,రాయికల్:** రాయికల్ పట్టణానికి చెందిన విస్డం స్కూల్ 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థులు బుధవారం రోజు ట్రాఫిక్ నియమాలు, నిబంధనలు, ప్రమాదాల మీద రాయికల్ మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో భాగంగా విద్యార్థులు ట్రాఫిక్ సిగ్నల్స్,హెల్మెట్, సీట్ బెల్ట్, వాహనాల వేగం నియంత్రణ, జీబ్రా క్రాసింగ్,రోడ్డు మలుపులు, వంతెనలు వంటి సూచికల నమూనాలను తయారు చేసి కూడలి ల వద్ద ప్రదర్శించారు.రోడ్డు భద్రత, జాగ్రత్తలకు సంబందించిన నినాదాలను నినదిస్తూ ప్రజలను చైతన్య పరిచారు.విద్యార్థులు ట్రాఫిక్ పోలీస్, ద్విచక్ర వాహనాలు, కార్లు, మొబైల్,వంటి వేశధారణలు వేసి,అందరి చేత ట్రాఫిక్ నియమాల ప్రతిజ్ఞ చేయించారు.ఈ అవగాహన ఆ ర్యాలీని ప్రారంభించి కార్యక్రమానికి ముఖ్య అతిధి గా పాల్గొన్న రాయికల్ ఎస్.ఐ. సుధీర్ రావ్ మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ అందరూ పాటించాలని, విద్యార్థి దశలోనే పిల్లలకు ఇలాంటి చైతన్యవంతమైన కార్యక్రమాలను నిర్వహించే విధంగా వారిని ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహణ కు పోలీస్ శాఖ యొక్క సహకారం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతూ ఈరోజుల్లో నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు చూస్తుంటే టెక్నాలజీ పెరుగుతుందని సంతోషపడాలో,దాని వలలో పడి యువత వేగవంతమైన బైకులు, కార్లు, తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితులు అర్థం చేసుకోకుండా, వారిని బెదిరించి స్థోమతకు మించిన వాహనాలు కొనుగోలు చేయించి వాటిని అతివేగంగా నడిపి ఎంతో మంది వారి ప్రాణాలను కోల్పోతున్నారు,ఇంకొంత మంది ఎదుటివారి ప్రాణాలను తీస్తున్నారు. దానివలన ఎన్నో కుటుంబాలకు తీరని లోటు మిగులుతుందని అన్నారు. ఆక్సిడెంట్ అంటే ఒక వ్యక్తి కాకుండా ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు ట్రాఫిక్ నియమాల మీద అవగాహన కల్పిస్తూ,అతివేగంగా వాహనాలు నడిపే వారిమీద కఠిన చర్యలు తీసుకుని, లైసెన్స్ లేని యువతకు వాహనాలు ఇచ్చేవారి పై కేసులు నమోదు చేస్తే ఇలాంటి ప్రమాదాలను చాలా వరకు తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నివేదిత రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మహానగరంతోపాటు మహేశ్వరం అభివృద్ధి కిచ్చన్న గారి లక్ష్మా రెడ్డి



**అక్షర విజేత మహేశ్వరం :** పురపాలికల విలీనంతో సమగ్ర అభివృద్ధి పట్టణ ప్రణాళిక త్వరలో డివిజన్ల పునర్విభజన, సర్కిల్, జోనల్ ఆఫీసుల ఏర్పాటు కందుకూర్, మహేశ్వరం మండలాలకు ఫ్యూచర్ సిటీ మణిహారం నవంబర్ 26, 2008 ముంబై దాడుల మృతులకు నివాళి గ్రేటర్ హైదరాబాద్ లో మహేశ్వరం నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటీలు, రెండు కార్పొరేషన్లు విలీనం చేయటం హర్షనీయమని కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో మెట్రో నగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ లో శివారు గ్రామాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు కలపటం వల్ల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతాయని కేఎల్ఆర్ చెప్పారు. గతంలోనే చెప్పిన కె ఎల్ ఆర్, తుక్కుగూడ, జల్ పల్లి మున్సిపాలిటీలు, బడంగ్ పేట, మీర్పేట్ కార్పొరేషన్లను గ్రేటర్ లో విలీనం చేయనున్నట్లు కాంగ్రెస్ శ్రేణులకు కొద్ది నెలల క్రితమే సంకేతం ఇచ్చారు. ఇప్పుడు అదే నిజం అయింది. ఓ ఆర్ ఆర్ లోపల ఉన్న 27 పురపాలికలను జిహెచ్ఎంసి లో అంతర్భాగం చేయటం వల్ల పట్టణ ప్రణాళిక ద్వారా అభివృద్ధి ఫలాలు అందరికీ సమానంగా అందుతాయని లక్ష్మారెడ్డి, తెలిపారు. కందుకూరు, మహేశ్వరం మండలాలకు ఫ్యూచర్ సిటీ మణిహారంగా నిలవనుందని ఆనందం వ్యక్తం చేశారు. గ్రేటర్ హైదరాబాద్ శివారు మున్సిపాలిటీల విలీనంతో మినీ తెలంగాణగా మారనుంది. త్వరలోనే డివిజన్ల పునర్విభజన జరిగితే జనాభా ప్రతిపాదికన, దామాషా ప్రకారం రిజర్వేషన్లు, సీట్ల కేటాయింపు ఉంటుందని కిచ్చెన్న ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలోనే అతిపెద్ద మహానగరంగా గ్రేటర్ హైదరాబాద్ కీర్తికెక్కనుంది. విస్తరణతో దాదాపు 2 కోట్ల జనాభాకు పాలన సౌలభ్యం, నగరవాసులకు మెరుగైన మౌలిక వసతుల కల్పన జరుగుతుందని కెఎల్ఆర్,అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ సమగ్ర అభివృద్ధి ప్రణాళికతో విలీన పురపాలకలు శరవేగంగా అభివృద్ధి దిశలో పయనిస్తాయని తెలిపారు. 2008 నవంబర్ 26 ముంబై దాడుల్లో 166 మంది అసువులుబాయగా... అనేక మంది గాయపడ్డారు. మృతి చెందిన వారికి నివాళి అర్పించారు, నాటి మారణహోమానికి సరిగ్గా నేటికి 17ఏళ్లు పూర్తయింది. కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి,


# నేను పోపు పెడితే..



**రమాయణం**

మా ఊళ్లో వంట అయ్యగార్ల ఇళ్లు పెద్దగా లేవు. ఉన్న ఒకటి రెండు ఇళ్లల్లో మగవాళ్లు చదువుకొని ఉద్యోగాలు చేసేవాళ్లు లేదా వైష్ణవ ఆలయాల్లో పూజారులుగా ఉండేవాళ్లు. వాళ్లకు వ్యవసాయ భూములూ, మంచి ఇళ్లూ ఉండడంతో బయటివాళ్ల కోసం వంటలు చేయాల్సిన అవసరం ఉండేది కాదు. బమ్మెరలో ఎప్పుడూ వంటకూ, టిఫిన్లు చేయడానికి కూడా అయ్యవాళ్లు ఉండేవారు. ఆడవాళ్లకు పెద్దగా పని ఉండేది కాదు.నాన్నమ్మ వాళ్ల ఊరు కూనూరులో అయిదారు అయ్యగార్ల ఇళ్లు ఉండేవి. అయ్యగార్లంటే మరివలో కాదు, తమిళనాడులో అయ్యంగార్లనే ఇక్కడలా అంటారని అమ్మ చెప్పింది. రామానుజాచార్య ప్రభావం వల్ల వైష్ణవం వ్యాపించి శ్రీరంగం, తిరుమల, భద్రాచలం, యాదగిరి గుట్ట లాంటి వైష్ణవ క్షేత్రాల్లో రామానుజ సంప్రదాయంలోనే ఆరాధనలు, పర్వదినాలు జరిపేవారు. ఈ అయ్యగార్లలో కొందరు పూజారులుగా, మరి కొంతమంది వంటలవాళ్లుగా ఉండేవారు. వీళ్లలో చాలా మంది కనీసం రోజూ తిండి దొరకడమే కష్టంగా గడిపేవాళ్లు. పేరుకే గొప్ప కులం కానీ .. చాలామందికి లాగానే వాళ్లకు ఎలాంటి ఆదాయమూ లేకపోయేది. గూనపెంకుల పాత ఇళ్లు, ఎవరైనా వస్తే, బియ్యమో ఇస్తే వాటికి జతగా పెరట్లో కాసిన ఆకుకూరలో, పాదులకు కాసిన కాయగూరలో వండుకుని తినేవారు. మా నాయనమ్మకు వంట చేయడం అంటే ఇష్టం ఉండేది కాదు. మిగతా పనులు ఎన్నైనా చేసేది గానీ వంటంటే చిరాకు. 'రోజూ ఎవరన్న ఒండితే.. వాండ్ల కాళ్లు కడిగి నెత్తిల జల్లుకుంట' అనేది. అయితే.. ఆమెకు ఎప్పుడూ వంటకు ఓ అయ్యగారో, అమ్మగారో ఉండేవాళ్లు. ఎప్పుడైనా వాళ్లల్లో ఎవరు లేకపోయినా ఆమె తెగ చిరాకుపడిపోయేది. అయ్యగార్ల కుటుంబాల్లో అందమ్మ గారు, భట్టర్ లక్ష్మయ్య గార్లది ఒక కుటుంబం. అందమ్మగారు రెండు మూడు రోజులకోసారి పొద్దున్నే ఇంటికి వచ్చి నాయనమ్మ దగ్గర చాయ్ తాగి, ఊరి మీద ముచ్చట్లన్నీ చెప్పేది. చూస్తూ ఉండగానే వడకొంత అయ్యేది. అప్పుడు అందమ్మగారు 'బియ్యం ఎక్కువున్నయా దొరసాని! ఎసరు గిన్నె ఎక్కువున్నది?! ఏం ఒండాలె?!' అని అడిగేది. మా నాయనమ్మ లోపల్లోపల ఎగిరి గంతేసేది, 'ఏమో! ఎందుకు తియ్యమ్మ , నేను ఒండుకుంట' అనేది. 'అయ్యొ, గదేందమ్మ ! నేను ఒండంగ మీరు ఒండుకుంట ఏంది?! ఏందో మాట్లాడుకుంట ఉంటె వడకొందాయె. ఇంత ఒండి మీకింత పెడ్త' అనేది. మా నాయనమ్మకు కావాల్సింది కూడా అదే! సాయంత్రం దాకా ఉండి అప్పుడు కూడా చాయ్ తాగి 'గిన్ని పెసళ్లు పెట్టరాదమ్మా 'శో% పండినట్లున్నయి గదా! గా అనిగెపు కాయ ఒకటిస్తె ఒండుకుంటం' అని ఎన్నో నిత్యావసర వస్తువుల్ని పట్టుకపోయేది. నాయనమ్మ కూడా 'పాపం, ఏదో అడుగుతున్నది. ఇస్తె ఏం బాయె' అంటా తాత్యక్కకు తెలియకుండా ఇంట్లో ఉన్న ధాన్యమో, కూరగాయలో, ఏదైనా వస్తువులో ఇస్తూ ఉండేది. ఆ విధంగా నెలలో సగం రోజులు అందమ్మ గారు రావడం, వంటలు చేయడం జరిగేది. ఆ తరువాత కొన్నాళ్లకు అందమ్మ గారు, ఆమె భర్త మా ఊరి మీదుగా ఏదో ఊరికి వెళ్తున్నో, వస్తూనో మా ఇంటికి వచ్చేవాళ్లు. అలా వచ్చినవాళ్లు వారం, పది రోజులు ఉండటం ఒక్కోసారి నెలకు పైగా ఉండటం మాకు అలవాటయిపోయింది. ఒక్కోసారి లక్ష్మయ్య గారూ, మరోసారి అందమ్మ గారూ ఒక్కరే వచ్చేవారు. అయితే ఇద్దరూ వచ్చినప్పుడే ఉండేది అసలు కథ. వాళ్లిద్దరికీ క్షణం పడేది కాదు. ఏదో చిన్న విషయం మీద మొదలై ఒకళ్లనొకళ్లు తిట్టుకునేవాళ్లు.'మీ ఇంట్లనే గింత, మీ వంశమే గింత! గయ్యాళి కొంపనించి పిల్ల ఒచ్చిన్నా మా ఓడ్ల ఇనలే!' అనేవాడాయన. 'ఆఁ, సక్కన్దదో పిల్లనిచ్చిన్రు! ఏండ్లు ఒచ్చి ముదిరిపోతె మీ నాయనమ్మ మా ఓడ్లను బతిలాడితె ఏదో పోనియ్యని ఇచ్చిన్రు. నాకంటె ఏడేండ్లు పెద్ద. కోతి మూతి మొకపోనికి ఎవరిస్తరు?! నా కుతికె కోసిన్రు!' అని ఆవిడ మొదలుపెట్టేది. 'నీ బొంద! మీ నాయినకు ఆడి సంతాన, పెండ్లండ్లు జెయ్యలేక తిప్పలబడుతుంటె ఏదో మర్యాద, పెద్ద మనిషి, ఇల్లు దొసుకొని ఒచ్చిందని చేసుకున్న. గింతపాటి ఎత్తు పండ్ల రంథ మాకు దొరకక పోవునా?!' అనేవాడు అయ్యగారు ఉక్రోషంగా. దాంతో గొడవ ఇక పరాకాష్ఠకు చేరుకునేది. ఆయన తోడబుట్టిన వాళ్లు, తల్లిదండ్రులు, పూర్వీకులు కూడా ఆవిడ తాలూకా తిట్ల నుండి తప్పించుకోలేక పోయేవారు. ఆయనా అంతే కాకపోతే ఆమెను మాత్రమే తిట్టేవాడు. ఈ లోగా అమ్మ ఇద్దరికీ రెండోసారి చాయ్ ఇచ్చి 'ఏమి లొల్లి ?! అందరు ఇంటున్నరు, ఇగ బందియుండి. అయ్యగారూ! మీరన్న ఊరుకోండి!' అనగానే గొడవ ఆపేసేవారు. కాసేపటికి ఆయనే తొందరగా స్నానం చేసి 'ఇగ ఏం ఒండాల్నో చెప్పండమ్మా!' అమ్మతో అని, వంట మొదలుపెడుతూ 'గా కూరగాయలన్న కోసియ్య రాదూ, జిడ్డు తీరుగ కూచోకపోతె! స్నానం (స్నానం) లేదు, ఏమి లేదు, నీకైతె నెద చాదస్తం (ఛద్దకం) అయ్యింది' అని భార్యను అనేవాడు. ఇక మళ్లీ గొడవ మొదలయ్యేది. 'ఉడుకుడుకు నీళ్లన్ని నువ్వే చేస్తివి, నేనెప్పుడు జెయ్యాలె?! అయినా నేను ఒండత తియ్యి. నువ్వు ఇంతకను కూరగాయలను గొయ్యి. అయినా, నేను జేసినంత బాగ నువ్వు జేస్తవా ఒంట! గా తోటకూర తెంపు, బొగ్గుల పొయ్యి మీద పప్పేస్తె, చామగడ్డ అంటు పులుసు జేసి, దోసకాయ తొక్కు నూరత. ఏంతల బతిరి?! నేను పోపు పెట్టినంటె ఊరంత గుప్పుమనాలె!' అనేది అందమ్మగారు. 'నీ పాడె ఒంట ఒండినవు తియ్యి!' అంటూ ఆయన విసుక్కుని ఇప్పటి వాళ్లు మాటిమాటికి డియర్, డార్లింగ్ అనే పదాలు వాడినట్లుగా 'నీ బొంద, నీ పాడె' అంటూ ఆమెను తిట్టేవాడు. అది మరో ఇరాన్, ఇరాక్ యుద్ధంలా అలా సాగుతూనే ఉండేది. వాళ్లిద్దరూ సామరస్యంగా నవ్వుకుంటూ మాట్లాడుకోవడం నేనెప్పుడూ చూడలేదు. వీళ్లు భార్యాభర్తలా, శత్రువులా అనిపించేది. ఏమైతేనేమి చెప్పాలి, ఇద్దరూ బాగా వంట చేసేవాళ్లు!! ఆ రుచి ఇప్పటికీ మర్చిపోలేను!!

# అవును నాగలి కూడా కవిత్వాయుధమే..!




కొమ్మవరపు విల్సన్‌రావు రాసిన 'నాగలి కూడా ఆయుధమే' కవిత్వ సంపుటి కోసం రాసి న ముందుమాటలో ఆచార్య కొలకలూరి ఇనాక్ 'కవి తనను తాను గుర్తెరగడమే కవిత్వం' అంటా రు. తనను తాను ప్రేమించుకోలేని వాడు ఎదుటివాళ్లను ప్రేమించలేడన్నట్టు.. కవి అన్నవాడు ఎల్లవేళా ఉంటూ సామాజిక మార్పులను, స్థితిగతులను పరిశీలిస్తూ, అందులో జరిగే సంఘటనలను తన కవిత్వంలో ప్రతిబింబిస్తూ పాఠకులను ఆలోచింపజేయాలి. అలాంటి కవిత్వం రాయాలంటే సదరు కవి ఎంతో నిబద్ధతకలవాడై ఉండాలి. సరిగ్గా అలాంటి నిబద్ధత కలిగి కవిత్వాన్ని శ్వాసిస్తూ కవిత్వమే జీవితంగా జీవిస్తున్న కొద్దిమంది సమ్మాదక తెలుగు కవుల్లో విల్సన్‌రావు ఒకరని 'న్యాయనిర్ణేతవు నీవే' నుండి 'దేవుడు తప్పిపోయాడు', 'నాగలి కూడా ఆయుధమే' వరకు ఆయన కవిత్వాన్ని పరిశీలిస్తే అర్థమవుతుంది. 'నాగలి కూడా ఆయుధమే' కవితల్లోకి వెళ్తే ఒక్కో కవిత ఒక్కో అనుభూతిని పాఠకుని స్థాయిని బట్టి అందిస్తున్నదని చెప్పవచ్చు. ఈ సంపుటిలో కవితలన్నీ దేనికదే అద్భుతమైనవన్నట్టు, ఎక్కడ కూడా అవసరం లేని పదాలను వాడినట్లు అనిపించదు. చిన్న చిన్న కవితల్లోనూ విశ్వజనీన విషయాలను అలవోకగా కవిత్వం చేశారు కవి విల్సన్. కవిత్వం అంటే ఏమిటి? కవిత్వం ఎలా ఉండాలి? కవిత్వంలో సృజన కళ గురించి ఇతర కవులు తమ కవిత్వాన్ని పదును పెట్టుకోవడానికి అవసరమైన కవితా సామాగ్రిని తన కవిత్వం ద్వారా అందిస్తారు. కవుల కవిత్వం కష్టజీవుల చెక్కిళ్లమీంచి జారే కన్నీళ్లను తుడిచి నవ్వుల పరిమళం అద్దుతూ సాంత్వన ఇవ్వాలంటూ.. జీవితం పట్ల భరోసానిచ్చే కవిత్వం ఎలా ఉండాలో డిఫైన్ చేస్తాడు. ఇద్దరు కలిసి కలబోసుకున్న కవి సమయాల్ని ఈ కవితలో ఇలా తలపోస్తాడు. 'ఈ నదీరాతిరి నక్షత్ర జలపాత హోరులో/ నువ్వు నా కన్నీటి కథను కడుతున్నప్పుడు/ నాలో స్వప్న కన్నీటి చెమ్మకోసం/ నువ్వు ఎదురుచూస్తున్నట్టు కలకంటున్నాను' అం టూ.. తన జీవితాన్ని కవిత్వంలో ఎంతో భరోసానిచ్చి, అతిసున్నితంగా గుండెలోతుల్లోనుండి తడిమి వ్యక్తం చేస్తారు. వ్యాకరణాన్ని సైతం కవితా జలపాతాల్లో మునిగితేలుతూ తమ స్నేహితత్వాన్ని అజరామరం చేసే కవితనొక్కటి రాస్తాని ఆ జ్ఞాపకాల్ని నెమరేసుకుంటాడు. ఇంత విలక్షణమైన కవిత్వనాగలితో సాహితీ సేద్యం చేస్తూ కవిత్వప్రేమికుల హృదయాల్లో నిలిచిపోయే కవిత్వాన్ని రాస్తున్న విల్సన్‌రావు ఇంకా తన కవిత్వ సృజనకు పదును పెడుతూ, అద్భుతమైన కవిత్వ సంపుటాలను వెలువరించాలి.

# అరుంధతి ఆస్పత్రిలో ఉచిత వైద్యసేవలను పరిశీలించిన మల్కాజ్గిరి నాయకులు





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మల్కాజ్గిరి నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు దుండిగల్‌లోని అరుంధతి ఆస్పత్రిని సందర్శించారు. ఆస్పత్రిలో పూర్తిగా ఉచితంగా అందిస్తున్న నాణ్యమైన వైద్య సేవలు, ఆధునిక వైద్య సదుపాయాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు ఈ సేవలను వినియోగించుకుంటున్న తీరు నాయకులను ఆకట్టుకుంది. పేద ప్రజలకు అత్యాధునిక వైద్యసేవలను పూర్తిగా ఉచితంగా అందించడం అరుంధతి ఆస్పత్రి ప్రత్యేకతగా ఉందని నాయకులు అభిప్రాయపడ్డారు. మల్కాజ్గిరి ప్రజలు ఈ సేవలను మరింతగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బద్ధం పరుశురాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా బొంగుండేశ్వర విగ్రహా అవిష్కరణ





**అక్షరవిజేత,రాయికోడ్ :** మండలంలోని కుస్నూర్ గ్రామంలో గొల్ల కురుమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహాత్మా బొంగుండేశ్వర విగ్రహాన్ని బుధవారం కురుమ సంఘం పెద్దలతో కలిసి అక్కమాదేవి ఆశ్రమ పీఠాధిపతి చిన్న మల్లికార్జున స్వామీజీ పూజాకార్యక్రమాలు చేసి ఆవిష్కరించడం జరిగింది, ముందుగా డోలు వాయిద్యాల నడుమ గొల్ల బీర్ల కళాకారుల నృత్యాలు, విన్యాసాలతో బోనాలతో పురవీధులగుండా ఊరేగింపు నిర్వహించి మహిళలు బోనాలను సమర్పించారు, అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పీఠాధిపతి చిన్న మల్లికార్జున స్వామీజీ మాట్లాడుతూ మహాత్మా బొంగుండేశ్వర చరిత్ర గురించి వివరిస్తూ అందరూ కూడా మన ధర్మాన్ని పాటిస్తూ భక్తి మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.

# ఈ ఆహారాలను తింటే చాలు రక్తం కడిగేసినట్లు క్లీన్ అవుతుంది



మన శరీరానికి రక్తం ఇంధనం లాంటిదని చెప్పవచ్చు. ఇది అనేక రకాల పోషకాలను శరీరంలోని కణాలకు, అవయవాలకు సరఫరా చేస్తుంది. అలాగే ఆక్సిజన్‌ను రవాణా చేస్తుంది. దీంతో శరీర అవయవాలకు ఎప్పటికప్పుడు శక్తి, పోషణ లభిస్తాయి. అలాగే ఆయా అవయవాల్లో పేరుకుపోయే వ్యర్థాలను రక్తం బయటకు తీసుకు వస్తుంది. అందువల్ల రక్తం చాలా శుభ్రంగా ఉండాలి. రక్తంలో గ్లూకోజ్ లేదా కొవ్వులు, ఇతర పోషకాలు సరైన స్థాయిలో ఉండాలి. వ్యర్థాలు కూడా పేరుకుపోకూడదు. అందుకు గాను రక్తాన్ని శుభ్రం చేసుకోవాల్సి ఉంటుంది. దీంతో వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ఇక పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల రక్తశుద్ధి జరుగుతుంది. రక్తం శుభ్రంగా మారి రోగాల నుంచి బయట పడతాము. ఇక రక్తం శుద్ధి అవ్వాలంటే అందుకు తీసుకోవాల్సిన ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**వెల్లుల్లి..**

కొందరు రోజుకు తగినన్ని నీళ్లను తాగరు. దీంతో రక్తంలో వ్యర్థాలు పేరుకుపోతాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. రక్తం శుభ్రంగా ఉండాలన్నా, అందులోని వ్యర్థాలు బయటకు ఎప్పటికప్పుడు పోవాలన్నా నీళ్లను రోజూ తగిన మోతాదులో తాగాల్సి ఉంటుంది. అలాగే కిడ్నీలు కూడా ఆరోగ్యంగా ఉంటాయి. ఇక రక్త శుద్ధి జరగాలంటే రోజూ ఉదయం పచ్చి వెల్లుల్లి రెబ్బలను నేరుగా అలాగే తింటుండాలి. ఇవి ఘాటుగా ఉంటాయి కనుక చాలా మంది తినలేరు. అయితే వెల్లుల్లిని తేనెతో కలిపి తినవచ్చు. దీంతో కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. రక్తంలో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు పోతాయి. కనుక వెల్లుల్లిని రోజూ ఆహారంలో భాగం చేసుకోవాలి. అలాగే రోజూ భోజనం చేసిన అనంతరం చిన్న బెల్లం ముక్కను తినడం వల్ల కూడా రక్తం శుద్ధి అవుతుంది. శరీరంలో రక్త సరఫరా పెరుగుతుంది. బీపీ నియంత్రణలోకి వస్తుంది.

**పసుపు..**

పసుపును మనం నిత్యం వంటల్లో ఉపయోగిస్తుంటాం. పసుపు కూడా రక్తాన్ని శుద్ధి చేయడంలో అద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రక్తాన్ని శుద్ధి చేస్తాయి. రోజూ పసుపు టీ తాగవచ్చు. లేదా రాత్రి పూట పాలలో పసుపు కలిపి తాగినా కూడా మేలు జరుగుతుంది. అదేవిధంగా నిమ్మరసం కూడా ఎంతగానో ఉపయోగపడుతుంది. నిమ్మరసం సేవిస్తుంటే కేవలం రక్తం శుద్ధి జరగడమే కాదు లివర్, శరీరం కూడా శుభ్రంగా మారుతాయి. వ్యర్థాలు సులభంగా బయటకు పోతాయి. కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే యాపిల్స్‌ను కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. ఇవి కూడా రక్తాన్ని క్లీన్ చేయగలవు. రక్తం తయారయ్యేలా చేస్తాయి. దీంతో రక్తహీనత నుంచి బయట పడవచ్చు.

## గ్రీన్ టీ లేదా బ్లాక్ టీ.. ఎందులో ఎక్కువ పోషకాలు ఉంటాయి.. దేన్ని తాగితే మనకు మేలు జరుగుతుంది..?



ఆరోగ్యంగా ఉండేందుకు రోజూ గ్రీన్ టీ తాగాలని వైద్యులు చెబుతుంటారు. అలాగే బ్లాక్ టీని కూడా తాగాలని సూచిస్తుంటారు. గ్రీన్ టీ, బ్లాక్ టీని వేర్వేరుగా తయారు చేస్తారు. వీటి తయారీకి ఉపయోగించే టీ ఆకులు కూడా వేరేగా ఉంటాయి. అయితే కొందరు గ్రీన్ టీని తాగమని చెబితే, కొందరు బ్లాక్ టీ మంచిదని అంటారు. మరి వాస్తవానికి ఈ రెండు టీలలో దేన్ని తాగాల్సి ఉంటుంది..? ఏ టీలో ఎక్కువ పోషకాలు ఉంటాయి..? ఏ టీని రోజూ తాగితే మనం ఆరోగ్యంగా ఉండవచ్చు..? అని చాలా మందికి సందేహాలు కలుగుతుంటాయి. వీటికి వైద్యులు సమాధానాలు చెబుతున్నారు. గ్రీన్ టీ, బ్లాక్ టీ రెండింటికి సంబంధించి తేయాకులను కూడా %ఝఎవశ్రీశ్రీఖ ం౹అవఅంఱం% అనే మొక్క నుంచి సేకరిస్తారు. కానీ ఈ ఆకులను వేర్వేరుగా ప్రాసెస్ చేస్తారు. దీంతో గ్రీన్ టీ, సాధారణ టీ రెడీ అవుతాయి. గ్రీన్ టీ గా తయారు అయ్యే ఆకులు కాస్త తక్కువ ప్రాసెస్ చేయబడతాయి. సాధారణ టీ గా మారే ఆకులను ఎక్కువగా ప్రాసెస్ చేస్తారు. వీటిని పొడిగా మారుస్తారు. అనంతరం దీంతో బ్లాక్ టీ తయారు చేసుకోవాల్సి ఉంటుంది. ఆకులను ఉడికించగా తయారు అయ్యే ఆకులను గ్రీన్ టీ ఆకులుగా వ్యవహరిస్తారు. కానీ %ఝఎవశ్రీశ్రీఖ ం౹అవఅ-ంఱం% ఆకులను పొడి చేసి పులియ బెట్టడం ద్వారా సాధారణ టీ పొడిని తయారు చేస్తారు. కనుక గ్రీన్ టీ, సాధారణ టీ తయారీ వేరుగా ఉంటుంది. అయితే ఈ రెండు టీలు మనకు దాదాపుగా ఒకేలాంటి లాభాలను అందిస్తాయి. కానీ పోషకాలు మాత్రం భిన్నంగా ఉంటాయి. ఈ రెండు టీలలోనూ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. గ్రీన్ టీలో కాటెకిన్స్ అని పిలవబడే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. అలాగే బ్లాక్ టీలో థియా ఫ్లేవిన్స్, థియారుబిజిన్స్ అని పిలవబడే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి భిన్న రకాల ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. గ్రీన్ టీని సేవించడం వల్ల కెఫీన్ చాలా తక్కువగా లభిస్తుంది. కానీ బ్లాక్ టీలో కెఫీన్ అధికంగా ఉంటుంది. గ్రీన్ టీ కాస్త చేదుగా, వగరుగా ఉంటే, బ్లాక్ టీ పులిసిన రుచిని కలిగి ఉంటుంది.


క్యాన్సర్లు రాకుండా..

గ్రీన్ టీని సేవించడం వల్ల మనకు శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయి. ముఖ్యంగా గ్రీన్ టీని తాగితే ఈజీసీజీ అనే సమ్మేళనం లభిస్తుంది. ఇది చాలా శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. మన శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగించి వాపులను తగ్గిస్తుంది. క్యాన్సర్ కణాలను నాశనం చేస్తుంది. దీని వల్ల బ్రెస్ట్, ప్రోస్టేట్, కోలన్ వంటి క్యాన్సర్లు రాకుండా నివారించవచ్చు. ఇక బ్లాక్ టీలో టీ పొడి ప్రాసెసింగ్‌కు గురవుతుంది కనుక చాలా వరకు ఈజీసీజీ నశిస్తుంది. అయినప్పటికీ పలు ఇతర యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఈజీసీజీ లాంటి లాభాలనే అందిస్తాయి. కానీ చాలా తక్కువ శక్తివంతమైనవి. కనుక క్యాన్సర్లకు అడ్డుకట్ట వేయడంలో బ్లాక్ టీ కన్నా గ్రీన్ టీ ఎంతో మెరుగ్గా పనిచేస్తుంది. ఇక ఈ రెండు టీలు గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని తాగడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

దేన్ని తాగాలి..?

ఇక బ్లాక్ టీని సేవిస్తే శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. ఉత్సాహంగా ఉంటారు. యాక్టివ్‌గా పనిచేస్తారు. ఈ విషయంలో గ్రీన్ టీ కన్నా బ్లాక్ టీ ఎంతో మెరుగ్గా పనిచేస్తుంది. అయితే మనస్సు ప్రశాంతంగా మారాలంటే మాత్రం గ్రీన్ టీని సేవించాల్సి ఉంటుంది. ఇక అధిక బరువును తగ్గించడంలో బ్లాక్ టీ కన్నా గ్రీన్ టీ ఎంతో ఉత్తమంగా పనిచేస్తుంది. గ్రీన్ టీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మెటబాలిజంను పెంచుతాయి. దీంతో క్యాలరీలు ఖర్చయి కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. అలాగే ఈ రెండు టీలను తాగడం వల్ల జీర్ణ వ్యవస్థకు ఎంతో మేలు జరుగుతుంది. ఇవి ప్రీ బయోటిక్ ఆహారాలుగా పనిచేస్తాయి. అందువల్ల వీటిని తాగితే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. అయితే ఆరోగ్యంగా ఉండేందుకు ఈ రెండు రకాల టీలలో దేన్ని తాగాలి.. అంటే.. రెండింటినీ తాగాలని వైద్యులు చెబుతున్నారు. ఉదయం బ్లాక్ టీని, సాయంత్రం గ్రీన్ టీని ఒక కప్పు మోతాదు చొప్పున తాగుతుంటే ఎంతో మేలు జరుగుతుందని అంటున్నారు. రెండు రకాల టీలను సేవించడం వల్ల అన్ని లాభాలను పొందవచ్చని అంటున్నారు.

## అలా చెప్పి ఉంటే మేం పారిపోయేవాళ్లం.. జీ20 సదస్సు నిర్వహణపై మోదీతో రమఫోసా



జొహన్నెస్‌బర్గ్: జీ20 సదస్సు నిర్వహణపై దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల దక్షిణాఫ్రికాలోని జొహన్నెస్‌బర్గ్‌లో రెండు రోజుల పాటు జీ20 సమావేశాలు జరిగిన విషయం తెలిసిందే. ఆఫ్రికా ఖండంలో ఈ సదస్సు జరగడం ఇదే మొదటిసారి. ఈ సమావేశానికి ప్రధాని మోదీ హాజరైన విషయం తెలిసిందే. ఆదివారం భారత్, దక్షిణాఫ్రికా నేతలు ద్వైపాక్షిక చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా రమఫోసా మాట్లాడుతూ.. జీ20 శిఖరాగ్ర సమావేశాల నిర్వహణలో భారత్ అందించిన మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇది ఇంత కష్టమైన పని అని చెప్పి ఉంటే.. ముందే పారిపోయేవాళ్లమని సరదాగా వ్యాఖ్యానించారు. సదస్సు నిర్వహణ విషయంలో భారత్ నుంచి చాలా నేర్చుకున్నామని తెలిపారు. భారత్ జీ20 సదస్సు ప్రాంగణం చాలా గొప్పగా ఉందని, తమ వేదిక చాలా చిన్నదని చెప్పారు. అయితే, ఇటువంటి వేదికలే ఎల్లప్పుడూ అందంగా ఉంటాయని ప్రధాని మోదీ స్పందించారు. 2023, సెప్టెంబర్‌లో 18వ జీ20 సదస్సును ఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన విషయం తెలిసిందే. భద్రతా మండలిలో సంస్కరణలు చేయాల్సిందే.. మోదీ కాగా, ఉగ్రవాదులకు, మాదకద్రవ్యాలకు మధ్యనున్న సంబంధాలకు అడ్డుకట్ట వేద్దామని ప్రధాని మోదీ పిలుపునిచ్చిన్నారు. భారత్, బ్రెజిల్, దక్షిణాఫ్రికాతో కూడిన ఇబ్సా డిజిటల్ ఇన్నోవేషన్ అలయన్స్ ఏర్పాటును ప్రతిపాదించారు. కృత్రిమ మేధ (ఏఐ) దుర్వినియోగాన్ని నిరోధించేందుకు ప్రపంచం సామూహికంగా ఓ అంగీకారానికి రావాలన్నారు. ముఖ్యమైన సాంకేతిక పరిజ్ఞానం మానవుని కేంద్రంగా ఉండాలని, ఆర్థిక కేంద్రంగా ఉండకూడదని హెచ్చరించారు. అదేవిధంగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సంస్కరణలు ఇక ఎంత మాత్రం ఓ ఎంపిక కాదని, అవసరమని చెప్పారు. అంతర్జాతీయ పాలనా వ్యవస్థలకు ఈ సందేశాన్ని భారత్-బ్రెజిల్-దక్షిణాఫ్రికా త్రయం పంపించాలన్నారు.

### జీ20 సదస్సులో మరో వివాదం

జీ20 సదస్సులో మరో వివాదం చోటుచేసుకున్నది. ఆదివారం సాయంత్రం శిఖరాగ్ర సమావేశాలు ముగిశాయి. ఈ సందర్భంగా తదుపరి జీ-20 సదస్సు నిర్వహించే దేశానికిచ్చే అధ్యక్ష బాధ్యతలు ఇవ్వడానికి దక్షిణాఫ్రికా నిరాకరించింది. తమ దేశాధ్యక్షుడు అధ్యక్ష బాధ్యతలను అమెరికా అధికారికి అప్పగించబోరని సౌతాఫ్రికా విదేశాంగ మంత్రి స్పష్టం చేశారు. అమెరికా జీ20లో మెంబర్ వారు ఈ శిఖరాగ్ర సదస్సును రిప్రెజెంట్ చేయాలంటే ఏవరినైనా సరైన హోదా గల వ్యక్తిని తమ దేశానికి పంపాలని తెలిపారు. వారు దేశాధ్యక్షుడైనా లేదా మంత్రి అయినా, ప్రభుత్వం నియమించిన ప్రత్యేక రాయబారి అయినా కావచ్చని వెల్లడించారు. లేకపోతే ఆ బాధ్యతలను ప్రభుత్వ కార్యాలయంలో ఒకే ర్యాంకు గల అధికారులతో మార్పు చేయబడుతుందని చెప్పారు. కాగా, జీ20 సదస్సుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దూరంగా ఉన్న విషయం తెలిసిందే. దక్షిణాఫ్రికాలో శ్వేత జాతీయులపై అక్కడి ప్రభుత్వం వేదింపులకు పాల్పడుతున్నదని ట్రంప్ ఆరోపించారు. ఈ నేపథ్యంలో జీ20 శిఖరాగ్ర సదస్సులో తమ దేశం పాల్గొనబోదని స్పష్టం చేశారు.

# అపూర్వ రాగం



(హాలుని 'గాథా సప్తశతి' ఆధారంగా రూపొందించిన ప్రణయ గాథ) జరిగిన కథ కళింగ రాజ్యంలో హఠాత్తుగా రాజభటులు కుసుమ శ్రేష్ఠిని బంధిస్తారు. చంద్రహత్థి పోటిసుణ్ని ప్రేమిస్తున్న విషయం తెలుపుతుంది. కానీ, పోటిసుని అంతరంగం తెలియదు. రోహ తన సేవకురాలైన అలసుద్దిని చెల్లెలుగా భావిస్తుంది. తనను 'అక్కా!' అని పిలువ మంటుంది. తర్వాత "నీవు నా మేలుకోరేవాడవు. నీ మాటలను నేను తప్పు పట్టను కానీ, నేను ఉన్న పరిస్థితిలో ఈ రెండూ తప్పలేదు. నాయన గారికి సంబంధించిన సమాచారం ఎంత తొందరగా తెలుసుకుంటే అంత మంచిది. ఆయన కళింగలో ఏ పరిస్థితుల్లో ఉన్నాడో! పోటిసునికి ఎటువంటి ఉపద్రవం సంభవించిందో! సాధ్యమైనంత తొందరగా తెలుసుకోవడం కొడుకుగా, ఒక యజమానిగా నా బాధ్యత. ఈ విషయం గురించి అక్కడ మల్లగుల్లాలు పడుతూ కూర్చోవడం కంటే బయలుదేరితే సగం ప్రయాణమైనా పూర్తి అవుతుంది కదా! అందుకే రాత్రి అయినా, తప్పనిసరిగా ప్రయాణమైనాను" అన్నాడు జాయసేనుడు వేగంగా పరుగెత్తుతున్న రెండు గుర్రాలు అశ్మకరాజ్యం పొలిమేరలలో ఆగిపోయినాయి. అప్పుడు రాత్రి రెండవ జాములో సగం దాటింది. అంటే అర్ధరాత్రికి ఇంకా గడియ సమయం ఉంది. కృష్ణానది తీరంలో గుర్రాలపై నుంచి దిగిన యువకుల్లో ఒకడు.. "మిత్రమా! పొలిమేర దాటితే కళింగ రాజ్యంలోకి ప్రవేశిస్తాం. అర్ధరాత్రి సైనికుల కంటబడితే ప్రమాదం. దారి దోపిడీగాళ్లం అనుకొని బంధిస్తారు. ఒక్కసా రాజ నిర్బంధంలోకి వెళితే బయటపడటం కష్టం" అని, అక్కడి పరిస్థితులను గురించి చెప్పినాడు. అతడు జయసేనుడు. తండ్రిని వెతుక్కుంటూ బయలుదేరినాడు. అంతకుముందు పంపిన పోటిసుడు తిరిగి రాకపోవడంతో ఏం చేయాలనే విషయంలో తల్లి సిరిసత్తి, అతని మిత్రుడు వామదేవునితో కలిసి బాగా చర్చించిన తర్వాత.. కళింగ రాజ్య పరిస్థితుల పట్ల పూర్తి అవగాహన కలిగిన తాను వెళ్లడమే కార్యసాధనకు ఉత్తమ మార్గమని నిర్ణయించుకున్నాడు. తల్లికి, కుటుంబానికి తోడుగా మిత్రుడు వామదేవుణ్ని పోదనలో ఉంచి రావాలనుకున్నాడు. కానీ, ఈ పరిస్థితుల్లో కొడుకును ఒంటరిగా పంపడానికి సిరిసత్తి ఒప్పుకోలేదు. ఇంటి రక్షణకు యాభై మంది భటులు, పదిమంది సేవకులు ఉన్నారు. అందరినీ మించి మహా బలవంతుడు, నమ్మిన బంటు కువిందుడు ఉన్నాడు. తాను అన్నీ చక్కబెట్టుకోగలనని, ఒంటరిగా వెళ్లిన పోటిసుడు తిరిగి రాలేదనీ.. అందుకే వామదేవుణ్ని వెంటబెట్టుకొని పొమ్మన్నది సిరిసత్తి. ఆ రెండవ యువకుడే వామదేవుడు.

"మిత్రమా! నీవేమైనా అను. రెండు పొరపాట్లు చేసినావు" గుర్రం జీను లోనుంచి మట్టి పాత్రలో ఉన్న నీళ్లు తీసుకొని తాగబోతూ అన్నాడు వామదేవుడు. "రెండా! ఏమిటవి?" అడిగినాడు జయసేనుడు. "మొదటిది.. ఈ అర్ధరాత్రి ప్రయాణం. రెండవది.. మాటమాత్రమైనా నీ భార్య రోహకు ఈ విషయం చెప్పకుండా రావడం" స్నేహ ధర్మంగా జయసేనుని తప్పులను ప్రకటించినాడు వామదేవుడు. ఒక్క క్షణం ఆలోచించి, ఈ విధంగా జవాబు ఇచ్చినాడు జయసేనుడు. "నీవు నా మేలుకోరేవాడవు. నీ మాటలను నేను తప్పు పట్టను కానీ, నేను ఉన్న పరిస్థితిలో ఈ రెండూ తప్పలేదు. నాయన గారికి సంబంధించిన సమాచారం ఎంత తొందరగా తెలుసుకుంటే అంత మంచిది. ఆయన కళింగలో ఏ పరిస్థితుల్లో ఉన్నాడో! పోటిసునికి ఎటువంటి ఉపద్రవం సంభవించిందో! సాధ్యమైనంత తొందరగా తెలుసుకోవడం కొడుకుగా, ఒక యజమానిగా నా బాధ్యత. ఈ విషయం గురించి అక్కడ మల్లగుల్లాలు పడుతూ కూర్చోవడం కంటే బయలుదేరితే సగం ప్రయాణమైనా పూర్తి అవుతుంది కదా! అందుకే రాత్రి అయినా, తప్పనిసరిగా ప్రయాణమైనాను" "మరి ఈ విషయం నీ భార్యకు ఎందుకు చెప్పలేదు?" వామదేవుడు అడిగిన ప్రశ్నకు వెంటనే జవాబు చెప్పలేదు జయసేనుడు. "ఇట్లా రా!" అంటూ స్నేహితుడిని చేరువలో ఉన్న బండరాళ్ల మీదికి తీసుకొని పోయినాడు. అక్కడ కూర్చొని కృష్ణ వైపు చూస్తే ఎంతో అద్భుతంగా ఉన్నది. మబ్బులు లేని ఆకాశంలో సగం చంద్రుడుపూర్ణశక్తితో ప్రకాశిస్తున్నాడు. పడమటి కనుమల వైపు వెళుతున్న అతని కిరణాలతో కృష్ణ వెండి వెలుగులతో మిలమిలలాడుతున్నది. తన ప్రశ్నకు సమాధానం చెప్పకుండా ఆకాశంలోకి చూస్తున్న మిత్రునితో వామదేవుడు..

ఎందు కాకాశ మందున్న చందురుడిని
చూసి లోలోన నింతగా చొక్కుటిట్లు?
ఇంట చందమామను మించు నింతి సొగసు
కాదనక వచ్చుటిది ఏమి కర్మఫలము

(ఆకాశంలోని చంద్రుడిని చూస్తూ లోలోన ఇంతగా బాధపడతావ్ ఎందుకు? ఇంటిలో చందమామను మించిన అందగత్తెను వదిలి వచ్చి, ఈ విధంగా చింతించడం నీవు చేజేతులా చేసుకున్నదే! కర్మఫలం అంటే ఇదే మరి!)" అన్నాడు. వెంటనే కన్నీళ్లు తుడుచుకొని.. "నాయన గారు ఇంటికి చేరుకోని విషయం నన్ను అక్కడ నిలువనీయడం లేదు దేవా! మనసులో ఇంత ఆందోళన పెట్టుకొని మగువతో సుఖించగలనా? ఆమెను నేనెంతగా ప్రేమిస్తున్నానో నీకు తెలుసు. ఒక్కసారి ఆమె కౌగిలిలో కరిగితే నా కర్తవ్యం పట్ల కూడా నేను శ్రద్ధ చూపలేనేమో!" అన్నాడు జయ. జీవితం పట్ల, భార్య పట్ల ఇంత స్పష్టత కలిగిన మిత్రుణ్ని చూసి గర్వంగా అనిపించింది వామదేవునికి. కానీ, కాలం వాళ్లని ఎక్కడికి గుంజుకొని పోతున్నదో ఎవరికి ఎరుక! రాయహత్థి అనుమానాన్ని వెంటనే నివృత్తి చేసినాడు పోటిసుడు. "అమ్మా! చంద్రహత్థి అంటే నాకు ప్రాణం!" ఆ మాట వినగానే చంద్రహత్థి ఆనంద బాష్పాలతో కన్నీటి ముద్దయిపోయింది. ఆ రోజు నుంచి వాళ్లిద్దరూ ఒకరి లోకం మరొకరైనారు. గూడెంలో కూడా అందరూ.. ప్రాణాలకు తెగించి తమ ఊరి ఆడబిడ్డల మానప్రాణాలను కాపాడిన మహావీరుడని ప్రతి ఒక్కరూ పోటిసుణ్ని అభిమానించ సాగినారు. వైద్యుడు చెప్పిన దానికంటే వేగంగా పోటిసుని ఆరోగ్యం మెరుగుపడుతున్నది. చంద్రహత్థి ప్రేమ కూడా దానికి తోడైంది. మానసిక ఆరోగ్యం శారీరక రుగ్మతను తొలగించడంలో మరింత చురుగ్గా పనిచేస్తుంది. ఇప్పుడు లేచి కర్ర సాయంతో నడవగలుగుతున్నాడు. ఒకరోజు రాయవగ్గ దంపతులు పనిమీద పొరుగూరు వెళ్లినారు. ఆరోజు చంద్రహత్థి ఎప్పటికంటే అందంగా తయారై వచ్చింది. కన్నార్పకుండా చూస్తున్నాడు పోటీసుడు.


ఎక్కడెక్క డతడు చక్కగా జూచునో
అక్కడక్కడొడలు నదియు దాచు
దాచుకొనును గాని దానినే అతడును
చూడ గోరును మనసున దృఢముగ

(అతను తన శరీరంలోని ఏఏ భాగాలను చూస్తున్నాడో గమనించి, ఆయా భాగాలను దాచుకునే ప్రయత్నం చేస్తున్నదామె. కానీ.. అతను అలాగే చూడాలని దాని మనసు కోరుకుంటున్నది) చంద్రహత్థి అవస్థను గమనించి, కళ్లతోనే దగ్గరికి రమ్మని సైగ చేసినాడు పోటిసుడు. 'ఎందుకు?' అన్నట్లు మొఖం పెట్టి, ఆ వెంటనే దగ్గరగా వచ్చి కూర్చున్నది చంద్రహత్థి. అతను నులక మంచం మీద కాళ్లు కిందికి వేసి కూర్చున్నాడు. ఆమె ఆ రెండు కాళ్ల నడుమ నేల మీద కూర్చుని, అతని మోకాలి మీద తన మోచేతిని ఆనించి అతని ముఖంలోకి చూసింది. అతను ఆమె ముఖాన్ని తన రెండు చేతుల్లోకి తీసుకొని, ఎర్రని ఆమె పెదవులను అందుకోబోయినాడు. ఠక్కున లేచి, దూరంగా పరిగెత్తింది నవ్వుతూ. "నేను నీ వెంట పరుగెత్తలేననే కదా.. దూరంగా పోతున్నావ్!" తన నిస్సహాయతను గుర్తు చేసుకుంటూ, దిగులుగా అన్నాడు పోటిసుడు. అది అర్థం కాగానే, అంతే వేగంగా వెనక్కి వచ్చి, తనే మృదువుగా బుగ్గన ముద్దు ఇచ్చింది చంద్రహత్థి. "మహావీరా! ఈ చంద్ర బతుకు నీకోసం! బతుకంతా నీకోసమే!!" అన్నది ఆర్ద్రంగా. "చంద్రా! అట్లా బయటికి పోవాలని ఉన్నది. తోడుగా నువ్వు వస్తావా?" ప్రేమగా అడిగినాడు పోటిసుడు, కర్రను చేతిలోకి తీసుకుంటూ. "వద్దు!" అన్నది చంద్రహత్థి. "వద్దా?" ఆశ్చర్యంగా అన్నాడు పోటిసుడు.. "ఎందుకు?" "నేను వద్దన్నది బయటికి పోవడానికి కాదు! ఈ కర్రను!" అంటూ చేతి ఊతకర్రను లాక్కొని పక్కన పెట్టేసి, "నేనే నీకు ఊతగా ఉండగా ఇక ఈ కర్రతో పనేముంది?" అంటూ నవ్వుతూ.. అతని చేతిని తన భుజాల చుట్టూ వేయించుకొని, అతని నడుము చుట్టూ చేయి వేసి బయటికి నడిపించింది. ఆ ప్రయాణం వాళ్ల జీవితం మీద తీవ్ర ప్రభావం చూపగలదని ఆ క్షణంలో వాళ్లకు తెలియదు. "చెల్లీ! పువ్వులను ఇట్లా పెట్టుకుంటే బాగున్నదా?" తెల్లని చీరను బిగుతుగా చుట్టుకొని, బారెడు మల్లెపూలను సిగలో తురుముకొని అలసుద్దికి చూపిస్తూ అన్నది రోహ. "ఇట్లా కాదు గానీ, అరగడియలో ఈ అపరంజి బొమ్మను సింగారాల చందమామగా మార్చేస్తాను రాణి గారూ!" అన్నది ఉత్సాహంగా అలసుద్ది. "ఏయ్! మళ్లా అట్లానే పిలుస్తావేందే? నేను ఎంతో ప్రేమతో నిన్ను చెల్లీ అంటుంటే.. నీవు నన్ను పరాయి దానిలా 'రాణి గారూ!' అంటావేంది?" ముద్దుగా మందలించింది రోహ. తన తప్పు గ్రహించి రెట్టించిన ఆనందంతో.. "తప్పయి పోయింది మహారాణీ! ఇకపై మనం ఇద్దరమే ఉన్నప్పుడు మాత్రం నిన్ను 'అక్కా!' అనే పిలుస్తాను. నాకు అక్కలు కూడా ఎవరూ లేరు. దేవుడిచ్చిన ఈ రోహమ్మగారు తప్ప!" అంది ధైర్యం కూడగట్టుకుంటూ. ఇప్పుడు నిజంగా నా చెల్లెలివి అనిపించుకున్నావ్! మాట తప్పితే ఇక మాటలుండవు. చెవి మెలిపెట్టి, చెంప మీద ఒక్కటిస్తా!" అన్నది నవ్వుతూ. అంతలో అణులచ్చి అనే వృద్ధపరిచారిక వాళ్ల మందిరంలోకి వచ్చింది చొరవగా. "ఏందే ఆ ఇకయికలు? ఎక్కడ ఉండాల్సిన దానివి అక్కడ ఉండు! రాచనగరి మర్యాదలు నీకు తెలియవా?" గట్టిగా అలసుద్దిని మందలించి.. "చిన్న రాజావారు ఈ సాయంత్రమే కళింగదేశానికి వెళ్లినారు. ఎప్పుడు వస్తారో తెలవదు!" అని చెప్పి.. అంతే వేగంగా వెళ్లిపోయింది. రోహ కాళ్ల కింద నేల

## తెలుగు సాహిత్యం ప్రయోగశాలకు వెళ్ళాలంటే..

అటు పాల్కుర్కి సోమనాథుడు, ఇటు పావులూరి మల్లన, నన్నెచోడుడు, వేములవాడ భీమకవి, నన్నయ్య, తిక్కన, ఎర్రన, పోతన, కవయిత్రి మొల్ల, గోన బుద్ధారెడ్డి, శ్రీనాథుడు, చేమకూర వెంకటకవి రంగాజమ్మ%ొ% ఇలా చెప్పుకొంటూ పోతే తెలుగు సాహిత్య సుసంపన్న సృష్టికర్తలు, చరిత్రకు ఎక్కినవారి పేర్లను మాత్రమే చెప్పాలంటే పెద్ద ఉద్గ్రంథమే అవుతుంది.ఇక చరిత్రకు ఎక్కని మహోన్నత తెలుగు సాహితీమూర్తుల గురించి చెప్పాలంటే రెండు, మూడు ఉద్గ్రంథాలను రాయవలసి ఉంటుంది. తెలుగు సాహిత్యమూర్తుల పేర్లను అటుంచితే తెలుగు సాహిత్య చరిత్రలో నన్నయ్యకు వచ్చినంత పేరు, ప్రతిష్టలు పావులూరి మల్లనకు రాలేదు. పావులూరి మల్లన కూడా 11వ శతాబ్దంలోనే గణిత సారసంగ్రహం అనే పేరు గల గణిత గ్రంథాన్ని రాశాడని కొందరంటారు. మరికొందరు నన్నయ కంటే పావులూరి మల్లనే ముందంటారు. హితాన్ని కోరే తెలుగు సాహిత్యం పుట్టిన సమయంలోనే విజ్ఞానమయమైన గణిత సాహి త్య తేజం కూడా తెలుగు సాహిత్యాన ఆవిర్భవించింది. అయితే, మన తెలుగు సాహిత్య పండితులు అధిక శాతం పావులూరి మల్లన గురించి, ఆయన ఎప్పటివాడు, ఎక్కడివాడు? ఆయన శైవమతస్థుడా? వైష్ణవ మతస్థుడా? అతను శైవ మతస్థుడనడానికి అతని గణిత గ్రంథంలో కనపడుతున్న సాక్ష్యాలేమిటి? అన్న అంశాల మీద పరిశోధనలు చేసినంతగా అతను తన గణిత గ్రంథంలో స్పృశించిన మహోన్నత గణిత అంశాల మీద పరిశోధన చేయలేదు. తెలుగు సాహిత్యానికి ఉన్న గణిత తేజం అనిర్వచనీయం అని చాటిచెప్పలేదు.

సంస్కృతమున మహా వీరాచార్యుడు రాసిన 'గణిత సార సంగ్రహం' మల్లన రచనకు మాతృక అని కొందరంటారు. అయితే, మల్లన గణిత సార సంగ్రహంలోని పద్ధతులనే తెనిగించారు. వారి గ్రంథంలోని లెక్కలను మల్లన స్వతంత్రంగానే కల్పించారు. మల్లన తమ గణిత గ్రంథాన్ని పది అధ్యాయాలుగా విభజించారు. ఆధునిక గణితాన్ని అబ్బురపరిచే గణింతాంశాలు మల్లన గణితంలో అనేకం ఉన్నాయి. మల్లన గణిత గ్రంథంలోని పది అధ్యాయాలను క్షుణ్ణంగా అభ్యసిస్తే నేటి ఎంసెట్ వంటి అనేక గణిత పరీక్షలను సునాయాసంగా ఎదుర్కొనవచ్చు. ఉదాహరణకు సంకలన వ్యవకలన గుణకార భాగ హార వర్గ వర్గమూల ఘన ఘనమూలాది విషయాలలో పావులూరి మల్లన పద్య రచన ద్రాక్షా కదళీపాకంలా ఉంటుంది. ఘనం, ఘనమూలం కనుగొనడంలో పావులూరి మల్లన అనుసరించిన ఒక పద్ధతి ఆధునిక గణితాన్ని సైతం అబ్బురపరుస్తుంది. 1, 2, 3, 4, 5, 6, 7, 8, 9 అంకెలు చివరనున్న సంఖ్యల ఘనమూలం కనుగొనాలంటే, ముందుగా 1, 4, 5, 6, 9 అంకెలను ఒక విభాగంగానూ 2, 3, 7, 8 అంకెలను ఒక విభాగంగానూ రాసుకోవాలి. 1, 4, 5, 6, 9 అంకెలు చివరన ఉన్న సంఖ్య ఎంత పెద్దదైనా ఆ సంఖ్యల ఘనమూలం చివర అదే అంకె ఉంటుంది. ఇక 2 చివరన ఉన్న సంఖ్య ఘన మూలం చివరి అంకె 8, 3 చివరన ఉన్న సంఖ్య ఘన మూలం చివరి సంఖ్య 7 ఉంటుంది. అలాగే 8 చివరన ఉన్న ఘనమూలం చివరి అంకె 2, 7 చివరన ఉన్న ఘనమూలం చివరి అంకె 3 ఉంటుంది. ఈ నియమం గుర్తు పెట్టుకొని 1 నుంచి 9 అంకెల ఘనాలు గుర్తుపెట్టుకుంటే చాలు ఎంత పెద్ద ఘన మూలాలనైనా సులభంగా సాధించవచ్చు. 13824 అనే సంఖ్య ఘనమూలం ఎంత అంటే ముందుగా 13824ను మూడు మూడు అంకెలుగా విడగొట్టుకోవాలి. అంటే 13%ొ% 824 అని విడగొట్టుకోవాలి. ఇందు 824లో చివరి అంకె 4. కాబట్టి 13824 సంఖ్య ఘనమూలంలో చివరి అంకె 4 అని గ్రహించాలి. ఆపై 13 అనే సంఖ్య 2 ఘనానికి ఎక్కువగా 3 ఘనానికి తక్కువగా ఉన్నది. సమాధానంగా తక్కువ అంకెనే తీసుకోవాలి. ఇక్కడ తక్కువ అంకె 2ను పదుల స్థానంలో ఉంచితే సమాధానం 24 వస్తుంది. 24%శ24శ24=% 13824. ఘన మూల సంఖ్య వందల స్థానంలో ఉంటే ఇలాంటి చిన్న చిన్న సాధనలను మరికొన్నింటిని కలపవలసి ఉంటుంది.



మహా భారతంను మొట్టమొదటగా ఆంధ్రీకరించిన నన్నయ పద్యాలకంటే పావులూరి మల్లన లెక్కల పద్యాలే సులభంగా అర్థమవుతాయి. అయినప్పటికీ పావులూరి మల్లనకు రావలసినంత పేరు రాలేదు. పావులూరి మల్లన గణిత సమస్యలను నేటి 6వ తరగతి గణిత పాఠ్యాంశాలలో ప్రవేశపెట్టవచ్చును కూడా. వీటి వల్ల విద్యార్థులకు గణన సామర్థ్యం పెరగటమే గాక గణన వేగం కూడా పెరుగుతుంది. అంతేకాకుండా తక్కువ సమయంలో ఎక్కువ గణితం నేర్చుకునే సామర్థ్యం పిల్లలకు అలవడుతుంది. ఇలా మన తెలుగు పద్యాలలో గణితాన్ని అభ్యసించడం వల్ల విద్యార్థులకు ఏకకాలంలో తెలుగు భాష మీద పట్టు, గణితం మీద పట్టు రావడమే గాక విజ్ఞానాత్మక తెలుగు పారిభాషిక పద సృష్టి చేసుకునే సామర్థ్యం విద్యార్థులకు అలవడుతుంది.

కందం? రెండును యారుయు రెండును
దండిగ ముదమున ఒకటియు ధరణిని వెలగన్
మెండుగ నాలుగు నాలుగు
నిండుగ నిలువగ తెలుపు గణిత ఘన ఘనమున్

ఈ పద్యంలో చెప్పిన అంకెలను పక్కపక్కన రాసుకుంటే 262144 అనే సంఖ్య వస్తుంది. సంఖ్యను చూస్తూనే దీని ఘనం చెప్పాలంటే 262..144 అని సంఖ్యను చూడాలి. మొదట 144లో చివరి అంకె 4 కాబట్టి దీని ఘన విలువ చివరి అంకె 4 ఉంటుంది. ఇక 262 అనేది, 6 క్యూబ్‌కు 7 క్యూబ్‌కు నడుమన ఉంటుంది. కావున చిన్న అంకె 6ను పదుల స్థానంలో ఉంచితే 262144 ఘనమూలం 64 వస్తుంది. 64%శ64శ64=%262144యే అవుతుంది కదా? తెలుగు భాషలో ఈ పావులూరి గణితమే గాక ప్రతాపరుద్రుని కాలంలో సూత్ర గణితము, అచ్యుత దేవరాయ కాలమున వల్లభామాత్య కవిచే తెనిగించబడిన లీలావతి గణితం, వేంకటేశ గణితం, ఎలుగంటి పెద్దనచే రచింపబడిన ప్రకీర్ణ గణితము వంటి గణితాలున్నాయి. అంతేకాక ఆరేడు దశాబ్దాల క్రితం తెలంగాణ ప్రాంతమున తులసీ గణితం బాగా ప్రచారంలో ఉండేదని కొందరు పెద్దలు చెప్తారు. ఈ గణిత గ్రంథాలన్నీ ఆధునిక గణితము త్రోసిరాజనే స్థితిలోనే ఉన్నాయి. కానీ, ఈతరం విద్యార్థులకు ఇవి పాఠ్యాంశాలు కాకపోవడం విచారించవలసిన విషయం. నేటి విద్యార్థులు మన గణిత గ్రంథాలను పాఠ్యాంశాలుగా అభ్యసిస్తే ఏకకాలంలో అనేక అంశాలను అభ్యసించినవారవుతారు. అలాగే చేమకూర వెంకటకవి రాసిన విజయ విలాసం అనే ప్రబంధంలో

'తాసైరింపక యపర్ణ యుండగ భవద్గర్భంబున్ దాల్చితే
జోసహ్యన్ శరజన్ముగాంచి యల నీహార క్షమాభృత్ కుమా
రీ సాపత్న్యము గన్న మోహపు పురంధ్రీ రత్నమౌనీవ కా
వే సర్వజ్ఞుడు నిన్ను నేల తలపై నెక్కించుకో జాహ్నవీ!'

వంటి పద్యాలలో శ్లేషాలంకారం ఉంది. కవి పద ప్రయోగం ఔచిత్య వంతంగా ఉంది. పద్యం చక్కెర మడి లో అమృతంలా ఉంది. (ఈ పద్యం చక్కెర మడిలో అమృతంలా ఉందని ఎవరన్నా అంటే, పద్యాన్ని పదే పదే పాడి షుగర్ తెచ్చుకోకు అని చమత్కారాలను విసిరేవారు కొందరుంటారు. తస్మాత్ జాగ్రత్త) అంటూ తమ తమ అభిప్రాయాలను తెలియజేసిన పండితులు చాలామంది ఉన్నారు. కానీ, పర్ణములు (ఆకులు) కూడా భుజించకుం డా తపము చేసిన అపర్ణ అని పిలువబడే పార్వతీ మాత తనకు వచ్చిన గర్భాన్ని భరించలేకుండా ఉంటే, ఆ గర్భా న్ని గంగమ్మ స్వీకరించిన విధానంలో ఆధునిక విజ్ఞానంలోని సరోగసి ఛాయలున్నాయని ప్రయోగశాల ముఖం చూచిన పండితులు ఎంతమంది ఉన్నారు? ఈ పద్యం లో కవి కుమారస్వామిని శరజన్ముడు అని సంబోధించాడు. శరము అంటే నీరు, రెల్లు అనే అర్థాలున్నాయి. పాతకాలపు జీవశాస్త్ర విజ్ఞానంలో నీటికి రెల్లుకు చాలా ప్రాధాన్యం ఉన్నది. కాకుంటే ఆ వైద్యం నేడు చాలా మొరటు అనిపిస్తుంది. ఆ మొరటును పక్కనపెట్టి అక్కడి జ్ఞాన ప్రక్రియ గురించి ఆలోచిస్తే ఆధునిక జీవశాస్త్రం మరింత వేగవంతం చేసే అవకాశం కొంత మేర వస్తుంది. నేటి తరం విద్యార్థుల కన్నా ఇలాంటి విషయాలున్న పద్యాలను అర్థవంతంగా, సశాస్త్రీయంగా కొంతలో కొంత బోధించగలిగితే తెలుగు సాహిత్యం ప్రయోగశాలకు వెళ్లగలుగుతుంది. తెలుగంటే చిన్నచూపు వలదోయ్.. అనే స్థాయికి విద్యార్థులు వస్తారు. లేకుంటే తెలుగు సాహిత్యంలో అది ఉంది, ఇది ఉంది, అంతా ఉంది, ఎంతో ఉంది. ఆహా ఓహో అని అనుకోవడం తప్పించి మరేమీ ఉండదు.

## పసిడి ప్రియులకు షాక్.. ఒక్కరోజులోనే భారీగా పెరిగిన బంగారం ధరలు..



గతంలో ఎన్నడూ లేని విధంగా పసిడి ధరలు పరుగులు పెడుతున్న విషయం తెలిసిందే.. నెల క్రితం లక్ష మార్కు దాటేసిన బంగారం ధరలు.. ఆ తర్వాత అంతగా దూకుడు కొనసాగించలేదు. ఆ తర్వాత ధరలు క్రమంగా తగ్గుతూ వచ్చాయి.. ఈ క్రమంలోనే మంగళవారం తగ్గిన బంగారం ధరలు.. బుధవారం భారీగా పెరిగాయి.. ఒక్కరోజే పసిడి ధర దాదాపుగా రూ.2400 పెరిగింది. లక్ష మార్కు దాటిన తర్వాత.. నెల వ్యవధిలో ధరలు ఇంతలా పెరగడం ఇదే మొదటిసారి.. బుధవారం బులియన్ మార్కెట్ ప్రకారం..24 క్యారెట్ల పసిడి ధర పది గ్రాములపై రూ.2400 మేర ధర పెరిగి రూ.97,420 గా ఉంది. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 2,200 మేర ధ పెరిగి రూ.89,300 లుగా ఉంది. వెండి కిలో ధర రూ.100 మేర ధర తగ్గి.. రూ.96,900 లుగా ఉంది.

**బంగారం, వెండి ధరలు..**

హైదరాబాద్ లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.97,420గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ. 89,300లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర హైదరాబాద్‌లో రూ.1,07,900లుగా ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.97,420గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ. 89,300లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,07,900లుగా ఉంది.

ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.89,450, 24 క్యారెట్ల ధర రూ.97,570 గా ఉంది.

ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.89,300, 24 క్యారెట్ల ధర రూ.97,420 గా ఉంది.

చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.89,300, 24 క్యారెట్ల రేటు రూ.97,420 గా ఉంది.

బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.89,300, 24 క్యారెట్ల ధర రూ.97,420 గా ఉంది.

## ఎగుమతులతో ఇతర దేశాల మతిపోగొడుతున్న భారత్.. ఆ రంగంలో వేగంగా వృద్ధి



భారతదేశంలో ఇటీవల కాలంలో ఎగుమతుల రంగం వేగంగా వృద్ధి సాధిస్తుంది. భారతదేశంలో వృద్ధి చూసి ఇతర దేశాలు షాక్ అవుతున్నాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా దేశంలో పీఎల్ఐ స్కీమ్ లాంచ్ చేశాక తయారీ రంగం వేగంగా వృద్ధి సాధిస్తుంది. దీంతో ఎగుమతులు కూడా భారీగా పెరిగాయి. స్మార్ట్ ఫోన్స్ ఎగుమతులు దేశంలో ఆకర్షణీయ వృద్ధిని సాధించాయి. ఇటీవల విడుదలైన డేటా ప్రకారం దేశంలో పెట్రోలియం ఉత్పత్తులు, వజ్రాలు వంటి సాంప్రదాయ ఎగుమతులను అధిగమించి భారతదేశ స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు గత మూడేళ్లల్లో బాగా పెరిగాయి. అమెరికాకు దాదాపు ఐదు రెట్లు, జపాన్‌కు దాదాపు నాలుగు రెట్లు పెరిగాయి. స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 2023-24లో 15.57 బిలియన్ల డాలర్లు, 2022-23లో 10.96 బిలియన్ల డాలర్ల నుంచి 2024-25లో 24.14 బిలియన్ల డాలర్లకు చేరుకున్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో భారతదేశం స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో అత్యధిక వృద్ధిని నమోదు చేసిన మొదటి ఐదు దేశాలు అమెరికా, నెదర్లాండ్స్, ఇటలీ, జపాన్, చెక్ రిపబ్లిక్‌గా ఉన్నాయి. అమెరికాకు భారతదేశం ఎగుమతులు 2022-23లో 2.16 బిలియన్ల డాలర్ల నుంచి 2023-24లో 5.57 బిలియన్ల డాలర్లకు, 2024-25లో 10.6 బిలియన్ల డాలర్లకు పెరిగాయి. ఎగుమతుల విషయంలో జపాన్‌లో కూడా గణనీయమైన ఎగుమతి వృద్ధి నమోదైంది. ఈ దేశానికి ఎగుమతులు 2022-23లో 120 మిలియన్ల డాలర్లకు నుంచి 2025 ఆర్థిక సంవత్సరంలో 520 మిలియన్ల డాలర్లకు పెరిగాయి. ఈ వేగవంతమైన పెరుగుదల వల్ల స్మార్ట్‌ఫోన్లు భారతదేశంలో అత్యధికంగా ఎగుమతి చేసిన వస్తువుల్లో ఒకటిగా మారిందని. పెట్రోలియం ఉత్పత్తులు, వజ్రాలు వంటి ఎగుమతులను అధిగమించడానికి దోహదపడిందని వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికారి తెలిపారు. ఉత్పత్తి-సంబంధిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకం వంటి ప్రభుత్వ పథకాల వల్ల వృద్ధి వేగంగా పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. 'మేక్ ఇన్ ఇండియా' సర్వీస్ నివేదిక ప్రకారం 2024లో భారతదేశ స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో ఆపిల్, సామ్‌సంగ్ దాదాపు 94 శాతం వాటాను కలిగి ఉన్నాయి. 2024లో మేడ్-ఇన్- ఇండియా స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు సంవత్సరానికి 6 శాతం పెరిగాయి. 2025లో భారతదేశంలో స్మార్ట్‌ఫోన్ తయారీ వృద్ధి అంచనా 2025లో రెండంకెలలో పెరుగుతుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

## ఇది కదా కావాల్సింది.. భారీగా తగ్గిన బంగారం ధరలు.. హైదరాబాద్, విజయవాడలో తులం ఎంత ఉందంటే..



ఏప్రిల్ 22న లక్ష మార్కు దాటేసిన బంగారం ఆ తర్వాత ఆ దూకుడు కొనసాగించలేదు. ఆ రోజు నుంచి ఇప్పటి వరకూ మధ్యలో ఒకటి రెండు సార్లు మాత్రమే పసిడి ధర స్వలంగా పెరిగింది. ఓవరాల్‌గా ఈ నెల రోజుల్లోనే 7 వేల రూపాయల రేటు తగ్గినట్లు మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. తాజాగా.. బంగారం ధర భారీగా తగ్గింది. గత నెల తులం బంగారం లక్షదాటేసింది. అయితే చూస్తుండగానే బంగారం ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. స్టాక్‌మార్కెట్ల జోరుతో దిగివవస్తోంది బంగారం ధర. ఆల్‌టైమ్ హై నుంచి దాదాపు 7వేల రూపాయల మేర పసిడి ధర తగ్గింది. ఏప్రిల్ 22న లక్ష మార్కు దాటేసిన బంగారం ఆ తర్వాత ఆ దూకుడు కొనసాగించలేదు. ఆ రోజు నుంచి ఇప్పటి వరకూ మధ్యలో ఒకటి రెండు సార్లు మాత్రమే పసిడి ధర స్వలంగా పెరిగింది. ఓవరాల్‌గా ఈ నెల రోజుల్లోనే 7 వేల రూపాయల రేటు తగ్గినట్లు మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. తాజాగా.. బంగారం ధర భారీగా తగ్గింది. మంగళవారం తులం బంగారంపై రూ.500 మేర ధర తగ్గింది. 22 క్యారెట్ల బంగారం పదిగ్రాములపై రూ.450, 24 క్యారెట్లపై రూ.490 మేర ధర తగ్గింది. వెండి కిలోపై రూ.1000 మేర ధర తగ్గింది.

**ప్రస్తుతం బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే**

హైదరాబాద్ 24 క్యారెట్ల బంగారం ధర రూ.95,020గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ. 87,100లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర హైదరాబాద్‌లో రూ. 1,08,000లుగా ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 87,100, 24 క్యారెట్ల బంగారం ధర రూ.95,020 గా ఉంది. కిలో వెండి ధర రూ.1,08,000లుగా ఉంది.

ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.87,250, 24 క్యారెట్ల ధర రూ.95,170 గా ఉంది.

ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.87,100, 24 క్యారెట్ల ధర రూ.95,020 గా ఉంది.

చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.87,100, 24 క్యారెట్ల రేటు రూ.95,020 గా ఉంది.

బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.87,100, 24 క్యారెట్ల ధర రూ.95,020 గా ఉంది.

## విజయవాడ టూ తిరుపతి.. ఇకపై నాలుగున్నర గంటలే.. రయ్..రయ్‌మని దూసుకెళ్లొచ్చు



విజయవాడ ప్రయాణీకులకు గుడ్ న్యూస్. ఇకపై విజయవాడ టూ తిరుపతి ప్రయాణం మరింత తగ్గనుంది. కేవలం నాలుగున్నర గంటల్లోనే మీరు శ్రీవారి దర్శనానికి వెళ్లొచ్చు. అదేంటో మరి.! ఆ విషయం ఈ వార్తలో చూసేద్దాం పదండి.! ఓ సారి లుక్కేయండి మరి. విజయవాడ-బెంగళూరు మధ్య కొత్త వందేభారత్ ట్రైన్ పట్టాలెక్కనుంది. అదేంటి.! బెంగళూరుకు వందేభారత్ అయితే.. తిరుపతి టైటిల్‌లో పెట్టారనుకుంటున్నారా.! వయా తిరుపతి మీదుగా వెళ్లే ఈ ట్రైన్ శ్రీవారి భక్తులకు గుడ్‌న్యూస్ అందించనుంది. తిరుమల వెళ్లే భక్తులను తక్కువ సమయంలోనే గమ్యస్థానాలకు చేర్చనుంది. ఇప్పటికే విజయవాడ-బెంగళూరు వందేభారత్ ట్రైన్ నడిపేందుకు ప్రతిపాదనలు సిద్ధం కాగా.. ఇది తొమ్మిది గంటల్లోనే గమ్యస్థానం చేరుకోనుంది. 7 %ూజ% చైర్‌కార్, ఒకటి ఎగ్జిక్యూటివ్ చైర్‌కార్ బోగీలతో ఈ ట్రైన్ నడపనున్నట్టు తెలుస్తోంది. ఈ వందేభారత్ ట్రైన్ మంగళవారం మినహా వారంలో మిగిలిన ఆరు రోజులు నడవనుంది. ట్రైన్ నెంబర్ 20711తో విజయవాడలో ఇది ఉదయం 5.15 గంటలకు బయల్దేరి.. ఎస్ఎంవీటీ బెంగళూరుకి 14.15 గంటలకు చేరుకుంటుంది. అలాగే తిరుగు ప్రయాణంలో 20712 నెంబర్‌తో బెంగళూరులో మధ్యాహ్నం 14.45 గంటలకు స్టార్ట్ అయి.. విజయవాడకు 23.45 గంటలకు చేరుకుంటుంది. తెనాలి, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, కాట్పాడి, కృష్ణరాజపురం స్టాప్‌లు కాగా.. విజయవాడ(ఉదయం 5.15) నుంచి తిరుపతి(ఉదయం 9.45)కి కేవలం నాలుగున్నర గంటలు మాత్రమే ప్రయాణం ఉండనుంది. ఇప్పటివరకు విజయవాడ నుంచి బెంగళూరు వెళ్లేవారికి ప్రశాంతి ఎక్స్‌ప్రెస్, మూడు రోజులు మాత్రమే నడిచే కొండవీడు ఎక్స్‌ప్రెస్ మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఈ వందేభారత్ రైలు వస్తే.. ఇకపై ఆ ప్రయాణీకుల కష్టాలు తీరనున్నట్టే.విజయవాడ టూ తిరుపతి.. ఇకపై నాలుగున్నర గంటలే.. రయ్..రయ్‌మని దూసుకెళ్లొచ్చు విజయవాడ ప్రయాణీకులకు గుడ్ న్యూస్. ఇకపై విజయవాడ టూ తిరుపతి ప్రయాణం మరింత తగ్గనుంది. కేవలం నాలుగున్నర గంటల్లోనే మీరు శ్రీవారి దర్శనానికి వెళ్లొచ్చు. అదేంటో మరి.! ఆ విషయం ఈ వార్తలో చూసేద్దాం పదండి.! ఓ సారి లుక్కేయండి మరి. విజయవాడ-బెంగళూరు మధ్య కొత్త వందేభారత్ ట్రైన్ పట్టాలెక్కనుంది. అదేంటి.! బెంగళూరుకు వందేభారత్ అయితే.. తిరుపతి టైటిల్‌లో పెట్టారనుకుంటున్నారా.! వయా తిరుపతి మీదుగా వెళ్లే ఈ ట్రైన్ శ్రీవారి భక్తులకు గుడ్‌న్యూస్ అందించనుంది. తిరుమల వెళ్లే భక్తులను తక్కువ సమయంలోనే గమ్యస్థానాలకు చేర్చనుంది. ఇప్పటికే విజయవాడ-బెంగళూరు వందేభారత్ ట్రైన్ నడిపేందుకు ప్రతిపాదనలు సిద్ధం కాగా.. ఇది తొమ్మిది గంటల్లోనే గమ్యస్థానం చేరుకోనుంది. 7 %ూజ% చైర్‌కార్, ఒకటి ఎగ్జిక్యూటివ్ చైర్‌కార్ బోగీలతో ఈ ట్రైన్ నడపనున్నట్టు తెలుస్తోంది. ఈ వందేభారత్ ట్రైన్ మంగళవారం మినహా వారంలో మిగిలిన ఆరు రోజులు నడవనుంది. ట్రైన్ నెంబర్ 20711తో విజయవాడలో ఇది ఉదయం 5.15 గంటలకు బయల్దేరి.. ఎస్ఎంవీటీ బెంగళూరుకి 14.15 గంటలకు చేరుకుంటుంది. అలాగే తిరుగు ప్రయాణంలో 20712 నెంబర్‌తో బెంగళూరులో మధ్యాహ్నం 14.45 గంటలకు స్టార్ట్ అయి.. విజయవాడకు 23.45 గంటలకు చేరుకుంటుంది. తెనాలి, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, కాట్పాడి, కృష్ణరాజపురం స్టాప్‌లు కాగా.. విజయవాడ(ఉదయం 5.15) నుంచి తిరుపతి(ఉదయం 9.45)కి కేవలం నాలుగున్నర గంటలు మాత్రమే ప్రయాణం ఉండనుంది. ఇప్పటివరకు విజయవాడ నుంచి బెంగళూరు వెళ్లేవారికి ప్రశాంతి ఎక్స్‌ప్రెస్, మూడు రోజులు మాత్రమే నడిచే కొండవీడు ఎక్స్‌ప్రెస్ మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఈ వందేభారత్ రైలు వస్తే.. ఇకపై ఆ ప్రయాణీకుల కష్టాలు తీరనున్నట్టే.

## గ్యాస్ సిలిండర్ సబ్సిడీ డబ్బులు అకౌంట్లోకి రాలేదా..? అసలు కారణం ఇదే!



ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తోంది. అందులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'దీపం' పథకం ఒకటి. ఈ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లపై రాయితీ డబ్బులు జమ అవుతాయి. అయితే, కొందరు లబ్ధిదారుల ఖాతాల్లో ఈ డబ్బులు సకాలంలో పడటం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. అసలు ఈ ఆలస్యానికి కారణం ఏమిటి? ప్రభుత్వం ఈ సమస్యపై ఎలాంటి వివరణ ఇస్తోంది? మీ రాయితీ సొమ్ము ఎందుకు జమ కాలేదో ఇప్పుడు తెలుసుకుందాం. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'దీపం' పథకం కింద గ్యాస్ సిలిండర్లపై రాయితీ డబ్బులు విడుదల చేస్తోంది. అయితే, కొంతమంది లబ్ధిదారులకు ఈ డబ్బులు సకాలంలో జమ కావడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ ఆలస్యానికి గల కారణాలను, ప్రభుత్వం నుంచి అందిన వివరణను పరిశీలిద్దాం.

**ఆలస్యానికి ప్రధాన కారణాలు:**

సాంకేతిక సమస్యలు: ప్రభుత్వం చెబుతున్న దాని ప్రకారం, లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ కావడంలో సాంకేతిక లోపాలు ప్రధాన కారణం. ముఖ్యంగా రెండో విడత సిలిండర్లకు సంబంధించిన రాయితీ డబ్బులు విడుదల చేయడంలో ఇవి తలెత్తాయి. ఆధార్ లింక్, పూర్తి కాకపోవడం: మీ ఆధార్ కార్డు బ్యాంకు ఖాతాకు లింక్ చేయకపోవడం లేదా ప్రక్రియ పూర్తి కాకపోవడం వల్ల కూడా డబ్బులు జమ కావడంలో జాప్యం జరుగుతుంది.

**ప్రభుత్వం హామీ ఏమిటి?**

అధికారులు చెబుతున్న దాని ప్రకారం, తొలి విడతలో డబ్బులు పొందిన వారందరికీ రెండో విడత రాయితీ డబ్బులు తప్పకుండా అందుతాయి. సాంకేతిక సమస్యల కారణంగానే ఈ నిధుల విడుదల ఆలస్యమైందని, వారం రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుందని, డబ్బులు ఖాతాల్లో జమ అవుతాయని వారు స్పష్టం చేస్తున్నారు.

**తీసుకోవాల్సిన చర్యలు:**

గతంలో డబ్బులు రాని లబ్ధిదారులు, లేదా ప్రస్తుతం ఆలస్యమవుతున్నవారు తమ బ్యాంకు ఖాతాను ఆధార్‌తో లింక్ చేయించుకోవాలని, అలాగే ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని అధికారులు సూచిస్తున్నారు. కాబట్టి, మీ ఖాతాలో గ్యాస్ రాయితీ డబ్బులు జమ కాకపోయినా కంగారు పడాల్సిన అవసరం లేదు అని ప్రభుత్వం భరోసా ఇస్తోంది. సాంకేతిక సమస్యలు పరిష్కారమై, అర్హులైన ప్రతి ఒక్కరికీ డబ్బులు అందుతాయని అధికారులు చెబుతున్నారు. అంతేకాకుండా, సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లకు సంబంధించిన రాయితీ డబ్బులను ఒకేసారి చెల్లించే అంశంపై కూడా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

## ఈ బుల్లి ఎస్‌యూవీలు భలే బాగున్నాయ్.. దాదాపు ఒకే ఫీచర్లతో రెండు కార్లు

మన దేశంలోని కార్ల మార్కెట్ లో వివిధ కంపెనీల మధ్య పోటీ నెలకొంది. ప్రజల అవసరాలు, ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా వివిధ మోడళ్ల వాహనాలు తయారవుతున్నాయి. నేటి కాలంలో మధ్యతరగతి ప్రజలు కూడా కార్లను వినియోగిస్తున్నారు. వారి ఆదాయ స్థాయికి అనుగుణంగా అందుబాటు ధరల్లో లభించడమే దీనికి కారణం. పెట్రోలు, డీజిల్, సీఎన్జీ, ఎలక్ట్రిక్.. ఇలా అనేక విభాగాల్లో కార్లు సందడి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో మధ్యతరగతి ప్రజలు కొనుగోలు చేయగలిగే కార్లలో సిట్రోయెన్ సీ3, టాటా పంచ్ ముందుంటాయి. సీఎన్జీ విభాగంలో కూడా వీటిని అందుబాటులోకి తీసుకువచ్చారు. వీటి మధ్య తేడాలు, ధర, ఇతర ప్రత్యేకతలను ఇప్పుడు తెలుసుకుందాం ఫ్రెంచ్ కంపెనీ నుంచి విడుదలైన సిట్రోయన్ సీ3 కారును మన దేశ మార్కెట్ కు అనుగుణంగా తయారు చేశారు. దీన్ని ఇటీవల సీఎన్జీ పవర్ ట్రెయిన్ ఎంపికతో ఆధునీకరించారు. అయితే సీఎన్జీ కిట్లను డీలర్ స్థాయిలో ఇన్ స్టాల్ చేస్తారు. మార్కెట్ లో ప్రస్తుతం ఉన్న మారుతీ బాలెనో, ఇతర ప్రీమియం హ్యాచ్ బ్యాక్ లకు సిట్రోయెన్ సీ3 పోటీగా మారుతుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా టాటా పంచ్ తో ప్రధాన పోటీ ఉంటుంది. ఎందుకంటే ఇవి రెండింటినీ బేబీ ఎస్ యూవీలుగా భావించవచ్చు. స్టైల్, పవర్ ట్రెయిన్, ఇతర లక్షణాలలో ఒకే విధంగా కనిపిస్తాయి.

**ధరజి**

సిట్రోయెన్ సీ3 కారు రూ.6.23 లక్షల(ఎక్స్ షోరూమ్)కు అందుబాటులోకి వచ్చింది. అదనంగా మరో రూ.93 వేలు చెల్లించి సీఎన్జీ కిట్ ను ఏర్పాటు చేసుకోవచ్చు. 1.2 లీటర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ ఇంజిన్ కలిగిన లైవ్, ఫీల్, ఫీల్ (ఓ), ఫైన్ వేరియంట్ల కోసం ప్రత్యేకంగా ఈ కిట్లను తయారు చేశారు.

టాటా పంచ్ ఐసీఎన్జీ కారు ధర రూ.7.30 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది.

**ప్రత్యేకతలుజి**

సిట్రోయెన్ సీ3 కారులో 1.2 లీటర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ ఇంజిన్ ఏర్పాటు చేశారు. దీనికి ఐదు స్పీడ్ గేర్ బాక్స్ జత చేశారు. ఇంజిన్ నుంచి రూ.81 బీహెచ్ పీ, 115 ఎన్ ఎం టార్కు విడుదల అవుతుంది. ఇక సీఎన్ జీ ఎంపికతో వాస్తవ అవుట్ పుట్ ను కంపెనీ తెలపలేదు. అయితే ఫ్యాక్టరీ పరీక్షించిన కిట్లు 28.1 కిలోమీటర్ల వరకూ మైలేజీ ఇస్తాయని చెబుతున్నారు. టాటా పంచ్ లో 1.2 లీటర్ల మూడు సిలిండర్ల ఇంజిన్ ఏర్పాటు చేశారు. పెట్రోలుతో నడిచేటప్పుడు 84.82 బీహెచ్ పీ శక్తి, 113 ఎన్ఎం టార్కును ఉత్పత్తి చేస్తుంది. సీఎన్ జీలో వాడినప్పుడు అవుట్ పుట్ 72.39 బీహెచ్పీ, టార్క్ 103 ఎన్ఎంకి తగ్గుతుంది. 5 స్పీడ్ మాన్యువల్ గేర్ బాక్స్, లేదా 5 స్పీడ్ ఏఎంటీకి ఇంజిన్ ను జత చేశారు. టాటా పంచ్ ప్యూర్ ఐసీఎన్ జీ సుమారు 26.99 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుంది.




**తక్కువ ఖర్చు**

సాధారణంగా పెట్రోలు, డీజిల్ తో కార్లు నడుస్తాయి. ఇటీవల ఎలక్ట్రిక్ కార్లకు కూడా డిమాండ్ పెరిగింది. అయితే పెట్రోలు, డీజిల్ ధరలు మండిపోతుండడంతో మధ్యతరగతి ప్రజలకు కారు నిర్వహణ భారంగా మారింది. ఈ నేపథ్యంలో సీఎన్ జీ వాహనాలు మంచి ప్రత్యామ్నాయంగా మారాయి. పెట్రోలు, డీజిల్ తో పోల్చితే సీఎన్ జీ ఖర్చు తక్కువ. అలాగే ఎక్కువ మైలేజీని అందిస్తాయి. పర్యావరణానికి కూడా ఏమాత్రం నష్టం కలిగించవు. ఈ నేపథ్యంలో సీఎన్ జీ వాహనాలను కొనుగోలు చేయడానికి ప్రజలు ఇష్టపడుతున్నారు.

## కొండ ప్రాంతాలకు కారులో వెళుతున్నారా..? ఈ చిట్కాలు పాటించడం మస్ట్..!



వివిధ ప్రాంతాలలో పర్యటించి, అక్కడి ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించడానికి చాలా మంది ఇష్టపడతారు. కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి కారులో దూర ప్రాంతాలకు వెళ్లాలని కోరుకుంటారు. నేటి ఆధునిక జీవన విధానంలో ఒత్తిడి నుంచి ఉపశమనానికి ఇలాంటి యాత్రలు ఎంతో ఉపయోగపడతాయి. సాధారణంగా ఎత్తయిన ప్రదేశాలు, కొండలు, గుట్టలు, మెలికలు తిరిగే రహదారులపై ప్రయాణం చాలా బాగుంటుంది. అయితే మైదానాల్లో కారును నడపటానికి, కొండల్లో డ్రైవింగ్ చేయడానికి మధ్య చాలా తేడా ఉంటుంది. కొండల్లో కారు నడిపేటప్పుడు కొన్ని సవాళ్లు ఎదురవుతాయి. వాటితో అప్రమత్తంగా ఉండకపోతే పెను ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో డ్రైవింగ్ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలుసుకుందాం.

**లైట్లు, హారన్**

కొండల్లో కారులో నడిపేటప్పుడు హారన్, హెడ్ లైట్లు తప్పనిసరిగా వినియోగించాలి. ముఖ్యంగా హెయిర్ పిన్ బెండ్, బ్లైండ్ కర్వ్ సమీపించేటప్పుడు హారన్ కొట్టాలి. దాని వల్ల ఎదురుగా వచ్చే ఇతర వాహనాలను అప్రమత్తం చేయవచ్చు. అలాగే కొండల్లో పొగమంచు ఎక్కువగా ఉండడం వల్ల దారి స్పష్టంగా కనిపించదు. ఈ సమయంలో హెడ్ లైట్లు, ఫాగ్ లైట్లు వేయడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలతో ఎలాంటి ఇబ్బంది ఉండదు.

**ఒత్తిడి**

మీరు చిన్నకారు, లేదా పాత కారులో వెళుతున్నప్పుడు ఇంజిన్ పై ఎక్కువ ఒత్తిడి పెంచకూడదు. ఓవర్ లోడుతో ప్రయాణించడం వల్ల కూడా ఇబ్బంది కలుగుతుంది. ఇంజిన్ నుంచి బ్యాటరీకి శక్తి వస్తుంది. కారులో బ్యాటరీ ద్వారా పనిచేసే ఉపకరణాలను వినియోగించడం వల్ల బ్యాటరీపై, చివరకు ఇంజిన్ పై ఒత్తిడి పడుతుంది. ఇలాంటి సమయంలో కారులోని ఏసీని ఆఫ్ చేయడం మంచిది.

**బంగారం ప్రియులకు షాక్.. మళ్లీ పెరుగుతున్న ధరలు..**

**తులం ఎంత ఉందంటే**

**ఓవర్ టేక్**

కొండలు, ఎత్తయిన ప్రదేశాల్లో రోడ్లపై ప్రయాణం చేసేటప్పుడు ముందు వాహనాలను ఓవర్ టేక్ చేయడానికి ప్రయత్నించకూడదు. దానివల్ల ఎదుట వచ్చే వాహనాలతో పాటు మీకు కూడా ప్రమాదం జరగొచ్చు. కొండలపై ఎత్తయిన రోడ్లకు పక్కనే లోతయిన ప్రదేశాలు ఉంటాయి. ముందు వాహనాన్ని ఓవర్ టేక్ సమయంలో ఏమాత్రం తేడా వచ్చినా పల్లపు ప్రాంతాల్లోకి కారు బోల్తా పడే ప్రమాదం ఉంది.

**గేర్ల వినియోగం**

కారును డ్రైవింగ్ చేసేటప్పుడు గేర్లను సక్రమంగా వినియోగించడం చాలా అవసరం. లేకపోతే నియంత్రణ చాలా కష్టమవుతుంది. ఉదాహరణకు మొదటి గేర్ లో ఎత్తుకు వెళితే, అదే గేర్ లో పల్లపు ప్రాంతానికి రావాలి.

**ఇంజిన్ బ్రేకింగ్**

కొండలపై ఎత్తయిన ప్రాంతాల నుంచి కిందకు వెళ్లినప్పుడు ఇంజిన్ బ్రేకింగ్ ఇంజిన్ బ్రేకింగ్ వినియోగించడం ఉపయోగంగా ఉంటుంది. బ్రేక్ పెడల్ వాడితే బ్రేక్ ప్యాడ్లు త్వరగా వేడెక్కుతాయి. దీని వల్ల ఒక్కోసారి బ్రేకులు పనిచేయకపోవచ్చు. ఇంజిన్ బ్రేకింగ్ వల్ల అలాంటి ఇబ్బందులు ఉండవు.

## భారీ తగ్గింపు ధరకే బెస్ట్ ఎలక్ట్రిక్ స్కూటర్..అసలైన ఆఫర్ ఇదే.!

ప్రస్తుతం మన దేశంలో ఎలక్ట్రిక్ స్కూటర్ల హవా నడుస్తోంది. ఎక్కడ చూసినా ఇ- స్కూటర్లు, ఇ- బైక్‌లు పరుగులు పెడుతున్నాయి. పల్లెల నుంచి పట్టణాల వరకూ వీటి వినియోగం పెరిగింది. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలను కొనుగోలు చేయడానికి ప్రజలు ఎంతో ఆసక్తి చూపుతున్నారు. ప్రముఖ కంపెనీలన్నీ ఇ-విభాగంలో ద్విచక్ర వాహనాలను విడుదల చేస్తున్నాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా ఈవీ స్కూటర్స్‌లో అనేక ఫీచర్లను ప్రవేశపెడుతున్నాయి. ఈ నేపథ్యంలో టీవీఎస్ కూడా తన ఎలక్ట్రిక్ వాహనాలను విస్తరించుకుంటూ పోతోంది. మార్కెట్‌లో తన స్థానాన్ని మరింత పదిలం చేసుకోవడానికి కృషి చేస్తోంది. ముఖ్యంగా తన ఐక్యూబ్ పోర్టుపోలియోను విస్తరించుకుంటూ పోతోంది. దానిలో కొత్త వేరియంట్లను విడుదల చేస్తోంది. అలాగే ధరలను తగ్గించి కొనుగోలుదారులకు మరింత అందుబాటులోకి తీసుకువస్తోంది. ప్రయాణ అవసరాల కోసం ఎలక్ట్రిక్ స్కూటర్‌ను కొనుగోలు చేయాలనుకుంటున్నారా, అందుబాటు ధరలో ఉండే స్కూటర్ కోసం ఎదురు చూస్తున్నారా, ఏమైనా తగ్గింపు లభిస్తే బాగుంటుందని భావిస్తున్నారా.. అయితే మీ నిరీక్షణకు తెర దింపేయ్యండి. వెంటనే స్కూటర్ కొనుగోలుకు ముహూర్తం పెట్టేసుకోండి. ఎందుకంటే ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ టీవీఎస్ తన ఐక్యూబ్ ఎలక్ట్రిక్ స్కూటర్లపై భారీ తగ్గింపును ప్రకటించింది. అత్యంత తక్కువ ధరకు బెస్ట్ బ్రాండ్ ఈవీ కొనుగోలు చేయాలనుకునేవారికి ఇదే మంచి అవకాశం. ఈ నేపథ్యంలో ఐక్యూబ్‌పై అందిస్తున్న తగ్గింపు ధరలను తెలుసుకుందాం. టీవీఎస్ ఐక్యూబ్ స్కూటర్‌కు మన దేశంలో మంచి డిమాండ్ ఉంది. ప్రముఖ బ్రాండ్ కావడంతో విక్రయాలు జోరుగా సాగుతున్నాయి ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ ఐదు వేర్వేరు ట్రిమ్ లెవెల్స్‌లో అందుబాటులో ఉంది. 2.2 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ తో వచ్చే స్కూటర్‌ను బేసిక్ వేరియంట్ అంటారు. అయితే దీని ధరలో కంపెనీ ఎలాంటి మార్పు చేయలేదు. 3.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌తో వస్తున్న ఐక్యూబ్ ఐ వేరియంట్ ధర రూ.1.56 లక్షల నుంచి రూ.1.40 లక్షలకు తగ్గింది. 3.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ కలిగిన ఐక్యూబ్ ఎస్‌టీ వేరియంట్ రూ.1.50 లక్షలకు అందుబాటులోకి వచ్చింది. గతంలో రూ.1.65 లక్షలు ఉండేది. ఐక్యూబ్ ఎస్‌టీ (5.3 కేడబ్ల్యూహెచ్) వేరియంట్ బ్యాటరీ సామర్థ్యం పెరిగింది. గతంలో 5.1 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ఉండేది. అలాగే ధర రూ.1.85 లక్షల నుంచి రూ.1.59 లక్షలకు తగ్గింది. సింగిల్ చార్జింగ్‌పై సుమారు 212 కిలోమీటర్లు పరుగులు తీస్తుంది. పైన తెలిపినవన్నీ ఎక్స్ షోరూమ్ ధరలు. ఎలక్ట్రిక్ వెహికల్స్‌పై రాష్ట్ర ప్రభుత్వాల ఇచ్చే సబ్సిడీ కారణగా వివిధ నగరాల్లో ధరలు మారే అవకాశం ఉంది.



## వేసవిలో చేతులపై టాన్ పేరుకుండా.. రంగుని మెరుగుపరిచేందుకు ఈ సింపుల్ టిప్స్ ట్రై చేయండి..



వేసవిలో ముఖాన్ని జాగ్రత్తగా చూసుకోవడం ఎంత ముఖ్యమో, చేతులను జాగ్రత్తగా చూసుకోవడం కూడా అంతే ముఖ్యం. అటువంటి పరిస్థితిలో చేతులపై టాన్ ను తొలగించడానికి ఇంట్లో ఉన్న కొన్ని వస్తువులను ఉపయోగించవచ్చు. ఇది చేతుల రంగును పెంచడమే కాదు వాటికి సహజమైన మెరుపును కూడా ఇస్తుంది. కనుక ఇంట్లోనే ఏ వస్తువులతో టాన్ రిమూవల్ మాస్క్ తయారు చేసుకోవచ్చో ఈ రోజు తెలుసుకుందాం.. వేసవి కాలం చాలా సమస్యలను తెస్తుంది. ముఖ్యంగా చర్మ సంరక్షణ విషయానికి వస్తే తీవ్రమైన సూర్యకాంతి, వేడి గాలుల కారణంగా చర్మం టాన్ అవ్వడం సర్వసాధారణం. దీంతో ముఖ సంరక్షణపై ఎక్కువ శ్రద్ధ చూపించే మనం.. చేతుల విషయంలో కేరింగ్ ను విస్మరిస్తాము. అయితే చేతులకు కూడా జాగ్రత్త అవసరం. ప్రత్యక్షంగా సూర్య కిరణాలు తాకడం వలన చేతుల రంగును మారుస్తాయి. అవి పొడిగా, ముదురు రంగులో కనిపిస్తాయి. టానింగ్ తొలగించడానికి మార్కెట్లో అనేక ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. అయితే కొన్నిసార్లు అవి ఖరీదైనవి, కొన్నిసార్లు రసాయనాల కారణంగా ప్రజలు వాటిని ఉపయోగించడానికి ఇష్టపడరు. అటువంటి పరిస్థితిలో సురక్షితమైన, సులభమైన పరిష్కారం వంటింటి చిట్కాలు. ఇంట్లో దొరికే పదార్థాలతో తయారుచేసిన మాస్కులు టానింగ్‌ను తగ్గించడమే కాదు చర్మానికి పోషణనిచ్చి, స్కిన్ కు సహజ మెరుపును తిరిగి ఇస్తాయి. కనుక వేసవిలో టానింగ్ వల్ల ప్రభావితమైన చేతుల రంగును మెరుగుపరచడంలో సహాయపడే కొన్ని సులభమైన, ప్రభావవంతమైన ఇంట్లో తయారుచేసే మాస్కుల గురించి ఈ రోజు తెలుసుకుందాం.. శనగపిండి, పసుపు, పెరుగు మాస్క్ వేసవిలో చేతులపై వచ్చే టానింగ్‌ను తొలగించడానికి శనగపిండి మాస్క్ ఒక అద్భుతమైన నివారణ. దీని కోసం 2 చెంచాల శనగపిండి, 1 చిటికెడు పసుపు , 1 చెంచా పెరుగు కలిపి పేస్ట్ తయారు చేసుకోవాలి. దీని తర్వాత దానికి కొన్ని చుక్కల నిమ్మరసం కలపండి. ఈ మిశ్రమాన్ని చేతులకు రాసుకుని 20 నిమిషాల తర్వాత చేతులు కడుక్కోవాలి. ఈ మాస్క్ ట్యానింగ్‌ను తొలగించడమే కాదు చర్మాన్ని తేమగా కూడా ఉంచుతుంది.

## కంటి నిండా నిద్ర పట్టట్లేదా..? ఇలా ఎందుకు జరుగుతుందో తెలుసా..?



నిద్రలేమి సమస్య ఈ రోజుల్లో చాలా మందిని వేధిస్తోంది. సరిపడా నిద్ర లేకపోతే ఆరోగ్యంపై చాలా చెడు ప్రభావాలు పడతాయి. ఈ నిద్రలేమికి ప్రధాన కారణాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకుని, ఒకే సమయానికి లేవడం శరీరానికి చాలా మంచిది. కానీ ఈ సమయాలను తరచూ మార్చడం వల్ల శరీరం గందరగోళానికి గురై నిద్ర పట్టకపోవచ్చు. అందుకే ఒకే సమయానికి నిద్రపోవడం అలవాటు చేసుకోవాలి. చాలా మంది పడుకునే ముందు ఫోన్ ను ఎక్కువగా చూస్తుంటారు. ఇది మెదడును నిద్ర మోడ్ లోకి వెళ్లనివ్వదు. మొబైల్ స్క్రీన్ నుండి వచ్చే నీలి రంగు కాంతి నిద్రకు సహాయపడే హార్మోన్ల ఉత్పత్తిని తగ్గిస్తుంది. కాబట్టి పడుకునే ముందు కనీసం ఒక గంట పాటు మొబైల్ కు దూరంగా ఉండటం మంచిది. రాత్రిపూట కాఫీ, టీ వంటి కెఫిన్ ఉన్న డ్రింక్ లు తాగడం వల్ల నిద్రకు ఆటంకం కలుగుతుంది. కెఫిన్ మెదడును చురుకుగా ఉంచి నిద్రను దూరం చేస్తుంది. అందుకే సాయంత్రం తర్వాత ఈ డ్రింక్ లను తగ్గించుకోవడం మంచిది. రాత్రి సమయంలో ఎక్కువగా తింటే అజీర్తి సమస్యలు వస్తాయి. ఇది నిద్రకు భంగం కలిగిస్తుంది. నిద్రపోవడానికి కనీసం రెండు గంటల ముందు తేలికపాటి భోజనం చేయడం ఉత్తమం. రోజూ కొంత సమయం వ్యాయామానికి కేటాయించడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. వ్యాయామం ఒత్తిడిని తగ్గించి మంచి నిద్ర పట్టడానికి సహాయపడుతుంది. వాకింగ్, యోగా, స్విమ్మింగ్ వంటివి మనసుకు, శరీరానికి విశ్రాంతినిస్తాయి. పగటిపూట ఎక్కువ గంటలు నిద్రపోతే రాత్రిపూట నిద్ర పట్టదు. మధ్యాహ్నం కాసేపు విశ్రాంతి తీసుకోవాలనుకుంటే, 15 నుండి 20 నిమిషాలకు మించి నిద్రపోవద్దు. సాయంత్రం 3 గంటల తర్వాత పడుకోవడం మంచిది కాదు. ప్రస్తుత బిజీ లైఫ్‌లో పని ఒత్తిడి, వ్యక్తిగత ఒత్తిడి నిద్రను దెబ్బతీస్తున్నాయి. ఒత్తిడిని తగ్గించుకోవడానికి మెదడుకు విశ్రాంతినిచ్చే పనులు చేయాలి. ధ్యానం, యోగా, పాటలు వినడం, పుస్తకాలు చదవడం వంటివి మనసుకు ప్రశాంతతను ఇస్తాయి. నిద్రపోయే గది చాలా చల్లగా గానీ, చాలా వేడిగా గానీ ఉండకూడదు. గాలి బాగా వచ్చేలా చూసుకోవాలి. అలాగే పడుకునే మంచం కూడా సౌకర్యవంతంగా ఉండాలి. ఇవి నిద్రకు ఆటంకం లేకుండా చేస్తాయి. మద్యం సేవించడం, పొగ త్రాగడం, జంక్ ఫుడ్ తినడం వంటి అలవాట్లు నిద్రను దెబ్బతీస్తాయి. వీటిని తగ్గించి తాజా పండ్లు, కూరగాయలు, తేలికపాటి రాత్రి భోజనం వంటి ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పాటించడం వల్ల నిద్ర మెరుగుపడుతుంది. నిద్రలేమిని చిన్న సమస్యగా తీసిపారేయకూడదు. ఇది ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. ఈ చిన్న చిన్న కారణాలను గుర్తించి వాటిని సరిచేసుకుంటే మళ్లీ చక్కటి నిద్రను పొందవచ్చు.

## మీ శరీరానికి కావాల్సిన పోషకాలు వీటిలో ఫుల్ ఉంటాయి..! తినడం అస్సలు మిస్సవ్వొద్దు..!



బాదంలో శరీరానికి అవసరమైన అనేక పోషకాలు ఉంటాయి. వీటిని రాత్రి నానబెట్టి ఉదయం తినడం వల్ల ఆరోగ్యానికి అనేక రకాల లాభాలు కలుగుతాయి. జీర్ణం, గుండె ఆరోగ్యం, మెదడు పనితీరు, బరువు నియంత్రణ, నిద్ర సమస్యలు వంటి వాటికి బాదం ఎంతో సహాయపడుతుంది. బాదం గింజలు ఆరోగ్యానికి చాలా మంచివి. అయితే వీటిని నానబెట్టి తింటే ఇంకా ఎక్కువ ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా పరగడుపున తింటే శరీరానికి ఎన్నో పోషకాలు అందుతాయి. రోజూ ఇలా చేయడం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుంది. రాత్రి పడుకునే ముందు బాదం గింజలను నీటిలో నానబెట్టాలి. ఉదయం వాటిని నీటిలోంచి తీసి వాటిపై ఉన్న పొట్టును తీసేసి తినాలి. ఇలా తింటే బాదంలో ఉన్న పోషకాలు శరీరానికి సులభంగా అందుతాయి. నానబెట్టిన బాదంలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణ సంబంధిత సమస్యలను తగ్గిస్తుంది. మలబద్ధకం, అజీర్ణం వంటి వాటి నుంచి ఉపశమనం కలిగించి జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి బాదం మంచి ఆప్షన్. ఇందులో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు ఆకలిని నియంత్రించి ఎక్కువగా తినకుండా ఆపుతాయి. తక్కువ కేలరీలు ఉన్నా ఎక్కువ పోషణను అందించే బాదం శరీరాన్ని ఉత్సాహంగా ఉంచుతుంది. బాదంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు గుండెను కాపాడటంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. ఇవి శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించి మంచి కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతాయి. దీని వల్ల గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది. ప్రతిరోజూ ఉదయాన్నే పరగడుపున బాదం తినడం వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. బాదంలో ఉండే విటమిన్ ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ మెదడు కణాల ఎదుగుదలకు సహాయపడతాయి. విద్యార్థులు తరచుగా దీన్ని తీసుకుంటే జ్ఞాపకశక్తి పెరుగుతుంది. బాదంలో ఉండే మెగ్నీషియం అనే ఖనిజం నరాలను ప్రశాంతంగా ఉంచి మంచి నిద్ర పట్టడానికి సహాయపడుతుంది. నిద్రలేమితో బాధపడే వారు దీన్ని తినడం వల్ల నిద్రలో మార్పును గమనించవచ్చు. రోజూ కొన్ని బాదం లను నానబెట్టి తినే అలవాటు చేసుకోవడం వల్ల ఎన్నో శారీరక, మానసిక ప్రయోజనాలు పొందవచ్చు.

## కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి ఉత్తమ వ్యాయామాల గురించి మీకు తెలుసా..?



వేయించిన ఆహారాలు, ఒత్తిడి క్రమంగా కాలేయాన్ని బలహీనపరుస్తాయని చెబుతున్నారు నిపుణులు. మందుల సహాయం తీసుకునే ముందు కాలేయాన్ని లోపలి నుండి బలోపేతం చేసే కొన్ని వ్యాయామాల గురించి తెలుసుకుందాం. మీ కాలేయం సంవత్సరాల తరబడి ఫిట్‌గా, చురుగ్గా ఉండాలని మీరు కోరుకుంటే, ఉత్తమ.. శరీరంలోని ప్రతి భాగం చాలా ముఖ్యమైనది. కానీ ఈ యంత్రం ఇంజిన్ బలహీనంగా మారితే ఏం జరుగుతుంది? మన శరీరంలో కాలేయం ఎంతో ముఖ్యమైది. ఇది శరీరంలోని అతి ముఖ్యమైన, కష్టపడి పనిచేసే అవయవాలలో ఒకటి. కాలేయం ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడటమే కాకుండా శరీరం నుండి విషపూరిత అంశాలను తొలగించడానికి కూడా పనిచేస్తుంది.

### కపాలభాతి ప్రాణాయామం

ఇది కాలేయానికి అత్యంత ప్రభావవంతమైన యోగా ఆసనం అని భావిస్తారు. ఈ ప్రాణాయామంలో వేగంగా గాలి వదులుతూ కడుపు లోపలికి, బయటకు కదిలిస్తూ ఉంటుంది. ఇది కాలేయాన్ని శుభ్రపరుస్తుంది. కొవ్వు పేరుకుపోకుండా నిరోధిస్తుంది. రోజూ 5-10 నిమిషాలు కపలాభతి చేయడం వల్ల కాలేయ పనితీరు మెరుగుపడుతుంది. కపలాభతి అనేది ఒక శక్తివంతమైన ప్రాణాయామం, దీనిలో శ్వాసను వదులుతున్నప్పుడు ఉదర కండరాలు వేగంగా సంకోచిస్తూ సడలిస్తుంటాయి. ఇది కేవలం శ్వాస ప్రక్రియ మాత్రమే కాదు, ఒక రకమైన డీటాక్స్ కూడా.

### కాలేయానికి ఎలా ఉపయోగపడుతుంది?

కొవ్వు పేరుకుపోకుండా నిరోధిస్తుంది: కపలాభతి కడుపులోని అంతర్గత అవయవాలను సక్రియం చేస్తుంది. ఇది కాలేయంపై పేరుకుపోయిన కొవ్వును తగ్గిస్తుంది. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది: ఈ ప్రాణాయామం కాలేయం వైపు రక్త ప్రవాహాన్ని పెంచుతుంది. కణాలు ఎక్కువ ఆక్సిజన్‌ను అందించడానికి, మెరుగ్గా పనిచేయడానికి వీలు కల్పిస్తుంది. డీటాక్స్‌లో సహాయపడుతుంది: కపలాభతి శరీరం నుండి విషపూరిత అంశాలను తొలగిస్తుంది. కాలేయం పనిని సులభతరం చేస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది: మానసిక ఒత్తిడి కాలేయ ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. కపలాభతి మనస్సును ప్రశాంతపరుస్తుంది. మరియు హార్మోన్లను సమతుల్యంగా ఉంచుతుంది. మీ కాలేయం ఆరోగ్యంగా ఉండాలని, జీవితాంతం వ్యాధులకు దూరంగా ఉండాలని మీరు కోరుకుంటే, ప్రతి ఉదయం కేవలం 10 నిమిషాలు కపలాభతి ప్రాణాయామం చేయడం అలవాటు చేసుకోండి. యోగ ఒక బహుమతి లాంటిది. ఇది ఎటువంటి ఖర్చు లేకుండా మిమ్మల్ని అంతర్గతంగా ఆరోగ్యంగా చేస్తుంది.


## రాత్రి పూట వెల్లుల్లి తింటే ఆరోగ్యానికి ఎన్ని లాభాలో తెలుసా..?



వెల్లుల్లి ఒక అద్భుతమైన ఔషధ గుణాలు కలిగిన పదార్థం. రాత్రి పడుకునే ముందు పచ్చి వెల్లుల్లిని తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఇది ఒత్తిడిని తగ్గించడంతో పాటు నిద్రను మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యం, షుగర్, కొలెస్ట్రాల్, బరువు నియంత్రణలోనూ సహాయపడుతుంది. వెల్లుల్లిని రాత్రి పడుకునే ముందు తింటే మన శరీరానికి ఎన్నో లాభాలు కలుగుతాయి. వెల్లుల్లిలో ఉండే సహజ గుణాలు శరీరాన్ని శుభ్రం చేసి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. పచ్చి వెల్లుల్లి మన శరీరాన్ని, మనసును రిలాక్స్ చేస్తుంది. ఒత్తిడిని తగ్గించి నిద్ర సమస్యలను దూరం చేస్తుంది. మెదడు నాడీ వ్యవస్థపై మంచి ప్రభావం చూపి గాఢమైన నిద్ర పట్టేలా చేస్తుంది. నిద్రలేమితో బాధపడే వారికి ఇది చాలా ఉపయోగపడుతుంది. వెల్లుల్లి శరీరంలోని గ్లూకోజ్ స్థాయిలను బ్యాలెన్స్ చేస్తుంది. ఇన్సులిన్ పనితీరును మెరుగుపరుస్తుంది. షుగర్ ఉన్నవారికి ఇది సహజ ఔషధంలా పని చేస్తుంది. రోజూ తగిన మోతాదులో తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. పచ్చి వెల్లుల్లి తినడం వల్ల అధిక కొలెస్ట్రాల్ సమస్య తగ్గుతుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి శరీరానికి అవసరమైన మంచి కొలెస్ట్రాల్ ను పెంచుతుంది. దీనివల్ల గుండె జబ్బుల నుంచి రక్షణ లభిస్తుంది. వెల్లుల్లిలో యాంటీబాక్టీరియల్, యాంటీవైరల్, యాంటీఫంగల్ గుణాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని రోగాల నుంచి కాపాడతాయి. తరచుగా జలుబు, దగ్గు, జ్వరం వచ్చే వారికి ఇది ఒక రక్షణ కవచంలా పని చేస్తుంది. పచ్చి వెల్లుల్లి శరీరంలోని కొవ్వును వేగంగా కరిగించడానికి సహాయపడుతుంది. ఇది మెటబాలిజంను పెంచి బరువు తగ్గాలనుకునే వారికి ఉపయోగపడుతుంది. ఆకలిని నియంత్రించడం వల్ల ఎక్కువగా తినే అలవాటు తగ్గుతుంది. ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు ఒకటి లేదా రెండు వెల్లుల్లి రెబ్బలు తినడం వల్ల మన ఆరోగ్యానికి ఎన్నో లాభాలు కలుగుతాయి. ఇది పూర్తిగా సహజమైన పద్ధతి. అయితే ఏవైనా అనూహ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే నిపుణుల సలహా తీసుకోవాలి.

## జామకాయ అనుకునేరు.. కానేకాదు! ఇదోక ప్రకృతి వరం.. క్యాన్సర్, ఊబకాయంకి దివ్యౌషధం..





ఆరోగ్యానికి మేలు చేసే కూరగాయలలో చయోటే అదేనండీ సీమ వంకాయ ఒకటి. దీనిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. బాటిల్ గోర్డ్ లేదా సోరకాయ జాతికి చెందిన ఈ కూరగాయ.. పోషకాలకు మూలం. ఇది ఊబకాయం, ప్రాణాంతక క్యాన్సర్‌లను నివారించడంలో బలేగా సహాయపడుతుంది.. ప్రతిరోజూ మనం వంట కోసం వివిధ రకాల కూరగాయలను ఉపయోగిస్తుంటాం.. అవి నాలుకకు రుచికరంగా ఉండటమే కాకుండా, ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుంటాయి. అలాంటి కూరగాయలలో చయోటే అదేనండీ సీమ వంకాయ ఒకటి. దీనిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. బాటిల్ గోర్డ్ లేదా సోరకాయ జాతికి చెందిన ఈ కూరగాయ.. పోషకాలకు మూలం. ఇది ఊబకాయం, ప్రాణాంతక క్యాన్సర్‌లను నివారించడంలో బలేగా సహాయపడుతుంది. మరి వీటిని తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం..

**గుండె ఆరోగ్యానికి సప్లిమెంట్**

సీమ వంకాయలలో ఫైటోకెమికల్స్ అధికంగా ఉంటాయి. ఇవి రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడంలో, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. అలాగే ఇందులో ఉండే మైరిసెటిన్ కొలెస్ట్రాల్, వాపు, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది.

**చర్మ క్యాన్సర్ నివారణకు దివ్యౌషధం**

సీమ వంకాయ లోప, బయటి తొక్కలో క్యాన్సర్‌ను నివారించగల యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది చర్మ క్యాన్సర్‌ను నివారించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది.

**హిందీ సప్లిమెంటరీ పరీక్షకు ఒకేఒక్కడు..**

**ఇన్విజిలేటర్లేమో ముగ్గురు!**

శరీరంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం

శరీరంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి సీమ వంకాయ ఒక గొప్ప ఆహారం. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది టైప్ 2 డయాబెటిస్ రోగులు తినడానికి ఉత్తమమైన కూడా.

**లివర్ ఆరోగ్యాన్ని కాపాడుతుంది**

సీమ వంకాయకు కాలేయంలో అనవసరమైన కొవ్వు పేరుకుపోకుండా నిరోధించే సామర్థ్యం ఉంది. గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఇది మంచి ఆహారం. ఎందుకంటే దీనిలోని %దీ%9 ప్రోటీన్ పిండం అభివృద్ధికి, ముఖ్యంగా మెదడు, వెన్నుపాము అభివృద్ధికి సహాయపడుతుంది. ఇది అకాల జనన అవకాశాలను తగ్గిస్తుంది. అధ్యయనాల ప్రకారం సీమ వంకాయలో లుకేమియా, గర్భాశయ క్యాన్సర్ వంటి కొన్ని క్యాన్సర్ కణాల పెరుగుదలను నెమ్మదింపజేసే ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. వంకాయలోని యాంటీఆక్సిడెంట్లు మరియు పోషకాలు కణాల నష్టాన్ని నివారించడంలో సహాయపడతాయి. ఇది శరీరం యొక్క వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తుందని అనేక అధ్యయనాలు చూపించాయి. అలాగే, ఈ వంకాయ వాపుకు దివ్యౌషధం. విటమిన్ సి సమృద్ధిగా ఉండే ఈ కూరగాయ వర్షాకాలం, శీతాకాలంలో సాధారణంగా కనిపించే వివిధ బాక్టీరియల్, వైరల్ ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి భలేగా సహాయపడుతుంది.

## ఇలాంటి గుణాలున్నావారు నిత్య అసంతృప్తి వాదులు.. వీరు సుఖంగా ఉండరు.. ఎదుటివారు ఉంటే ఓర్వలేరు..



మహాభారతంలోని ముఖ్యమైన పాత్రలలో ఒకరు విదురుడు. అంబిక దాసికి, వ్యాసుడికి జన్మించినవాడు విదురుడు. అతని తెలివితేటల కారణంగా ప్రజలు ఇప్పటికీ విదురుడిని గుర్తుంచుకుంటారు. విదురుడు తన జ్ఞానం, అనుభవం ద్వారా ధృతరాష్ట్రునికి చెప్పిన నీతులను విదుర నీతిగా ప్రసిద్ధిగంచాయి. వీటిని పాటించడం వల్ల జీవితం అత్యున్నత స్థాయిలో ఉంటుందని పండితులు చెబుతారు. అదే విధంగా మనిషి జీవితంలో ముందుకు సాగాలంటే సరైన మార్గదర్శకత్వం అవసరం.. అని విదుర్ నీతిలో అనేక విషయాలు చెప్పబడ్డాయి. మనిషి జీవితంలో ముందుకు సాగాలంటే ప్రతికూల ఆలోచనలు వదిలి సానుకూల ఆలోచనలు చేయాలి. మంది గొప్ప వ్యక్తుల జీవితాలు, ఆలోచనల నుంచి ప్రేరణ పొందవచ్చు. అలాంటి ఆలోచనలు జీవితంలో ముందుకు సాగడానికి ప్రతి ఒక్కరికీ సహాయపడతాయి. మహాభారతంలోని ముఖ్యమైన పాత్రలలో మహాత్మా విదురుడు ఒకరు. అతని తెలివితేటలు, జ్ఞానం, కృష్ణ భక్తీ వలన విదురుడిని నేటికీప్రజలు గుర్తుంచుకుంటారు. మహాత్మా విదురుడు చెప్పిన విధానాలను విదుర నీతి అంటారు. మహాత్మా విదురుడు ఎప్పుడూ అసంతృప్తిగా ఉండే వ్యక్తుల గురించి తన నీతి శాస్త్రంలో చెప్పాడు. వీరు ఎప్పుడు సంతోషంగా ఉండరు.. దుఃఖ పడుతూనే జీవితాన్ని గడిపెస్తారని అన్నారు. అసూయ విదుర నీతి ప్రకారం ఇతరుల పురోగతిని చూసి అసూయపడే వ్యక్తి తన జీవితంలో ఎప్పుడూ విచారంగా ఉంటాడు. ఈ రకమైన గుణం అంటే అసూయ గుణం వ్యక్తులకు ఆత్మవిశ్వాసం తక్కువగా ఉంటుంది. అసూయతో జీవించే వ్యక్తి అవతలి వ్యక్తిలో ప్రతికూలత ఆలోచనలను కూడా పెంచుతాడు. ద్వేషించే గుణం ద్వేషం లేదా అసహ్యం అనేది మిమ్మల్ని లోపలి నుంచి దహించి వేసే భావన . ఇతరుల పట్ల అకారణ ద్వేషం ఉన్న వ్యక్తి చివరికి ప్రతికూలత ను ఒంటరితనాన్ని ఎంచుకుంటాడు. అది తప్ప వీరికి మరేమీ మిగలదు. ఇతరులను ద్వేషించే వ్యక్తి తన దగ్గరి బంధువుల నుంచి కూడా దూరం అవుతాడు.

### గబ్బిలాల నుంచి వీటిని నేర్చుకుంటే.. జీవితంలో ఎప్పటికీ బాధపడరు.

అసంతృప్తి జీవితంలో సంతోషంగా ఉండాలంటే ఉన్నదానితో సంతృప్తి చెందాలి. విదుర నీతి ప్రకారం తనకి ఉన్న దానితో సంతృప్తి చెందని వ్యక్తి ఎల్లప్పుడూ అసంతృప్తిగా ఉంటాడు. అలాంటి వారికి ఆనంద సాధనాలు ఉన్నప్పటికీ వారు ఎప్పుడూ సంతోషంగా ఉండరు.

### కోపం- అనుమానం

కోపంగా ఉన్న వ్యక్తి జీవితంలో ఎప్పుడూ దుఃఖం ఉంటుందని మహాత్మా విదురుడు అన్నాడు. అధికంగా కోపం తెచ్చుకునే వ్యక్తి జీవితంలో సంబంధాలపై ప్రభావం చూపిస్తుంది. సంబంధాలను కూడా పాడు చేస్తుంది. ఇంకా విదుర నీతిలో ప్రతి చిన్న విషయాన్ని అనుమానించి, తన జీవితాన్ని నిత్యం సందేహంతో గడిపే వ్యక్తి జీవితం దుఃఖించదాంతోనే గడిచిపోతుందని చెప్పాడు. ఇతరులపై ఆధారపడి ఉండటం కష్టపడి పనిచేయడం ద్వారానే విజయం లభిస్తుంది. కష్టపడి పనిచేయడం మానేసి ఇతరులపై ఆధారపడే వ్యక్తికి సమాజంలో తగినంత గౌరవం లభించదు. అలాంటి వ్యక్తి ఎల్లప్పుడూ సంతోషంగా ఉండడు.

# ఐటీఆర్ దాఖలు చేసే ముందు ఈ రెండు పనులు చేయండి.. లేకుంటే మీకు రీఫండ్ రాదు!




ఫారం 26 అనేది మీ పాన్ నంబర్ నుండి ఎంత పన్ను తగ్గించబడిందో, ఎంత పన్ను జమ అవుతుందో చూపించే పన్ను క్రెడిట్ స్టేట్‌మెంట్. ఇందులో జీతం, బ్యాంకు వడ్డీ, ఆస్తి కొనుగోలు, మ్యూచువల్ ఫండ్ పెట్టుబడి వంటి సమాచారం ఉంటుంది. ఇందులో ఏదైనా ఎంట్రీ తప్పిపోతే.. ప్రతి సంవత్సరం ఆదాయపు పన్ను రిటర్న్ (ఐటీఆర్) దాఖలు చేసే సమయం వచ్చినప్పుడు చాలా మంది పన్ను చెల్లింపుదారులు తొందరపడి తమ రిటర్న్‌లను దాఖలు చేస్తారు. కానీ మీరు ఆదాయపు పన్ను శాఖ నుండి నోటీసు అందుకోకూడదనుకుంటే లేదా మీ పన్ను వాపసు నిలిచిపోయినట్లయితే, దాఖలు చేసే ముందు, ఖచ్చితంగా ఫారమ్ 26%వార్షిక సమాచార ప్రకటన తనిఖీ చేయండి. ఫారం 26% అనేది మీ పాన్ నంబర్ నుండి ఎంత పన్ను తగ్గించబడిందో, ఎంత పన్ను జమ అవుతుందో చూపించే పన్ను క్రెడిట్ స్టేట్‌మెంట్. ఇందులో జీతం, బ్యాంకు వడ్డీ, ఆస్తి కొనుగోలు, మ్యూచువల్ ఫండ్ పెట్టుబడి వంటి సమాచారం ఉంటుంది. ఇందులో ఏదైనా ఎంట్రీ తప్పిపోతే, మీరు పన్ను క్రెడిట్ పొందడంలో సమస్యను ఎదుర్కోవలసి ఉంటుంది. అందువల్ల రిటర్న్ దాఖలు చేసే ముందు అన్ని ఎంట్రీలు సరిగ్గా నమోదు అయ్యాయో నిర్ధారించుకోవడం ముఖ్యం.

**ఫారమ్ 26% ని తనిఖీ చేయాలి:**

అనేది ఫారం 26% కంటే ఎక్కువ సమాచారాన్ని అందించే వివరణాత్మక పత్రం. ఇది బ్యాంకు నుండి పొందిన వడ్డీ, డివిడెండ్, షేర్లు, మ్యూచువల్ ఫండ్ల కొనుగోలు, అమ్మకం, అద్దె, విదేశీ లావాదేవీలు, క్రెడిట్ కార్డ్ ఖర్చుల గురించి సమాచారాన్ని కలిగి ఉంటుంది. అనేది మీ మొత్తం ఆర్థిక ప్రొఫైల్ బ్లూప్రింట్, ఇది పన్ను శాఖ వద్ద అందుబాటులో ఉంటుంది. మీరు మీ ఐటీఆర్‌లో ఎటువంటి సమాచారాన్ని పూరించకపోయినా, అదిలో నమోదు చేయబడితే, మీకు తర్వాత ఆదాయపు పన్ను శాఖ నుండి నోటీసు రావచ్చు. అందువల్ల ని తనిఖీ చేయడం చాలా ముఖ్యం. అలాగే ఏదైనా వ్యత్యాసం గమనించినట్లయితే, పోర్టల్‌లో అభిప్రాయాన్ని అందించండి.

**ఎప్పటి వరకు ఐటీఆర్ దాఖలు చేయవచ్చు?**

2025-26 అసెస్‌మెంట్ సంవత్సరానికి ఐటీఆర్ దాఖలు చేయడానికి చివరి తేదీ జూలై 31, 2025 (ఆడిట్ కాని సందర్భాలలో). ఫారమ్‌లు ఇంకా పూర్తిగా అప్‌డేట్ చేసినప్పటికీ.. మీరు ఫారమ్ 26% ని తనిఖీ చేయడం ద్వారా మీ ఐటీఆర్ ని ఇప్పుడే ప్రారంభించవచ్చు. ఫారమ్ 26% ని తనిఖీ చేయడం ఒక చిన్న దశ కానీ చాలా ముఖ్యమైన దశ. ఇది మీ రిటర్న్‌ను సరిగ్గా ఉంచడమే కాకుండా, పన్ను వాపసులో జాప్యం, నోటీసు వంటి సమస్యలను కూడా నివారించవచ్చు.

# ప్రపంచంలో అత్యధిక బంగారు నిల్వలు కలిగిన టాప్ 5 దేశాలు.. ఈ జాబితాలో భారతదేశం ఉందా?











అతిపెద్ద బంగారు గని నిల్వలు కలిగిన టాప్ 5 దేశాలు: ప్రపంచంలోనే అత్యంత విలువైన లోహాలలో బంగారం ఒకటి. పురాతన కాలం నుండి బంగారాన్ని వివిధ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారు. ఈ లోహాన్ని కనీసం 5,000 సంవత్సరాల క్రితం పురాతన ఈజిప్టు నుండి ఉపయోగించారు. అక్కడ దీనిని సమాధులు, దేవాలయాలు, ఇతర వస్తువులను అలంకరించడానికి ఉపయోగించారు. ఆధునిక కాలంలో కూడా బంగారాన్ని కరెన్సీ, ఆభరణాలు, ఎలక్ట్రానిక్స్‌లో ఉపయోగిస్తున్నారు. ప్రపంచంలో అత్యధిక బంగారు నిల్వలు కలిగిన మొదటి ఐదు దేశాల గురించి తెలుసుకుందాం. అతిపెద్ద బంగారు గని నిల్వలు కలిగిన టాప్ 5 దేశాలు: ప్రపంచంలోనే అత్యంత విలువైన లోహాలలో బంగారం ఒకటి. పురాతన కాలం నుండి బంగారాన్ని వివిధ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారు. ఈ లోహాన్ని కనీసం 5,000 సంవత్సరాల క్రితం పురాతన ఈజిప్టు నుండి ఉపయోగించారు. అక్కడ దీనిని సమాధులు, దేవాలయాలు, ఇతర వస్తువులను అలంకరించడానికి ఉపయోగించారు. ఆధునిక కాలంలో కూడా బంగారాన్ని కరెన్సీ, ఆభరణాలు, ఎలక్ట్రానిక్స్‌లో ఉపయోగిస్తున్నారు. ప్రపంచంలో అత్యధిక బంగారు నిల్వలు కలిగిన మొదటి ఐదు దేశాల గురించి తెలుసుకుందాం.

1 / 6

ఆస్ట్రేలియా జియోలాజికల్ సర్వే డేటా ప్రకారం, ఆస్ట్రేలియా ప్రపంచంలోనే అతిపెద్ద బంగారు నిల్వలను కలిగి ఉంది. 10,000 టన్నులు, ఎనర్జీ నివేదించింది. 2019లో, చైనా, భారతదేశం తర్వాత ఆస్ట్రేలియా రెండవ అతిపెద్ద బంగారు ఉత్పత్తిదారుగా నిలిచింది. దాని ఉత్పత్తి స్థాయిని 2018లో 315 టన్నుల నుండి 330 టన్నులకు పెంచింది. న్యూ సౌత్ వేల్స్‌లోని న్యూక్రెస్ట్‌లో ఉన్న కాడియా వ్యాలీ గని ప్రపంచంలోని అతిపెద్ద బంగారు నిక్షేపాలలో ఒకటి. ప్రపంచంలోనే అతిపెద్ద మైనింగ్ కంపెనీ అయిన ప్రధాన కార్యాలయం మెల్‌బోర్న్‌లో ఉంది. రెండవ అతిపెద్ద కంపెనీ రియో ??టింటో, ఆస్ట్రేలియాలో అనేక గనులను కలిగి ఉంది. ఆస్ట్రేలియా-జియోలాజికల్ సర్వే డేటా ప్రకారం, ఆస్ట్రేలియా ప్రపంచంలోనే అతిపెద్ద బంగారు నిల్వలను కలిగి ఉంది. 10,000 టన్నులు, ఎనర్జీ నివేదించింది. 2019లో, చైనా, భారతదేశం తర్వాత ఆస్ట్రేలియా రెండవ అతిపెద్ద బంగారు ఉత్పత్తిదారుగా నిలిచింది. దాని ఉత్పత్తి స్థాయిని 2018లో 315 టన్నుల నుండి 330 టన్నులకు పెంచింది. న్యూ సౌత్ వేల్స్‌లోని న్యూక్రెస్ట్‌లో ఉన్న కాడియా వ్యాలీ గని ప్రపంచంలోని అతిపెద్ద బంగారు నిక్షేపాలలో ఒకటి. ప్రపంచంలోనే అతిపెద్ద మైనింగ్ కంపెనీ అయిన ప్రధాన కార్యాలయం మెల్‌బోర్న్‌లో ఉంది. రెండవ అతిపెద్ద కంపెనీ రియో ??టింటో, ఆస్ట్రేలియాలో అనేక గనులను కలిగి ఉంది.

2 / 6

రష్యా జాబితా ప్రకారం.. ప్రపంచంలోనే అతిపెద్ద బంగారు నిల్వలు కలిగిన దేశాల జాబితాలో రష్యా 5,300 టన్నులతో రెండవ స్థానంలో ఉంది. 2019లో రష్యా మూడవ అతిపెద్ద బంగారు ఉత్పత్తిదారుగా నిలిచింది. రష్యాలోని తూర్పు సైబీరియాలోని క్రాస్నోయార్స్క్ ప్రాంతంలో ఉన్న పాలియస్ గోల్డ్ ఒలింపియాడా బంగారు గని, ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆపరేటింగ్ బంగారు గని. రష్యా- %ఖూ+ూ% జాబితా ప్రకారం.. ప్రపంచంలోనే అతిపెద్ద బంగారు నిల్వలు కలిగిన దేశాల జాబితాలో రష్యా 5,300 టన్నులతో రెండవ స్థానంలో ఉంది. 2019లో రష్యా మూడవ అతిపెద్ద బంగారు ఉత్పత్తిదారుగా నిలిచింది. రష్యాలోని తూర్పు సైబీరియాలోని క్రాస్నోయార్స్క్ ప్రాంతంలో ఉన్న పాలియస్ గోల్డ్ ఒలింపియాడా బంగారు గని, ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆపరేటింగ్ బంగారు గని.

3 / 6

దక్షిణాఫ్రికా- 3,200 టన్నుల బంగారు నిల్వలతో దక్షిణాఫ్రికా అతిపెద్ద బంగారు గనుల నిల్వల జాబితాలో మూడవ స్థానంలో ఉంది. 2006 వరకు, దక్షిణాఫ్రికా ప్రపంచంలోనే అత్యధికంగా బంగారం ఉత్పత్తి చేసే దేశంగా ఉండేది. 1970లో, దక్షిణాఫ్రికా ఇప్పటివరకు అత్యధికంగా 995 టన్నుల బంగారు ఉత్పత్తిని ఉత్పత్తి చేసింది. దీని ఉత్పత్తి 2018లో 117 టన్నుల నుండి 2019లో 90 టన్నులకు తగ్గింది. దక్షిణాఫ్రికా- 3,200 టన్నుల బంగారు నిల్వలతో దక్షిణాఫ్రికా అతిపెద్ద బంగారు గనుల నిల్వల జాబితాలో మూడవ స్థానంలో ఉంది. 2006 వరకు, దక్షిణాఫ్రికా ప్రపంచంలోనే అత్యధికంగా బంగారం ఉత్పత్తి చేసే దేశంగా ఉండేది. 1970లో, దక్షిణాఫ్రికా ఇప్పటివరకు అత్యధికంగా 995 టన్నుల బంగారు ఉత్పత్తిని ఉత్పత్తి చేసింది. దీని ఉత్పత్తి 2018లో 117 టన్నుల నుండి 2019లో 90 టన్నులకు తగ్గింది.

4 / 6

అమెరికా- యునైటెడ్ స్టేట్స్ 3,000 టన్నుల బంగారు నిల్వలను కలిగి ఉంది.ప్రపంచంలో నాల్గవ స్థానంలో ఉంది. దీని ఉత్పత్తి స్థాయి 2018లో 226 టన్నుల నుండి 2019లో 200 టన్నులకు పడిపోయింది. న్యూమాంట్ నెవాడాలో కార్లిన్ ట్రెండ్ గనిని కలిగి ఉంది. ఉత్పత్తి స్థాయిలు తగ్గినప్పటికీ, అమెరికా నాల్గవ స్థానంలో ఉంది. అమెరికా యునైటెడ్ స్టేట్స్ 3,000 టన్నుల బంగారు నిల్వలను కలిగి ఉంది.ప్రపంచంలో నాల్గవ స్థానంలో ఉంది. దీని ఉత్పత్తి స్థాయి 2018లో 226 టన్నుల నుండి 2019లో 200 టన్నులకు పడిపోయింది. న్యూమాంట్ నెవాడాలో కార్లిన్ ట్రెండ్ గనిని కలిగి ఉంది. ఉత్పత్తి స్థాయిలు తగ్గినప్పటికీ, అమెరికా నాల్గవ స్థానంలో ఉంది.

5 / 6

ఇండోనేషియా- ప్రపంచంలోనే అతిపెద్ద బంగారు నిల్వలు కలిగిన దేశాల జాబితాలో ఇండోనేషియా 2,600 టన్నులతో ఐదవ స్థానంలో ఉంది. ఇండోనేషియా ప్రపంచంలో ఆరవ అతిపెద్ద బంగారు ఉత్పత్తిదారు, ఇక్కడ ఉత్పత్తి 2018లో 135 టన్నుల నుండి 2019లో 160 టన్నులకు పెరిగింది. ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఆపరేటింగ్ బంగారు గని ఇక్కడ ఉంది. ఇండోనేషియా ప్రపంచంలోనే అతిపెద్ద బంగారు నిల్వలు కలిగిన దేశాల జాబితాలో ఇండోనేషియా 2,600 టన్నులతో ఐదవ స్థానంలో ఉంది. ఇండోనేషియా ప్రపంచంలో ఆరవ అతిపెద్ద బంగారు ఉత్పత్తిదారు, ఇక్కడ ఉత్పత్తి 2018లో 135 టన్నుల నుండి 2019లో 160 టన్నులకు పెరిగింది. ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఆపరేటింగ్ బంగారు గని ఇక్కడ ఉంది.

# విమానం అత్యవసరంగా ల్యాండింగ్ అయినప్పుడు వేగం ఎంత? ఎన్ని రకాల ల్యాండింగ్స్



రన్‌వే లేకపోతే, విమానం పొలం, నేల, గడ్డి లేదా నీటిపై ల్యాండ్ అవుతుంది. విమానం ఆగిన వెంటనే, అత్యవసర స్లయిడ్‌లను తెరిచి, ప్రయాణికులను త్వరగా ఖాళీ చేయిస్తారు. అగ్నిమాపక దళం, వైద్య బృందం వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుంటాయి.. మే 21న ఢిల్లీ నుండి శ్రీనగర్‌కు ఇండిగో ఎయిర్‌లైన్స్ విమానంలో 227 మంది ప్రయాణికులకు ఆ ప్రయాణం మరపురాని అనుభవంగా మారింది. విమానం గాల్లో ఎత్తుకు చేరుకోగానే వాతావరణం మారిపోయింది. అలాగే అకస్మాత్తుగా భారీ వడగళ్ల తుఫాను, బలమైన అల్లకల్లోలం. అంటే గాలులు విమానాన్ని కుదిపేశాయి. పరిస్థితి చాలా తీవ్రంగా మారింది. పైలట్ విమానాన్ని అత్యవసరంగా ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. అంటే, విమానం షెడ్యూల్ చేసిన గమ్యస్థానానికి ముందే సమీపంలోని విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ అయింది. అత్యవసర ల్యాండింగ్ అంటే ఏమిటి? దాని విధానం ఏమిటి? అటువంటి పరిస్థితిలో పైలట్ ఏం చేస్తారో తెలుసుకుందాం.

**అత్యవసర ల్యాండింగ్ ఎప్పుడు జరుగుతుంది?**

విమానం అకస్మాత్తుగా సాంకేతిక సమస్యను ఎదుర్కొన్నప్పుడు లేదా ఇంజిన్ వైఫల్యం, ఇంధన లీక్, క్యాబిన్ ఒత్తిడి కోల్పోవడం, ల్యాండింగ్ గేర్ సమస్యలు లేదా వైద్య అత్యవసర పరిస్థితి వంటి నిరంతర విమాన ప్రయాణాన్ని ప్రమాదకరంగా మార్చే ప్రమాదాన్ని ఎదుర్కొన్నప్పుడు పైలట్ అత్యవసర ల్యాండింగ్ అవసరం అవుతుంది.

**ఎన్ని రకాల అత్యవసర ల్యాండింగ్‌లు ఉన్నాయి?**

ఫెడరేషన్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ నివేదిక ప్రకారం.. అత్యవసర ల్యాండింగ్‌లు ప్రధానంగా మూడు రకాలుగా ఉంటాయి.

బలవంతంగా ల్యాండింగ్ ఇంజిన్ అకస్మాత్తుగా ఆగిపోయినప్పుడు, వెంటనే ల్యాండ్ చేయవలసి వచ్చినప్పుడు.

ముందు జాగ్రత్త ల్యాండింగ్ ఇంధనం అయిపోవడం వంటి స్పష్టమైన ప్రమాదం ఉన్నప్పుడు పైలట్ ముందు జాగ్రత్త చర్యగా ల్యాండింగ్ చేస్తాడు.

ల్యాండింగ్ విమానం భూమిపై కాకుండా నీటిపై (నది, సరస్సు లేదా సముద్రం) దిగవలసి వచ్చినప్పుడు.

అత్యవసర ల్యాండింగ్ సమయంలో విమానం వేగం ఎంత?

సాధారణంగా సాధారణ ల్యాండింగ్‌లో విమానం వేగం గంటకు 240 నుండి 300 కి.మీ. కానీ అత్యవసర ల్యాండింగ్ సమయంలో పైలట్ వేగాన్ని తగ్గిస్తాడు. ఇది సాధారణంగా గంటకు 150 నుండి 200 కి.మీ.ల మధ్య ఉంటుంది. ఎందుకంటే ఎక్కువ వేగంతో ఆపడానికి ఎక్కువ దూరం అవసరం.

**అత్యవసర పరిస్థితుల్లో పైలట్ ఏమి చేస్తాడు?**

పైలట్ ప్రమాద సంకేతం అందుకున్న వెంటనే, అతను త్వరగా కొన్ని దశలను అనుసరిస్తాడు.

"మేడే" అని పిలవడం: ముందుగా, పైలట్ "మేడే మేడే మేడే" అని పిలవడం ద్వారా ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ కి హెచ్చరిక చేస్తాడు.

ల్యాండింగ్ సైట్‌ను ఎంచుకోవడం: పైలట్ సురక్షితమైన ప్రదేశాన్ని ఎంచుకుంటాడు. సమీప రన్‌వే, హైవే, ఓపెన్ ఫీల్డ్.

వేగం, ఎత్తును నియంత్రించడానికి: ఫ్లాప్‌లు, ల్యాండింగ్ గేర్‌లను ఉపయోగించి, విమానం గాలిలో నిలిచిపోకుండా వేగం, ఎత్తును తగ్గిస్తారు.

గాలి దిశను పరిగణనలోకి తీసుకోవాలి: విమానం సహజంగా నెమ్మదించేలా ల్యాండింగ్ ఎల్లప్పుడూ గాలికి వ్యతిరేకంగా జరుగుతుంది.

ఇంజిన్ లేదా వ్యవస్థను ఆపివేయడం: ఇంజిన్‌కు మంటలు లేదా ప్రమాదం ఉంటే ఇంధన సరఫరా, విద్యుత్ వ్యవస్థను నిలిపివేస్తుంది.

ప్రయాణికులు సిద్ధం కావాలి: క్యాబిన్ సిబ్బంది ప్రయాణికులను "బ్రేస్ పొజిషన్" తీసుకోవాలని, సీట్ బెల్టులు బిగించుకోవాలని, మాస్క్‌లు ధరించాలని కోరుతున్నారు.

రన్‌వే లేకపోతే, విమానం పొలం, నేల, గడ్డి లేదా నీటిపై ల్యాండ్ అవుతుంది. విమానం ఆగిన వెంటనే, అత్యవసర స్లయిడ్‌లను తెరిచి, ప్రయాణికులను త్వరగా ఖాళీ చేయిస్తారు. అగ్నిమాపక దళం, వైద్య బృందం వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుంటాయి.

# ఉబర్‌లో అడ్వాన్స్‌డ్ టిప్స్ ఫీచర్.. సెంట్రల్ కన్స్యూమర్ నోటీసు జారీ!




కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజా పంపిణీ మంత్రి ప్రహ్లాద్ జోషి కూడా ఈ విషయంపై ఆందోళన వ్యక్తం చేశారు. ముందస్తు టిప్ వంటి పద్ధతులు చాలా ఆందోళన కలిగిస్తున్నాయని ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ లోని ఒక పోస్ట్‌లో .. ఉబర్ తన అడ్వాన్స్‌డ్ టిప్ ఫీచర్‌కు సంబంధించి సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ నోటీసు జారీ చేసింది. ఈ ఫీచర్ కింద, వేగవంతమైన సేవ పేరుతో కస్టమర్ల నుండి టిప్స్ తీసుకుంటున్నారు. దీనిని అన్యాయమైన వ్యాపార పద్ధతిగా వర్గీకరించింది. ఈ ఫీచర్‌పై ఉబర్ నుండి వివరణ కోరింది. అలాగే ఇది అదనపు ఛార్జీల కోసం కస్టమర్లపై ఒత్తిడి తెస్తున్నట్లుగా పేర్కొంది. కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజా పంపిణీ మంత్రి ప్రహ్లాద్ జోషి కూడా ఈ విషయంపై ఆందోళన వ్యక్తం చేశారు. ముందస్తు టిప్ వంటి పద్ధతులు చాలా ఆందోళన కలిగిస్తున్నాయని ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %శ% లోని ఒక పోస్ట్‌లో పేర్కొన్నారు. వేగవంతమైన సర్వీస్ పేరుతో కస్టమర్లను ముందస్తుగా టిప్ ఇవ్వమని బలవంతం చేయడం లేదా ప్రేరేపించడం అనైతికమైనది.. దోపిడీకి దారితీస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రవర్తన స్పష్టంగా అన్యాయమైన వాణిజ్య పద్ధతి. ఈ విషయంపై %జజూూా% దృష్టి సారించింది. ఆ తర్వాత అధికారం ఉబర్‌కు నోటీసు పంపి సమాధానం కోరిందని మంత్రి చెప్పారు. కస్టమర్ సంబంధిత సేవలన్నింటిలోనూ న్యాయంగా, పారదర్శకంగా, జవాబుదారీగా ఉండేలా చూసుకోవాలని ఆయన అన్నారు.

# బ్యాంకింగ్ మోసాలకు చెక్.. త్వరలో అన్ని సేవలకు ఒకటే నెంబర్?




ఇటీవల కాలంలో బ్యాంకింగ్ రంగంలో పెరిగిన టెక్నాలజీ కారణంగా ప్రజలు ఎక్కువగా తమ సొమ్మును బ్యాంకుల్లోనే నిల్వ ఉంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మంచి ఉన్న చోటే చెడు ఉందనే చందాన బ్యాంకింగ్ రంగంలో మోసాలు కూడా పెరిగాయి. ఈ నేపథ్యంలో మోసాలపై కంప్లైంట్ చేయడానికి ఒక్కో బ్యాంక్ ఒక్కో నెంబర్ పెడుతుంది. ఇది వినియోగదారులకు ఇబ్బందిగా ఉండడంతో అన్ని బ్యాంకులు ఒకే నంబర్ వాడేలా చర్యలు తీసుకోబోతున్నారు. భారతదేశంలో త్వరలో బ్యాంకులు ఇన్‌కమింగ్ కాల్ సామర్థ్యాలతో వ్యక్తిగత జాతీయ కాలింగ్ నంబర్‌లను ఉపయోగించే అవకాశం ఉందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ చర్యలు ద్వారా అధికారిక కాల్స్‌ను కస్టమర్‌లు సులభంగా గుర్తించవచ్చు. అలాగే బ్యాంకింగ్ రంగ మోసాలు కూడా తగ్గే అవకాశం ఉందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ప్రస్తుతం బ్యాంకులు "1600%ఇఇ%" సిరీస్‌లోని మల్టీ అవుట్‌బౌండ్-ఓన్లీ నంబర్‌లను ఉపయోగిస్తున్నాయి. అయితే ఇవి ఇన్‌కమింగ్ కాల్స్‌కు మద్దతు ఇవ్వవు. కాబట్టి ప్రస్తుతం బ్యాంకులు ప్రతి బ్యాంకుకు ఒక ప్రత్యేకమైన జాతీయ నంబర్‌ను కేటాయించే వ్యవస్థను ప్రతిపాదించాయి. ముఖ్యంగా 1600%ఇఇ% సిరీస్‌లో ఉండే నంబర్ ద్వారా ఇన్‌కమింగ్, అవుట్ గోయింగ్ సామర్థ్యాలతో వస్తుంది. ప్రతి బ్యాంకుకు ఒక జాతీయ నంబర్, అలాంటి నంబర్లకు ఇన్‌బౌండ్ కాల్‌లను అనుమతించడం వల్ల కస్టమర్ భద్రత, అనుభవం మరింత మెరుగుపడుతుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికే బ్యాంకులు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపాయని, త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. అయితే రుణ రికవరీ కోసం ఈ నంబర్లనే ఉపయోగించే అవకాశం ఉందని చెబుతున్నారు. కానీ ఈ విధానాన్ని కొన్ని బ్యాంకులు వ్యతిరేకిస్తున్నాయి. ముఖ్యంగా బ్యాంకులు తమ రికవరీ ప్రక్రియలను అవుట్‌సోర్స్ చేస్తున్నందున మూడో పార్టీ ఏజెంట్లు కూడా 1600%ఇఇ% సిరీస్‌ను ఉపయోగించాల్సి ఉంటుందా. లేదా? అనే దానిపై అనిశ్చితి ఉంది. ఈ విషయంపై ఆర్‌బీఐ, టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) నుంచి స్పష్టత కోరుతున్నట్లు పలువురు నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అదనంగా బ్యాంకులు 1600%ఇఇ% నంబర్‌ల వాడకంపై స్పష్టమైన మార్గదర్శకాలను, సంప్రదించడానికి ముందస్తు అనుమతి ఇచ్చిన క్లయింట్‌లకు మినహాయింపులను అభ్యర్థిస్తున్నాయని పేర్కొంటున్నారు.

# మాస్‌కు మత్తెక్కించే ఎలక్ట్రిక్ బైక్.. ఫీచర్లు, సామర్థ్యం వివరాలివే..!



ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ లో అనేక కొత్త మోడళ్లు సందడి చేస్తున్నాయి. స్టైల్, రేంజ్, పికప్ తదితర వాటిలో ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నాయి. గతంలో ఎలక్ట్రిక్ విభాగంలో స్కూటర్లు మాత్రమే విడుదలయ్యేవి. వాటికి ఆదరణ బాగున్నా.. బైక్ లంటే ఇష్టపడేవారు మాత్రం దూరంగా ఉండేవారు. ఇప్పుడు స్కూటర్లతో పాటు బైక్ ల విభాగంలోనూ ఎలక్ట్రిక్ వాహనాలు విడుదలవుతున్నాయి. ప్రస్తుతం బెంగళూరుకు చెందిన జెనో అనే ఎలక్ట్రిక్ మొబిలిటీ స్టార్టప్ కంపెనీ.. ఎమారా పేరుతో మోటారు సైకిల్ ను విడుదల చేసింది. ఇది దేశంలోనే మొదటి స్పోర్ట్ యుటిలిటీ ఎలక్ట్రిక్ మోటారు సైకిల్ (ఎస్ యూఈఎమ్) అని చెబుతోంది. ఈ నేపథ్యంలో ఆ బైక్ ప్రత్యేకతలు, ఇతర వివరాలను తెలుసుకుందాం. జెనో ఎమారా ఎలక్ట్రిక్ బైక్ ప్రత్యేకతల్లోకి వెళితే.. ఈ బండి సుమారు 250 కిలోల బరువు మోస్తుంది. మిగిలిన ఈవీలతో పోల్చితే రెట్టింపు సామర్థ్యం కలిగి ఉంది. దీనిలోని 4 కేడబ్ల్యూహెచ్ అన్ బోర్డ్ బ్యాటరీని 8 కేడబ్ల్యూహెచ్ వరకూ విస్తరించుకోవచ్చు. సింగిల్ చార్జింగ్ పై సుమారు వంద కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. గంటకు గరిష్టంగా 95 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీస్తుంది. మాస్ మార్కెట్ ను లక్ష్యంగా చేసుకుని ఈ బండిని తయారు చేశారు. మల్టీ మోడల్ చార్జింగ్ ఎకో సిస్టమ్ తో జెనో బైక్ ను అందుబాటులోకి తీసుకువచ్చారు. బ్యాటరీ స్వాపింగ్, ఫాస్ట్ చార్జింగ్, హోమ్ చార్జింగ్ లను వినియోగదారులు ఎంపిక చేసుకోవచ్చు. దీని ద్వారా చార్జింగ్ విషయంలో వినియోగదారులకు పూర్తి స్వేచ్ఛ లభిస్తుంది. ఈ ఏడాది చివరి నాటికి దేశంలోని కీలక ప్రాంతాల్లో చార్జింగ్ సదుపాయాలను కల్పించాలని జెనో లక్ష్యంగా పెట్టుకుంది. 2029 నాటికి దేశమంతటా 20 వేలకు వాటిని విస్తరించనుంది. జెనో ఎమారా బైక్ ను ప్రజలందరికీ అందుబాటులో ధరలో తీసుకురానున్నారు. వినియోగదారులు ఆ బైక్ ను బ్యాటరీతో కొనుగోలు చేయవచ్చు. లేదా బ్యాటరీ యూజ్ ఏ సర్వీస్ (బాస్) విధానాన్ని ఎంచుకోవచ్చు. బ్యాటరీతో పాటు బైక్ ను రూ.1,19,000కు కొనుగోలు చేసుకోవచ్చు. ముందుగా ఆర్డర్ చేసుకున్న 5 వేల మందికి రూ.లక్షకే అందజేస్తారు. ఆ తర్వాత ఐదువేల ఆర్డర్లకు రూ.1,04,000కు అందిస్తారు. పదివేల నుంచి 20 వేల వరకూ వచ్చిన ఆర్డర్లకు రూ.1,09,000 చొప్పున తీసుకుంటారు. బాస్ విధానంలో బైక్ ప్రారంభ ధర రూ.64 వేల నుంచి మొదలవుతుంది. సబ్ స్క్రైబర్లు ప్రీ పెయిడ్ ఎనర్జీ ప్లాన్లను తీసుకోవచ్చు. 48 కేడబ్ల్యూహెచ్ కి నెలకు రూ.1500, అలాగే 120 కేడబ్ల్యూహెచ్ కు నెలకు రూ.2500, లేదా కేడబ్ల్యూహెచ్ కి రూ.52 చొప్పున పోస్టు పెయిడ్ ఆప్షన్ తో వెళ్లవచ్చు. బాస్ విధానంలో మొదటి 5 వేల మందికి రూ.64 వేలు, ఆ తర్వాత ఐదువేల మందికి రూ.69 వేలు, అనంతరం మరో పది మందికి రూ.74 వేలకు బండిని అందజేస్తారు. ఎమారా బైక్ కోసం ముందుగా ఆర్డర్ చేసుకోవచ్చు. జెనో వెబ్ సైట్, మొబైల్ యాప్ ద్వారా రూ.935 చెల్లించి బుక్కింగ్ చేసుకునే అవకాశం ఉంది. వీరికి ప్రత్యేక తగ్గింపు ధర, డెలివరీ స్లాట్లు లభిస్తాయి. 2026లో ఈ బైక్ డెలివరీలు జరుగుతాయి.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com